


నేటి దినపత్రిక సూర్య



visit us @ http://epaper.suryaa.com
www.suryaa.com
సంపుటి 12 | సంచిక 86
శుక్రవారం | 25 జనవరి 2019 | విజయవాడ
| పేజీలు 12+16+16 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత ఋతువు, పుష్యమాసం, బహుళ పక్ష తిథి : పంచమి రా.12.30, నక్షత్రం. ఉత్తరా రా.10.28, వర్జ్యం ఉ.6.40 నుంచి 8.10 వరకు, తిరిగి తె.6.29 నుంచి
రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి మ.12.44 నుంచి 1.12 వరకు, సూర్యోదయం : ఉ.6.38 గం; సూర్యాస్తమయం: సా.5.53



మూడ్ ఆఫ్ ది నేషన్
హంగ్ ఖాయం!



- ఇండియా టుడే- కార్వీ సర్వే వెల్లడి • ఎన్డీఏకు 237 సీట్లు • యూపీఏకు 166, • ఇతరులకు 140
- యూపీలో బీజేపీ పరిస్థితి దారుణం • కాషాయానికి గుబులు పుట్టిస్తున్న ఎస్పీ-బీఎస్పీ కూటమి • 18 సీట్లకే పరిమితం కానున్న బీజేపీ- అప్నా దళ్ కూటమి • ఎస్పీ- బీఎస్పీ కూటమికి 58 సీట్లు

న్యూఢిల్లీ: మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్ పేరుతో ఇండియా టుడే-కార్వీ ఇన్‌సైట్స్ ఓ సర్వే చేపట్టింది. ఇప్పటికిప్పుడు ఇండి యాలో ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయన్న అంశంపై చేపట్టిన సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. సర్వేలో వెలుగు చూసిన ఫలితాల ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకి లోక్‌సభలో భారీగా సీట్లు తగ్గిపోయి, 237తో సరిపెట్టుకుం టుందని, మేజిక్ ఫిగర్(272)ని అందుకునే అవకాశం లేదని వెల్లడైంది. ఎన్డీఏ ఓట్ల శాతం మాత్రం

మిగతా 6లో

కొచ్చర్, ధూత్‌లపై ఎఫ్ఐఆర్



- చందా కొచ్చర్ భర్త, వీడియోకాన్ అధినేతలపై కూడా • ఐసీఐసీఐ నుంచి రూ. 3,250 కోట్లు తీసుకున్న వీడియోకాన్ • దీపక్ కొచ్చర్ సంస్థలో పెట్టుబడులు

టెక్నాలజీ వాడకంలో ముందంజ



- పాలనలో విప్లవాత్మక మార్పులు రావాలి • సంక్షోభాన్ని అధిగమించి ప్రగతిపథంలో పయనిస్తున్నాం
- రామాయపట్నం పోర్టు అభివృద్ధికి రూ.3500 కోట్లు • ముందుకొచ్చిన జెఎస్‌డబ్ల్యు • మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒప్పందం • 4వ పారిశ్రామిక విప్లవంతో మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు
- దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికపై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వివరించిన లోకేష్


వివరాలు 6లో



గణతంత్ర వేడుకల సందర్భంగా ముస్తాబైన అమరావతి సచివాలయ ప్రాంగణం

బిసిలకు అండ

- బీసీల్లో చైతన్యం రావాలి • టీడీపీకి ఇప్పటికీ ఎక్కువ ఓట్లు వేసేది బీసీలే
- వెనుకబడిన వర్గాలు ఐకమత్యాన్ని చాటాలి • సమర్థవంతమైన నాయకత్వం బీసీల్లో రావాలి • బిసీలకు రాజ్యాధికారం ఇచ్చింది టీడీపీనే • అధికారం ఉందన్న గర్వం లేదు
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



బీసీల్లో చైతన్యం రావాలి, బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈనెల 27న తూర్పుగోదావరి జిల్లా రాజమహేం ద్రవరంలో జయహో బీసీ సదస్సు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పలువురు బీసీ సంఘాల నేతలు సీఎం చంద్రబాబును కలిశారు. బీసీ సదస్సు సన్నాహాలపై నేతలతో గురువారం సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 30 బీసీ సంఘాలు జయహో బీసీ సన్నాహక సమావేశానికి రావడం సంతోషంగా వుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : బీసీల అభివృద్ధికి 'మేధో మథనం' జరగాలనే ఉద్దేశం తోనే ఈ సమావేశం నిర్వహించామన్నారు. వెనుకబడిన వర్గాలే టీడీపీకి వెన్నుముక అని అన్నారు. వెనుకబడిన వర్గాలు అండ ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీని ఏ శక్తి ఏం చేయలేదన్నారు. మొట్టమొదటిసారిగా బీసీలకు గుర్తింపుతీసుకువచ్చింది ఎన్టీ రామారావు అని అన్నారు. వెనుకబడిన వర్గాలను ఆదరించి, గుర్తింపుతీసుకువచ్చిన పార్టీ టీడీపీ అని అన్నారు. గత పాలకులు బీసీలకు ఫెడరేషన్లు పెట్టారే కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా అవమానించారన్నారు. సమాజమే దేవాల యం-ప్రజలే దేవుళ్లు అని ఎన్టీ రామారావు అంటే, పేదరికం లేని సమాజం చూడాలనేది నా ఆశయమన్నారు. పేదల్లో ఎక్కువ మంది బీసీలే, అందుకే బీసీల ఉన్నతికి కషి చేస్తూ వచ్చామన్నారు. కులవత్తులు, చేతివత్తులతో ఆర్థికంగా నిలదొక్కుకోని బీసీల కోసం ఆదరణ పథకం ప్రవేశపెట్టామన్నారు. మిగిలిన పార్టీలు ఎప్పుడూ బీసీల గురించి ఇంతగా శ్రద్ధ తీసుకోవు, మాట్లాడవు అని అన్నారు. పేదల పట్ల ప్రేమ, మనసు ఉండబట్టే ఆర్థికంగా లోటులో ఉన్నా పెన్షన్లు పది రెట్లు పెంచామన్నారు. టీడీపీకి అండగా ఉండే వారి రుణం వచ్చే ఐదేళ్లలో తీర్చుకుంటామన్నారు. బిసిలు లేక పోతే తెలుగుదేశం పార్టీ లేదు. బిసిలు వెన్నంటి ఉన్నంతవరకు టీడీపీని ఏ శక్తి ఏమీ చేయలేవ న్నారు. పసువు-కుంకమ కింద స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.10 వేల చొప్పున ఇస్తామన్నారు. ఇందులో ఎక్కువ లబ్దిపొందేది వెనుకబడిన తరగతికి చెందిన వారే ఉన్నారన్నారు. టీడీపీ వాళ్లనే కక్షతో గత ప్రభుత్వాలు బిసిలకు ఏమీ చేయలేదన్నారు. బిసిలకు ఏమైనా చేస్తే టిడిపి బలపడుతుందని చేయలేదన్నారు. చంద్రన్న బీమా, పెళ్లికానుక వంటి సంక్షేమ పథకాలతో పాటు, అన్న క్యాంటిన్ల ద్వారా ప్రజా బిసి ఫెడరేషన్లకు కుర్చీలు,బెంచీలు కూడా ఇవ్వలేదు. టిడిపి బలపడుతుందనే బిసిలను

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

వైసిపి అన్న పిలుపు

- అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైఎస్ జగన్ సరికొత్త ప్రణాళిక • రాష్ట్రంలోని తటస్థులకు దగ్గరయ్యే వ్యూహం • లక్షల మందికి లేఖలు రాయనున్న వైసీపీ

గెలుపే లక్ష్యంగా జగన్ వ్యూహాలను రూపిందిస్తున్నారు. అలాగే ఎన్నికల వ్యూహకర్త పీకే , అతని టీం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తటస్థులను గుర్తించి ఆ జాబితాను ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తటస్థులకు లేఖలు రాశారు. స్థానికంగా ప్రభావితం చేస్తున్న లేఖలను గుర్తించిన వైఎస్ జగన్ నేరుగా వారికి లేఖలు రాశారు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.అన్న పిలుపు పేరుతో తటస్థులను దగ్గరకు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.



హైదరాబాద్,సూర్యబ్యూరో: ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంకల్పయాత్ర నిర్వహించిన వైఎస్ జగన్ పాదయాత్ర సమయంలో కొంతమంది తటస్థులను వైఎస్ జగన్ గుర్తించినట్లు తెలుస్తోంది. అలాగే ఎన్నికల వ్యూహకర్త పీకే , అతని టీం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తటస్థులను గుర్తించి ఆ జాబితాను ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తటస్థులకు లేఖలు రాశారు. స్థానికంగా ప్రభావితం చేస్తున్న లేఖలను గుర్తించిన వైఎస్ జగన్ నేరుగా వారికి లేఖలు రాశారు. పలు విధాలు ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న వారిని అభినందిస్తూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ తగు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో లేఖ

మిగతా 6లో

రాహుల్, పాండ్యలకు ఊరట

- సస్పెన్షన్ ఎత్తివేసిన పాలకుల కమిటీ • మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వీరిపై వేటు
- వివాదంపై జరుగుతున్న విచారణ పెండిగ్ • సస్పెన్షన్ విధించడం సరి కాదన్న బీసీసీఐ అధ్యక్షుడు • యువ క్రికెటర్లు పొరపాటుకు ఇప్పటికే శిక్ష అనుభవిస్తున్నారు



భానుప్రియపై గృహ హింస కేసు



- నా కుమార్తెను ఇవ్వమంటే రూ. 10 లక్షలు అడుగుతున్నారు
- భానుప్రియ సోదరుడు గోపాలకృష్ణ నా కుమార్తెను శారీరకంగా మానసికంగా వేధిస్తున్నారు • బాధితురాలు సంధ్య తల్లి ప్రభావతి

అంతే ఇంతే!



మీకు కుటుంబం లేదని అందుకే అలా అంటున్నారంటున్నారు

రైల్వేలో 4 లక్షల ఉద్యోగాలు
అగ్ర పేదలకు 10 శాతం

- ఫిబ్రవరిలో తొలి విడత నోటిఫికేషన్ మేలో రెండో విడత
- ప్రకటించిన రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్
- రైల్వే ఉద్యోగాలా? ఇది మరో జుమ్లా • ఇది నెరవేరని ఒక హామీ అన్న చిదంబరం • ఉద్యోగాలను కల్పించడంలో విఫలమైన రైల్వే శాఖ



న్యూఢిల్లీ : భారతీయ రైల్వేలో రాబోయే రెండేళ్లో 4 లక్షల ఉద్యోగాల భర్తీకి రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన అగ్ర వర్ణాల్లోని పేదలకు పది శాతం రిజర్వేషన్‌ను ఇందులో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. లక్షన్నర ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైందని, వచ్చే రెండు సంవత్సరాలలో మరి లక్ష మంది ఉద్యోగులు రిటైర్ అవుతారని మంత్రి తెలిపారు. దీంతో వచ్చే రెండు సంవత్సరాలలో మొత్తం 4 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. వచ్చే నెలలోనే తొలి విడత రైల్వే ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్టు మంత్రి వివరించారు. మే నెలలో రెండో విడత భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు చెప్పారు. 2021 ఆగస్టు నాటికి మొత్తం భర్తీ ప్రక్రియ పూర్తవుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి. కాగా, గత ఏడాది 1.2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ కాగా 2.5 కోట్ల మంది దరఖాస్తు

మిగతా 6లో

ఈవీఎంల ట్యాంపరింగ్ అసంభవం
బ్యాలట్ ప్రసక్తే లేదు

- ఈవీఎంలను ఎవరూ హ్యాక్ చేయలేరు • సార్వత్రిక ఎన్నికల్లో వీటినే వాడుతాం • బ్యాలట్ విధానానికి వెళ్లడం కష్టం • కౌంటింగ్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది
- ఈవీఎంలపై అనుమానాలను నివృత్తి చేస్తాం
- వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం



న్యూఢిల్లీ : భారత్‌లో ఎన్నికల కోసం వాడుతున్న ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రం (ఈవీఎం)లను హ్యాకింగ్ చేయడం సాధ్యం కాదని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంలనే వాడుతామని తేల్చిచెప్పింది. కొన్ని రాజకీయ పార్టీలు కోరుతున్నట్లు ఇప్పుడు బ్యాలట్ విధానానికి వెళ్లడం కుదరదని వ్యాఖ్యానించింది. దీని వల్ల కౌంటింగ్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుందని తెలిపింది. ఈవీఎంలపై ఎలాంటి అనుమానాలు ఉన్నా తమకు ఫిర్యాదు చేయవచ్చునీ, వాటిని నివృత్తి చేస్తామని పేర్కొంది. భారత్‌లో వాడే ఈవీఎంలను ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థలు తయారుచేస్తాయి.

దుష్ట చర్యలను అంతం చేద్దాం

నిజామాబాద్ ఎంపీ కవిత

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దుష్టశక్తుల చర్యలను దేశం నుంచి అంతం చేద్దామని జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ట్విట్టర్ వేదికగా నిజామాబాద్ ఎంపీ కవిత పిలుపునిచ్చారు. పోషకాహారలేమి, విద్య అందకపోవడంతో పాటు లైంగిక దాడులు దేశ కూతుళ్లపై ఇంకా కొనసాగుతూ, వారిని బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ దుష్ట శక్తుల అంతానికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని చెప్పారు. అప్పుడే దేశం నిజమైన ప్రగతివైపు పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


బాలిక సంరక్షణకు టీఆర్ఎస్ సర్కార్ అధిక ప్రాధాన్యత

బాలికల సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు . గురువారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగిన జాతీయ బాలికా సంరక్షణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మహముద్ అలీ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం షీటీమ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. బాలికల విద్యకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆడబిడ్డ పుట్టినప్పటి నుంచి విద్య వరకు అన్ని విధాలుగా సహాయం చేస్తున్నామని తెలిపారు. బాల్యవివాహాల నిరోధానికి అవగాహన కల్పించామని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ. లక్ష ఆర్థికసాయం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా బాల్యవివాహాలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. గతంలో పోల్చితే ఆడబిడ్డలపై నేరాలను తగ్గిస్తూ వస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలల ద్వారా పోషకాహారం, నాణ్యమైన విద్య అందిస్తున్నామని హోంమంత్రి వెల్లడించారు.



శాసనమండలి ఎన్నికల సందడి

- ఆశల పల్లకిలో టీఆర్ఎస్ నేతలు
- ప్రస్తుతం ఏడు ఖాళీలు
- నెలాఖరులోగా మరో 9 ఖాళీలు
- గవర్నర్ కోటా కింద ఒకరు నియామకం
- మొత్తం 16 ఎమ్మెల్సీల పదవులు
- మొదటి వారంలో అభ్యర్థుల ప్రకటన



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో ఒక వైపు గ్రామ పంచాయతీ సంగ్రామం జరుగుతుండ గానే మరోవైపు శాసనమండలి ఎన్నికల సందడి నెల కొంది. శాసనమండలిలోని ఖాళీ స్థానాలకు త్వరలో ఎన్నిక లు జరుగనున్నాయి. లోక్‌సభ ఎన్నికల కన్నా ముందే వీటిని నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఖాళీలపై నివేదిక పంపాలని రాష్ట్ర అధికారులను కోరింది. ప్రస్తుతం 7 స్థానా లు ఖాళీ కాగా మార్చి నెలాఖరుకు మరో 9 ఖాళీ కానున్నా యి. వాటిలో 15 స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా.. గవర్నర్ కోటాలో మరో స్థానాన్ని భర్తీ చేయాల్సి ఉంది. దీం తో మొత్తం 16స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.

మొదటి వారంలో అభ్యర్థుల ప్రకటన..

శాసనమండలిలో ఖాళీ అయిన, పదవీ కాలం పూర్తవుతున్న స్థానాలకు అభ్యర్థుల ఖరారుపై టీఆర్ఎస్ అధిష్టానం దృష్టి సారించింది. ఒకేసారి 16 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండటంతో టీఆర్ఎస్‌లోని చాలా మంది అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు. ఎమ్మెల్యే టికెట్ దక్కని వారు తమకు ఇవ్వాలని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరుతున్నారు. జిల్లాలు, సామాజిక వర్గాల సమీకరణల ఆధారంగా ఆశావహుల పేర్లను పరిశీలిస్తున్నారు. రాష్ట్ర శాసనమండలిలో ఉన్న 40 స్థానా ల్లో ఒకేసారి 16 ఖాళీ అవుతున్నా యి. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడంతో మైనంపల్లి హనుమంత రావు, పట్నం నరేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల తర్వాత పదవికి రాజీనామా చేశారు. ఇలా 4 స్థానాలు ఖాళీ అయ్యాయి. ఆర్.భూపతిరెడ్డి, కె.యాదవరెడ్డి, ఎస్.రాము లునాయక్‌లపై అనర్హత వేట కారణంగా మరో 3 స్థానాలు ఖాళీ అయ్యాయి. మార్చి ఆఖరుకు 9 స్థానాలు ఖాళీ అవుతు న్నాయి. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న హోం మంత్రి మహమూద్ అలీ (టీఆర్ఎస్), మహమ్మద్ సలీం (టీఆర్ఎస్), టి.సంతోష్‌కుమార్ (టీఆర్ఎస్), షబ్బీ ర్అలీ (కాంగ్రెస్). పొంగులేటి సుధాకర్‌రెడ్డి (కాంగ్రెస్), హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకం రావు (టీఆర్ఎస్), కరీంనగర్, మెదక్, ఆదిలాబా ద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె.స్వామి గౌడ్ (టీఆర్ఎస్), ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి (టీఆర్ఎస్), వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ పూల రవీందర్ (స్వతంత్ర) పదవీ కాలం మార్చితో ముగు స్తుంది. టీఆర్ఎస్ అన్ని స్థానాలకు ఒకేసారి అభ్యర్థులను ప్రకటించేందుకు జాబితా సిద్ధం చేస్తోంది. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు ఫిబ్రవరి మొదటి వారంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. షెడ్యూల్ విడుదలవగానే టీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించనుంది. ఇందుకుగాను గులాబీదళపతి అభ్య ర్థుల ఎంపికపై శనివారం నుంచి దృష్టిసారించనున్నట్లు సమాచారం.

లోక్‌సభ టికెట్లపై టీఆర్ఎస్ సీనియర్ల నజర్



- సిట్టింగ్‌లకు మరోసారి అవకాశం ఖాయం
- నాలుగు స్థానాల్లో కొత్తవారికి అవకాశం
- టికెట్లు ఆశిస్తున్న ఆశావహుల సంఖ్య అధికమే
- టార్గెట్ 16 దిశగా టీఆర్ఎస్ నాయకత్వం అడుగులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రానున్నా పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, నల్గొండ, నాగర్‌కర్నూల్ స్థానాలపై టీఆర్ఎస్ పార్టీ సీనియర్లు ఆశలు పెట్టుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్‌సభ ఎన్నికల్లోను సిట్టింగ్‌లకు టికెట్లను కేటాయించాలని గులాబీ దళపతి, ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్న విషయం తెలిసిందే. దీంతో సిట్టింగ్‌లందరికీ టికెట్లు ఖాయమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకటి, రెండు చోట్ల మార్పులు మినహా, మిగిలిన స్థానాలకు సిట్టింగ్‌లనే అభ్యర్థులుగా ప్రకటించే అవకాశాలున్నాయంటున్నారు. గత ఎన్నికల్లో నల్గొండ, నాగర్‌కర్నూల్ స్థానాలను కాంగ్రెస్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి స్థానాలను బీజేపీ, టీడీపీలు కైవసం చేసుకున్నాయి. ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డిలు కారెక్కారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్లారెడ్డి మేడ్చల్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఎమ్మెల్యేగా గెల్చిన ఆయన ఇటీవలే ఎంపీ పదవికి రాజీనామా చేశారు. దీంతో మల్కాజిగిరి ఎంపీ సీటును పార్టీ నాయకత్వం ఎవరికి ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. నల్గొండ నుంచి గెల్చిన గుత్తా సుఖేందర్ రెడ్డి, మరోసారి ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తి కనబర్చకపోవడంతో, నల్గొండ స్థానంపై కూడా పార్టీ సీనియర్లు ఆశలు పెంచుకుంటున్నారు.

11 సీట్లు గెల్చుకున్న టీఆర్ఎస్

2014 లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్ 11 ఎంపీ సీట్లను గెలుచుకోగా కాంగ్రెస్ రెండు స్థానాలను, బీజేపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, టీడీపీ, ఎంఐఎం ఒక్కో సీటును గెలుచుకున్నాయి. ఎన్నికల అనంతరం కాంగ్రెస్, టీడీపీ, వైస్సార్సీపీ తరుపున గెల్చిన ఎంపీలు గులాబీ గూటికి చేరడంతో ఆపార్టీ బలం 14కు చేరుకుంది. టీఆర్ఎస్ ప్రస్తుతం సిట్టింగ్ స్థానాలను తిరిగి నిలబెట్టుకుని సికింద్రాబాద్, నాగర్‌కర్నూల్ లోక్‌సభ సెగ్మెంట్లలో బలం చాటితేనే టీఆర్ఎస్ రానున్నా ఎన్నికల్లో 16 లోక్‌సభ సీట్ల కైవసం చేసుకునే అవకాశాలున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నాగర్‌కర్నూల్, సికింద్రాబాద్ స్థానాలపై టీఆర్ఎస్ నాయకత్వం పూర్తి భరోసాగా ఉంది. అయితే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌తో పరిస్థితుల్లో వచ్చే మార్పులకు అనుగుణంగా సికింద్రాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ గెల్చుకునేందుకు ప్రత్యేక వ్యూహం రచిస్తోంది.

ఈసారి సీనియర్లకు ఛాన్స్...

గత లోక్‌సభ ఎన్నికల్లో పెద్దపల్లి టీఆర్ఎస్ ఎంపీగా గెలిచిన బాల్క సుమన్ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు స్థానం నుంచి గెలవడంతో ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఇక్కడ పెద్దపల్లి మాజీ ఎంపీ జి.వివేకానందకు టీఆర్ఎస్ అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. చేవేళ్లలో టీఆర్ఎస్ ఎంపీగా గెలిచిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో ఈ స్థానంలో గెలుపును టీఆర్ఎస్ నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఈ సీటుపై గట్టి పట్టున్న మాజీ మంత్రి, తాండూరు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలైన పట్నం మహేందర్‌రెడ్డికి టీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. నాగర్‌కర్నూల్ స్థానంలో టీఆర్ఎస్‌కు గెలుపు దక్కడంలేదు. 2004 సాధారణ ఎన్నికల్లో టీఆర్ఎస్ పోటీ చేసిన ఆరు లోక్‌సభ స్థానాల్లో ఐదు చోట్ల గెలిచింది. సాంకేతిక కారణాలతో పార్టీ గుర్తు రాకపోవడంతో నాగర్‌కర్నూల్‌లో ఓడిపోయింది. 2014 ఎన్నికల్లోనూ నాగర్‌కర్నూల్‌లో టీఆర్ఎస్ పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో అక్కడి నుంచి మాజీ మంత్రి పి. రాములు, మాజీ ఎంపీ మందా జగన్నాథంలో ఒకరికి టీఆర్ఎస్ అవకాశం ఇవ్వనుంది. సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాన్ని ఈసారి కచ్చితంగా గెలవాలని టీఆర్ఎస్ భావిస్తోంది. లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో టీఆర్ఎస్ ఆరు చోట్ల, ఎంఐఎం ఒక స్థానంలో ఆధిక్యం నిలుపుకున్నాయి. ఈ నేపథ్యంలో సరైన అభ్యర్థిని బరిలో నిలిపితే గెలుపు కచ్చితంగా ఉంటుందని టీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. గత ఎన్నికల్లో టీఆర్ఎస్ తరుపున తూమ్ భీంసేన్ పోటీ చేశారు. టీఆర్ఎస్ నేతలు దండె విఠల్, బొంతు శ్రీదేవి యాదవ్, తలసాని సాయి యాదవ్‌లలో ఒకరికి ఈసారి అవకాశం కల్పించవచ్చునని పార్టీ వర్గాలంటున్నాయి. నల్గొండ స్థానం నుంచి పార్టీ సీనియర్లలో ఒకరిని బరిలోకి దించాలని పార్టీ నాయకత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

గణతంత్ర దినోత్సవ వేడుకలలో గవర్నర్



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల గవర్నర్ ఈ.యస్.ఎల్ నరసింహన్ జనవరి 25వ తేది మధ్యాహ్నం 12.15 కు హైదరాబాదు నుండి బయలుదేరి మ.1 గంటకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి బయలుదేరి మ.1.20 కు విజయవాడ చేరుకుంటారు. మ.3.20 కు గేట్‌వే టల్ నుండి బయలుదేరి తుమ్మలపల్లి కళాక్షేత్రం చేరుకుంటారు. మ.3.30 నుంచి సాయత్రం 6.15 వరకు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అక్కడ నుండి సా.6.15 కు బయలుదేరి సా.6.25 కు గేట్‌వే టల్‌కు చేరుకుని రాత్రి బస చేస్తారు. జనవరి 26వ తేది శనివారం ఉ.8 గంటల నుండి 9 గంటల వరకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో గవర్నర్ ఈ.యస్.ఎల్ నరసింహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఉ.9.15 నిమిషాలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బయలుదేరి ఉ.9.25 నిమిషాలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. గన్నవరం విమానాశ్రయం నుండి ఉ.9.30కు బయలుదేరి హైదరాబాద్ వెళ్లతారు.

గుంటూరు, కృష్ణా కలెక్టర్‌లకు అవార్డులు

25న గవర్నర్ చేతుల మీదుగా ప్రదానం



అమరావతి, సూర్య బ్యూరో : ఓటరు నమోదు ప్రక్రియలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించి ఎక్కువ సంఖ్యలో యువతను ఓటర్లుగా నమోదు చేసినందుకు గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌కి ఉత్తమ ఎలక్టోరల్ ప్రాక్టీసు అవార్డు లభించింది. ఎన్నికల సంఘం ఈ అవార్డుని ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ముగ్గురు కలెక్టర్లు మ్రాత్రమే ఈ అవార్డులు అందుకోనున్నారు. శశిధర్‌తోపాటు కష్ణా, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లు కూడా అవార్డులకు ఎంపికయ్యారు. ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ అవార్డులను ప్రదానం చేస్తారు. తనకు అవార్డు దక్కినందుకు కలెక్టర్ శశిధర్ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కష్టానికి ఫలితం దక్కిందన్నారు. ఓటరు నమోదులో యువత నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు గుర్తించి దానిపై ఎక్కువగా శ్రద్ధ పెట్టామన్నారు. ఒకే రోజున 50వేల మంది విద్యార్థులతో ఓటుహక్కు కోసం నమోదు చేయించామని చెప్పారు. అలానే ఓటర్లకు ప్రోత్సాహకంగా హాట్‌ఎయిర్ బెలూన్, పారాగ్లైడర్ రైడ్లలు వంటి కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ శశిధర్ పేర్కొన్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొన్న ఈసీ తనకు అవార్డు ప్రకటించిందన్నారు.

'మత్స్యకారులకు అండ తెలుగుదేశం జెండా'



విజయవాడ, సూర్య బ్యూరో : మత్యకార వర్గాలు సామాజికంగా ఆర్ధికంగా ఎదిగేందుకు అన్నివేళల అండగా ఉన్న తెలుగుదేశం ప్రభుత్వానికి మద్దతునివ్వటం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి అండగా నిలవాలని న్యాయశాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలువునిచ్చారు. బిసిలలో ఆత్మస్థైర్యం నింపేందుకు కంకణ బద్దుడై తన తుదిశ్వాస విడిచేవరకు సాగిన మహానేత స్వర్గీయ అన్న యన్టీఆర్ అని అన్నారు. ఆయన బాటలోనే మన ముఖ్యమంత్రి సాగుతున్నారని, అయన నాయకత్వంలోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మంత్రి తెలిపారు. వేట విరామ సమయంలో ప్రతి మత్యకార కుటుంబానికి నాలుగు వేల రూపాయలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని మంత్రి తెలిపారు.ఎక్కడాలేని విధంగా మత్యకారులకు 50 ఎళ్ళకే పెన్షన్లు ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. డిజిల్ సబ్సిడీ రూ? 12.93 లు సాదిస్తామని తెలియజేశారు. మత్యకారులకు రాజకీయంగా ప్రాదాన్యత పెరగాలని, అందుకోసం ప్రతిఒక్కరూ కషిచేయాలని ఆయన ఆకాంక్షించారు. రాజకీయ ప్రాతినిధ్యం ద్వారానే సామాజిక సమస్యలు పరిష్కారమవుతాయని అందు కోసం అందరూ కలిసికట్టుగా కషిచేయాలని అన్నారు. సుదీర్ఘకాలంగా అపరిష్కతంగా ఉన్న అనేక సమస్యలు గత నాలుగున్నరేళ్ళ టీడీపీ ప్రభుత్వపాలనలో పరిష్కారమయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని మత్యకార కాలనీలలో మౌళికవసతుల కల్పన టీడీపీ ప్రభుత్వ పాలనలో సాధ్యమైందని తెలియజేశారు. అప్కాబ్ అధ్యక్షులు అంద్రాజు చెల్లారావు మాట్లాడుతూ మత్యకార ప్రముఖుల విగ్రహాలను రాజదాని నడిబోడ్డున ఏర్పాటు చేయాలని తెలిపారు. మత్యకారులు ఎదుర్కోంటున్న పలుసమస్యలను సమావేశంలో వక్తలు సభ దష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు నడికుదిటి నరసింహారావు,ఆప్కాబ్ మాజీ అధ్యక్షులు కోందూరు పాలిశెట్టి, అప్కాబ్ డైరక్టర్లు నడికుదిటి శివయ్య, కోక్కిలిగడ్డ రమేష్, జడ్గపిటిసిలు వడుగు తులసీరావు, లంకే నారాయణ ప్రసాద్, నడికుదిటి రామారావు పలువురు మత్యకార ప్రతినిధులు పాల్గోన్నారు.

ప్రజల ముంగిట్లో రవాణాశాఖ



విజయవాడ, సూర్య బ్యూరో : గ్రామస్థాయిలో ఉత్తీర్ణులైన ప్రతిఒక్కరికి ఎల్.ఎల్.ఆర్.లు జారీ చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ కల్పించాలనే ఉద్దేశంతో రవాణాశాఖ సేవలను గ్రామస్థాయిలో అందించాలని రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ ఎన్.బాల సుబ్రహ్మణ్యం ఆదేశాలతో ఈ నెల 24వ తేదీ నుండి ఫిబ్రవరి 23వ వరకు ఎల్.ఎల్.ఆర్. మేళాలను నిర్వహిస్తున్నామని ఉప రవాణా కమిషనర్ ఇ.మీరా ప్రసాద్ తెలిపారు. విజయవాడ డిటిసి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిటిసి మీరా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రోజుకు పది గ్రామాలు, రెండు విద్యా సంస్థల చొప్పున ఎల్.ఎల్.ఆర్ మేళాలను నిర్వహించడం జరుగుతుందని, 31 రోజుల్లో 310 గ్రామాలలో 64 విద్యాసంస్థలలో ఎల్.ఎల్.ఆర్ పరీక్షలను, మేళాలను నిర్వహిస్తామన్నారు. ముందుగా సూచించిన గ్రామాలలో గ్రామపంచాయతీల దగ్గర ఎల్.ఎల్.ఆర్ నమోదు చేసేలా అక్కడికక్కడే స్పాట్ బుకింగ్ సౌకర్యంను కల్పించామన్నారు. ఒక వాహనానికి అయితే రూ.260 చొప్పున, రెండు వాహనాలకు రూ.410 చొప్పున రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎల్.ఎల్.ఆర్ పరీక్షలు నిర్వహించే ముందు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు, పరీక్షలపై శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. ఎల్.ఎల్.ఆర్ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి అక్కడికక్కడే ఎల్.ఎల్.ఆర్‌లు జారీ చేయడం జరుగుతుందని డిటిసి తెలిపారు. వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని, ధ్రువీకరణ ప్రం (ఆధార్) వుట్టిన తేదీ ధ్రువప్రం తీసుకొని రావాలన్నారు. ఎల్.ఎల్.ఆర్ పొందినవారు నెల రోజుల నుండి ఆరు నెలల లోవు పర్మినెంట్ లైసెన్స్‌ను పొందాలని ఆయన సూచించారు. వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన మాట్లాడారు. హెల్మెట్, సీటుబెల్టు ధరించకుండా వాహనాలు నడపవద్దని ఆయన కోరారు. అధిక వేగం -వ్యతిరేక దిశలో ప్రయాణించడం చేయరాదన్నారు. బహిరంగ ప్రదేశాలలో వాహనాలు నిలపరాదని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై 15 రోజుల జైలుశిక్ష రూ.2 వేలు అపరాద రుసుము కోర్టు విధించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. బుల్లెట్ వాహనాలు నడిపేవారు వాహనం సైలెన్సర్‌లను తీసివేసి పెద్ద శబ్దం వచ్చేటట్లుగా సైలెన్సర్‌లను బిగిస్తున్నారని వాటివల్ల ఇతరులకు ఇబ్బంది కలిగించిన వారావుతున్నారని అటువంటి 160 బుల్లెట్‌లపై కేసు నమోదు చేసి, సైలెన్సర్లను తొలగించడం జరిగిందని అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్టీవోలు ఎస్.వెంకటేశ్వరరావు, టి.రామ్మోహన్‌రావు, వాహన తనిఖీ అధికారులు బాలేంద్రశేఖర్, కాశి, సోనీప్రియా, ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజబాబు పాల్గొన్నారు.

ప్రధాని మోడీపై ఓవైసీ ఫైర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్రమోదీపై ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. బీజేపీ పాలిత హరియాణాలో దారుణం చోటుచేసుకుంది. రోహతక్ లో గేదెలను ఓ మార్కెట్ లో అమ్మేందుకు తీసుకెళుతున్న నౌషాద్ అనే ముస్లిం యువకుడిని గోరక్షక ముఠా విచక్షణారహితంగా చావబాదారు. స్తంభానికి కట్టేసి రెండు గంటల పాటు కర్రలు, రాడ్లతో రక్తం కారేలా కొట్టారు. అనంతరం అక్కడకు చేరుకున్న పోలీసులు సదరు యువకుడికి ప్రాథమిక చికిత్స కూడా అందించకుండా బేడీలు వేసి రెండురోజులు పోలీస్ స్టేషన్ లోనే ఉంచారు. చివరికి మానవహక్కుల సంస్థలు జోక్యం చేసుకోవడంతో ఆ యువకుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణంపై మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఇలాంటి అమానవీయ ప్రవర్తనను ఎదుర్కొన్న నౌషాద్ కు సహనం, ఓపిక ఇవ్వాలని ఆ అల్లాహ్ ను కోరుతున్నా.

మూకహత్యలను బహిరంగంగా ఖండించలేని ప్రధాని ఉన్నప్పుడు ఈ దారుణాలు ఎలా ఆగుతాయి? ఆయన ప్రతీ సందర్భంలోనూ సెంటిమెంట్లను గౌరవించాలి అని వల్లెవేస్తుంటారు అని ట్విట్టర్ లో మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీవి దిగజారుడు రాజకీయాలు : బీజేపీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్రప్రభుత్వం అగ్రవర్ణాల పేదలకు 10శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు హ ర్షిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలను చేస్తుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి విమర్శించారు. ఈ మేరకు గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అగ్రవర్ణాల పేదలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించగా, కాంగ్రెస్ ఓబీసీలకు ఏకంగా 52శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రజలను మోసం చేయాలని చూస్తుందన్నారు. గత 70ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీల గురించి ఎక్కడా మాట్లాడింది లేదన్నారు. 1952ల నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు వేసిన కాకా కాలేల్కర్ ఓబీసీ కమిషన్ రిపోర్ట్ ఇచ్చినప్పటికీ బుట్ట దాఖలు చేసారని విమర్శించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించి, కమిషన్ వేయడం జరిగిందన్నారు. అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మంగా తీసుకుంటామని చెప్పారు. పార్టీ సీనియర్ నేత వన్నాల శ్రీరాములును ఓబీసీ జాతీయ కమిటి సభ్యులుగా, కర్నాటక రాష్ట్ర ఓబీసీ మోర్చా ఇన్‌చార్జ్‌గా నియమించడం జరిగిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలల్లో తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలను ఆరు క్లస్టర్స్‌గా ఏర్పాటు చేసి ఆయా కేంద్రాలలో ఎన్నికల కోసం సన్నద్ధులను చేయడానికి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

'వైసీపీ ఆరోపణలు సిగ్గుచేటు'



విజయవాడ,సూర్యబ్యూరో: కాంగ్రెస్‌పై వైసీపీ పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తోందని ఏపీపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓట్లను చీల్చడానికే టీడీపీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం లేదంటూ వైసీపీ ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.తమ నాయకుడు వైఎస్ బొమ్మపెట్టుకొని తమపై ఆరోపణలా అంటూ రఘువీరారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

తిన్నింటి వాసాలు లెక్కపెట్టేది జగన్ పార్టీ అని, రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతిచ్చిన జగన్‌కు బీజేపీ నుంచి ఎంత ముట్టిందో చెప్పాలని, అలాగే తెలంగాణాలో వైసీపీ పోటీ చేయకుండా టీఆర్ఎస్‌కు మద్దతిచ్చినందుకు జగన్‌కు ఎంత సొమ్ము ముట్టిందో చెప్పాలని రఘువీరా రెడ్డి డిమాండ్ చేశారు.

టీడీపీలోకి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి?



విజయవాడ,సూర్యబ్యూరో: కేంద్రమాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి టీడీపీలోకి వస్తారని ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పే యోచనలో ఆయన ఉన్నట్లు సమాచారం. విజయవాడలో నిన్న జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన ఏపీలో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయాలనే నిర్ణయాన్ని వ్యతిరేకించారు. మధ్యలోనే సమావేశం నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడతారనే ప్రచారం మొదలైంది. ఇప్పటికే టీడీపీకి చెందిన కీలక నేతలు కోట్లతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలియవచ్చింది.

కోట్ల కూడా తన సన్నిహి తులతో పార్టీ మారే విషయమై చర్చలు జరిపినట్లు సమాచారం. కర్నూలులో ఆయన తన అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని తెలుస్తోంది.

ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో పరిటాల రవికి నివాళి



హైదరాబాద్, మేజర్ న్యూస్: మాజీ మంత్రి పరిటాలరవి వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ తెలుగు దేశం పార్టీ నిర్వహించింది. గురువారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ నేతలు పి.సాయిబాబా, పెద్దోజు రవీంద్రాచారి, సుబ్రహ్మణ్యం తదితర నేతలు పరిటాల రవి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పరిటాల రవి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.

26,27తేదీల్లో గుంటూరులో పవన్ పర్యటన



గుంటూరు,సూర్యబ్యూరో: ఈనెల 26, 27న జిల్లాలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పర్యటించనున్నారు. 26న మంగళగిరిలో జరిగే గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొననున్నారు. 27న రింగురోడ్డులో జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం ఎల్ఈఎం గ్రౌండ్‌లో జరగనున్న బహిరంగ సభలో పవన్ ప్రసంగించనున్నారు.

'ఎస్సీ, ఎస్టీ నిధులు దారి మళ్లిస్తున్నారు'

విజయనగరం,సూర్యబ్యూరో: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయితేనే దళితులకు న్యాయం జరుగుతుందంటూ వై సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీ నర్ మెరుగు నాగార్జున స్పష్టం చేశారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో దళితులకు రక్షణ కరువయ్యిందన్నారు. దళిత మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన నిందితులపై ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.టీడీపీ పాలనలో ఒక్క బ్యాక్‌లాగ్ పోస్టు కూడా భర్తీ చేయలేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నారంటూ మండి పడ్డారు. వైఎస్సార్ సీపీ అధికారం లోకి వస్తేనే దళితుల హక్కుల రక్షింపబడతాయని స్పష్టం చేశారు.



'పరిటాల రవి ప్రజా సేవే ఊపిరిగా బతికారు'

హైదరాబాద్ : తెలుగు దేశం పార్టీ నేత, ఏపీ మాజీ మంత్రి పరిటాల రవి జీవితాంతం ప్రజా సేవే ఊపిరిగా బతికారని ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ ప్రశంసించారు. పీడిత ప్రజలకు ఆయన అండగా నిలిచారని కితాబు ఇచ్చారు. గురువారం పరిటాల రవి వర్ధంతి సందర్భంగా లోకేశ్ నివాళులు అర్పించారు. 'ప్రజా సేవే ఊపిరిగా బ్రతికి జీవితాంతం పీడిత ప్రజలకు అండగా నిలిచిన అమరజీవి, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు కీ.శే. పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా ఆ ప్రజా నాయకుడిని సేవలను స్మరించుకుంటూ ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నాను' అని లోకేశ్ ట్వీట్ చేశారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్)లో లోకేశ్ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఈ నెల 22 నుంచి ఐదు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతున్నది. తొలుత ఈ సదస్సుకు ఏపీ సీఎం చంద్రబాబు వెళ్లాల్సి ఉన్నప్పటికీ చివరి క్షణంలో ఆగిపోయారు. దీంతో లోకేశ్ ఏపీ తరపున హాజరయ్యారు.

ఉద్దండులకు కేరాఫ్ కరీంనగర్ పార్లమెంట్ స్థానం

- ప్రస్తుతం ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న వినోద్
- రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూడా ఆయనే
- ఇటీవలే వినోద్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన కేటీఆర్
- కరీంనగర్ లోక్‌సభ స్థానానికి ఇప్పటి వరకు 18 సార్లు ఎన్నికలు
- ఒకే టర్మ్‌లో మూడుసార్లు గెల్చి రికార్డు సృష్టించిన కేసీఆర్
- కరీంనగర్ స్థానాన్ని ఐదుసార్లు గెలుచుకున్న కాంగ్రెస్
- నాలుగుసార్లు గెలుచుకున్న టీఆర్ఎస్...ఈసారి గెలిస్తే రికార్డు సమం
- కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురి సీనియర్ల పేర్లు పరిశీలన




హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రానున్నా పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి టీఆర్ఎస్ తరుపున సిట్టింగ్ ఎంపీ వినోద్‌కుమార్ బరిలోకి దిగనున్నారు. ఈమేరకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీరామారావు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బరిలోకి దిగే అవకాశాలున్నాయంటూ కొనసాగిన ఊహగానాలకు తెరదించుతూ, కేటీఆర్ చేసిన ప్రకటనతో రానున్నా పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి టీఆర్ఎస్ అభ్యర్థి వినోదేనని స్పష్టమయింది. దానికితోడు టీఆర్ఎస్ తొలి ఎంపీ అభ్యర్థిగా వినోద్ పేరును ఖరారు చేసినట్లయింది. కరీంనగర్ స్థానానికి రెండు ఉప ఎన్నికలతో సహా మొత్తం పద్దెనిమిది సార్లు ఎన్నికలు జరుగగా, రెండుసార్లు ద్విసభ్య నియోజకవర్గంగా ఉంది. ఎస్‌సీఎఫ్ ఒకసారి, పీడీఎఫ్ ఒకసారి, ఐదుసార్లు కాంగ్రెస్, ఐదుసార్లు కాంగ్రెస్(ఐ), టీఆర్ఎస్ నాలుగుసార్లు, బీజేపీ రెండుసార్లు, టీడీపీ, తెలంగాణ ప్రజా సమితి ఒక్కోసారి గెలిచాయి. తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇక్కడ నుంచి ఒకే టర్మ్‌లో మూడుసార్లు గెలిచి రికార్డు సృష్టించారు. ఆయన 2004లో గెలిచిన తర్వాత రెండుసార్లు తెలంగాణ ఉద్యమంలో భాగంగా రాజీనామా చేసి ఉప ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందారు. 2004లో కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికలలో పోటీ చేసి కేంద్ర మంత్రి బాధ్యతలు కూడా చేపట్టిన ఆయన తెలంగాణ ఇవ్వడంలో జాప్యం జరగడంపై నిరసనగా మంత్రి పదవికి, ఎంపీ పదవికి రాజీనామా చేశారు. అలాగే మరోసారి ఎమ్మెల్యేలతో కలిసి రాజీనామా చేసి ఉప ఎన్నికలలో పోటీ చేశారు.

రెండుసార్లు లోక్‌సభకు, శాసనసభకు పోటీ చేసి అన్నిసార్లు గెలిచిన నేతగా కూడా కేసీఆర్ రికార్డుకు ఎక్కారు. ఎంఆర్ కృష్ణ ఇక్కడ రెండుసార్లు, పెద్దపల్లిలో రెండుసార్లు గెలిచారు. జె.చొక్కారావు మూడుసార్లు, ఎం.సత్యనారాయణరావు మూడుసార్లు (ఒకసారి టీపీఎస్, రెండుసార్లు కాంగ్రెస్), బి.వినోద్‌కుమార్ రెండుసార్లు హన్మకొండలోనూ, ఇక్కడ ఒక్కసారి, చెన్నమనేని విద్యాసాగర్‌రావు రెండుసార్లు గెలిచారు. అలాగే మరోనేత జె.రమాపతిరావు రెండుసార్లు నెగ్గారు. బద్దం ఎల్లారెడ్డి, ఎం.శ్రీరంగారావు, ఎల్.రమణ, పొన్నం ప్రభాకర్ ఒక్కోసారి గెలిచారు. కాగా 2014లో కరీంనగర్ లోక్‌సభ నియోజక వర్గం నుంచి టీఆర్ఎస్ సీనియర్ నేత బి.వినోద్‌కుమార్ విజయం సాధించారు. ఆయన అంతకు ముందు హన్మకొండ నుంచి రెండుసార్లు నెగ్గగా, 2009లో ఆ నియోజకవర్గం రిజర్వుడు కావడంతో కరీంనగర్‌కు మారి ఓటమిపాలైనా, 2014 ఎన్నికల్లో 2,04,652 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు.

వినోద్‌కుమార్‌కు 5,05,358 ఓట్లు రాగా, 2009లో గెలిచి, తిరిగి 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పొన్నం ప్రభాకర్‌కు 3,00,706 ఓట్లు వచ్చి ఓడిపోయారు. తెలుగుదేశం మద్దతుతో పోటీ చేసిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చెన్నమనేని విద్యాసాగర్‌రావుకు 2,54,828 ఓట్లు వచ్చి మూడో స్థానంలో ఉన్నారు. వినోద్‌కు 2,04,652 ఓట్ల అధిక్యత లభించింది. కాగా 2019 పార్లమెంట్ ఎన్నికల్లోను ఆయన తిరిగి పోటీ చేస్తుండడంతో, ఈసారి కూడా అంతే ఆధిక్యతను సాధిస్తారా? లేకపోతే మరింత ఆధిక్యతను పెంచుకుంటారా? అన్నదానిపై పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది. కాంగ్రెస్ నుంచి ప్రముఖంగా పొన్నం ప్రభాకర్ పేరుండగా, జగిత్యాల మాజీ ఎమ్మెల్యే టి.జీవన్‌రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి, చల్మెడ లక్ష్మీనర్సింహారావు తదితరుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. బీజేపీ నుంచి ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్‌రావు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు పి.సుగుణాకర్‌రావు తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి.

'ఈవీఎంలలో అవకతవకలు ఉన్నాయి'



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఈవీఎంలలో అవకతవకలు ఉన్నాయని కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈవీఎంలలో అవకతవకలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో స్పందించిన ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఎవరికి ఓటు వేసామో అన్న అనుమానం ఓటర్లలో నెలకొందని అన్నారు. పేపరు బ్యాలట్లతోనే అనుమానాలు నివృత్తి అవుతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలే బ్యాలట్‌లు వాడుతుంటే... మనకు ఎందుకు ఈ ఈవీఎంలు? అని ఆయన ప్రశ్నించారు. 2014లో ట్యాంపరింగ్‌తోనే బీజేపీ అధికారంలోకి వచ్చిందన్న ఆరోపణలకు ఈసీ సమాధానం చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఈవీఎంల ద్వారా ఎన్నికలకు వెళితే..ఓటు ఎవరికి వేశానో అనే అనుమానాలు ఓటర్ ఉన్నాయని.. ఇది బ్యాలట్ పేపర్‌తోనే నివృత్తి అవుతుందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించారు. పోలింగ్‌కు, కౌటింగ్‌కు మధ్య భారీ వ్యత్యాసం ఉందన్నారు. దీనిపై తాము వీవీ ప్యాడ్‌ల లెక్కింపుకు డిమాండ్ చేసినా ఈసీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఎన్నికల అధికారి రజత్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బ్యాలట్‌తో ఎన్నికలు నిర్వహించాలని ఈసీని డిమాండ్ చేశారు.

ప్రియాంకకు పదవి : టీపీసీసీ నేతల హర్షం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ప్రధాన కార్యదర్శిగా ప్రియాంకా గాంధీ నియామకం కావడం పట్ల టీపీసీసీలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఆమెను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి హోదాలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హన్మంతరావు, మాజీ మంత్రి మర్రిశశిధర్‌రెడ్డిలఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు గాంధీభవన్‌లో సంబురాలు జరిపాయి. బాణసంచా కాల్చి కాంగ్రెస్ కార్యకర్తలు స్వీట్లు తినిపించుకుని తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ప్రియాంక ఏఐసీసీ కార్యదర్శిగా నియామకం కావడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కీ, అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్‌కుమార్, టీపీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, డీకే అరుణలు హర్షం వ్యక్తం చేశారు. ప్రియాంకా గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడాన్ని వారంతా స్వాగతించారు.

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ



- బీసీల జపం చేస్తున్న రాజకీయ పార్టీలు
- తెలుగు రాష్ట్రాలలో అత్యధిక ఎంపీ సీట్లపై కన్నేసిన నేతలు
- దేశ రాజకీయాలను శాసిస్తామంటున్న తెలుగు నేతలు
- ఏపీలో బాబును టార్గెట్ చేస్తున్న కేసీఆర్
- రంగంలోకి తలసాని, ఆర్. కృష్ణయ్య
- టీడీపీకి వ్యతిరేకంగా బీసీలను చైతన్యపరిచేలా వ్యూహం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాలల్లోని రాజకీయ పార్టీలల్లో రాజకీయ సెగ మొదలయ్యింది. గులాబీ దళపతి, తెలంగాణ సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో ఇప్పటికే జరిగిన అసెంబ్లీ ఎన్నికలల్లో టీఆర్ఎస్ పార్టీ 88 ఎమ్మెల్యే సీట్లను తన ఖాతాలో వేసుకుని ఘనవిజయాన్ని సాధించింది. అలాగే వచ్చే లోక్‌సభ ఎన్నికలల్లో 17 ఎంపీ సీట్లను దక్కించుకునే దిశగా కేసీఆర్ పక్కా వ్యూహాలను రచిస్తున్నారు. ఒక వైపు దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ కాంగ్రెస్, బీజేపీకు వ్యతిరేకంగా కూటమిని ఏర్పాటు చేసే ప్రయత్నాలను చేస్తూనూ..మరో వైపు రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లను దక్కించుకునేలా ప్రణాళికలను రూపొందిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. దీంతో ఏపీలో 175 అసెంబ్లీ సీట్లతో పాటు 25 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఇటీవల తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు కొత్త పొత్తులకు శ్రీకారం చుట్టాయి. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆవర్భవించిన తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీతో జత కట్టడాన్ని తెలంగాణ ప్రజలు తిరస్కరించారు. కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీఐ, తెలంగాణ జన సమితి పార్టీలు ఐక్య కూటమిగా ఎన్నికల బరిలో నిలువగా..వారికి ఘోర ఓటమి తప్పలేదు. ఆనాటి ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు టీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. దీంతో టీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఏపీలో పాలన గాలికి వదిలేసి, తెలంగాణ రాష్ట్రంలో పెత్తనం ఛలాయిండచం ఏమిటని టీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలల్లో కాంగ్రెస్‌కు 19,టీడీపీకి 2, స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు, ఎంఐఎంకు 7 సీట్లు దక్కగా, టీఆర్ఎస్‌కు అత్యధికంగా 88 ఎమ్మెల్యే స్థానాలను తన ఖాతాలో వేసుకుని ఘన విజయాన్ని సాధించింది. ఇక తెలంగాణలో చంద్రబాబు నాయుడు టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చేసిన ప్రచారం పట్ల గులాబీ దళపతి గుర్రుగా ఉన్నారు. ఇటీవల ప్రగతిభవన్‌లో ప్రెస్‌మీట్‌లో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బీజేపీ మోసం చేసిందని చంద్రబాబు చేస్తున్న ప్రచారంలో నిజం లేదని, నాలుగున్నరేళ్లు కలిసి కేంద్ర ప్రభుత్వంతో అంటకాగి, రాజకీయ అవసరాల కోసం దిగజారుడు ప్రచారం చేస్తున్నారని టీడీపీ వ్యతిరేక పార్టీలు విమర్శిస్తునే ఉన్నాయి. ఏపీలో ఇటు అసెంబ్లీ, అటు పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో టీఆర్ఎస్ నేతలు ఏపీ ప్రతిపక్ష నేత వైయస్.జగన్ కలువడం, మాజీ మంత్రి తలసాని ఏపీలో పర్యటించి, బాబుకు వచ్చే ఎన్నికలలో ఓటమి తప్పదని హెచ్చరించడం తెలిసిందే. కాగా..జనాభాలో అధిక శాతం గల బడుగు, బలహీన వర్గాల మద్ధతు కూడగట్టేలా రాజకీయ పార్టీలు ఎత్తులు వేస్తున్నాయి. అందులో భాగంగానే తలసాని ఏపీలో పర్యటించిన సందర్భంగా బీసీలను చైతన్యవంతం చేస్తామని, వచ్చే ఎన్నికలల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పే విధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నామని తెలిపిన విషయం తెలిసిందే. చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ఇంతవరకు ఏ ఒక్క ఎన్నికలల్లోనూ ఒంటరిగా పోటీ చేసింది లేదు. అలాగే వచ్చే ఎన్నికలల్లో పొత్తులకోసం ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ఏపీ ప్రజలు చంద్రబాబు ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేయడాన్ని తెలుగు ప్రజలు ఈసడించుకుంటున్నారు. ఇక ఏపీలో ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనాలా..లేదా అన్న దానిపై కేసీఆర్ యోచిస్తున్నట్లు తెలిసింది. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ నేత ఆర్.కృష్ణయ్యకు ఏపీలో మంచి పట్టు ఉంది. ఏపీలో కాపుల రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ..బీసీలకు అండగా ఉన్న విషయం తెలిసిందే. టీడీపీకి వ్యతిరేకంగా టీఆర్ఎస్ పార్టీ ద్వితీయశ్రేణి నేతలతో పాటు ఆర్.కృష్ణయ్యను రంగంలోకి దించనున్నట్లు తెలిసింది. కృష్ణయ్యకు కూడా చంద్రబాబు నాయుడు తీవ్ర అన్యాయం చేశారు. 2014 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కృష్ణయ్యను సీఎం అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబు..కనీసం టీడీఎల్పీ ఇవ్వలేదు సరికదా..పార్టీలో కూడా అన్యాయం జరిగింది. అలాగే 2019 అసెంబ్లీ ఎన్నికలల్లో పార్టీ మారని కృష్ణయ్యకు అసెంబ్లీ టికె ట్ కూడా ఇవ్వలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ బీసీ నేతగా గుర్తించి, మిర్యాలగూడ నుంచి పోటీ చేయాల్సిందిగా చివరి నిముషంలో అవకాశం కల్పించింది. ఏపీలో తెలుగుదేశం పార్టీకి ఇంతకాలం అండగా ఉన్న బీసీలను ఆ పార్టీకి దూరం చేసే దిశగా కేసీఆర్ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిసింది.

'జగన్‌తో పొత్తుకు కాంగ్రెస్ అధిష్ఠానంతో మాట్లాడతా'



తిరుపతి,సూర్యబ్యూరో: వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు అభ్యంతరం లేకపోతే ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ వెనుకాడదని మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు. గురువారం తిరుపతిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్‌తో పొత్తుకు కాం గ్రెస్ అధిష్టానంతో మాట్లాడతానని చెప్పారు. అలాగే జనసేన అధినేత పవన్‌తో పొత్తుకు కూ డా కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది తన సొంత నిర్ణయమని, వ్యక్తిగత ఆలోచన అని అన్నారు. పార్టీని, హైకమాండ్‌ను ఒప్పించే ధైర్యం తనకు ఉందని ఆయన అన్నారు. టీడీపీతో తమకు అభ్యంతరాలు ఉన్నాయని చింతా మోహన్ స్పష్టం చేశారు.

కామన్ ఎంట్రన్స్ పరీక్షల్లో స్వల్ప మార్పులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ కామన్ ఎంట్రన్స్ పరీక్ష తేదీల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. గురువారం ఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి, ఏడు కామన్ ఎంట్రన్స్ టెస్టుల నిర్వహణపై వీసీలు, కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరీక్ష తేదీల్లో స్వల్ప మార్పులు చేశారు. మే 26న జరగాల్సిన లాసెట్, మే 20నే జరగనుంది. మే 28న జరగాల్సిన పీజీ ఈసెట్‌ను 31కి మార్చారు. అనంతరం పాపిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాట్లాడుతూ ఎంట్రన్స్ ఫీజులు ఎంత ఉండాలనేది ఆయా సెట్ల కన్వీనర్లు నిర్ణయిస్తారని వెల్లడించారు. ఎడ్‌సెట్ రెండు రోజులు కాకుండా ఒకే రోజు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. సమన్వయం కోసం ప్రతి సెట్‌కి టీసీఎస్ నుంచి ఎంప్లాయిని అటాచ్ చేయాలని కోరినట్టు తెలిపారు.

పెద్దగట్టు జాతరకు 1.70 కోట్ల నిధులు మంజూరు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని దురాజ్ పల్లిలో జరిగే పెద్దగట్టు లింగమంతులస్వామి జాతరకు ప్రభుత్వం రూ.1.70 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు జీవో విడుదలచేసింది. తెలంగాణ ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ ఈ జాతర నిర్వహణకు 2015లో రూ.2.10 కోట్లు, 2017లో రూ.1.29కోట్లు మంజూరు చేశారు. వచ్చే నెలలో జరుగబోయే ఈజాతరకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడంపై యాదవులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన పెద్దగట్టు లింగమంతుల జాతరపై ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని, సీఎం కేసీఆర్ రెండేండ్లకు ఒకసారి నిధులవరద పారిస్తున్నారని చెప్పారు. ఈ నిధులతో ఆలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

సోనియా కుటుంబం మెదక్ నుంచి పోటీ చేస్తే ఏకగ్రీవం చేయాలి




హైదరాబాద్ : రాహుల్ గాంధీ కానీ, ప్రియాంకగాంధీ కానీ మెదక్ నుంచి పోటీ చేస్తే గెలిపించుకుంటామని సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కుటుంబం నుంచి ఎవరు పోటీ చేసినా వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు కూడా సహకరించాలని ఆయన కోరారు.

మెదక్ పార్లమెంటు స్థానం నుంచి రాహుల్, ప్రియాంకల్లో ఒకరిని పోటీ చేయించే అంశంపై ఏఐసీసీకి లేఖ రాస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ మంచి వ్యూహకర్త అని, దేశ ప్రజల మనసులను ఆయన చూరగొంటున్నారని తెలిపారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు తాను పూర్తి మద్దతు తెలుపుతున్నానని, ఆయనను వ్యతిరేకిస్తే రాహుల్‌ను వ్యతిరేకించినట్టేనని జగ్గారెడ్డి అన్నారు. ప్రియాంకకు దేశంలో మంచి క్రేజ్ ఉందని ఆయనచెప్పారు.

ప్రియాంక రాక కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఆమెలో ఇందిరను చూసుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో కూడా ప్రియాంక ప్రభావం ఉంటుందని జగ్గారెడ్డి చెప్పారు.

ఓయూ దూరవిద్య బీఈడీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య విధానంలో 2018-19 విద్యా సంవత్సరానికి బీఈడీ అడ్మిషన్ల ప్రక్రియ మొదలైంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, నిజామాబా ద్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పది స్టడీ సెంటర్లలో ఒక్కో కేంద్రానికి 50 సీట్ల చొప్పున మొత్తం 500 సీట్లను కేటాయించనున్నారు. దూరవిద్య బీఈడీ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో 110 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆసక్తిగల అభ్యర్థులు, ఫిబ్రవరి 15వ తేదీలోపు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రూ.200 ఆలస్యరుసుంతో ఫిబ్రవరి 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు. ఆయా కేంద్రాల్లోని రోస్టర్ ఆధారంగా ఎన్సీటీఈ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయిస్తారు. దూరవిద్య విధానంలో బీఈడీ సీట్లకు సంబంధించి ఉన్న మెథడాలజీల ప్రకారం కోటాను నిర్దేశించారు. సాధారణంగా దూరవిద్య విధానంలో ఏ కోర్సు చదువాలనుకున్నా, దేశంలోని ఏ ప్రాంతంవారైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. కానీ, ఒక్క దూరవిద్య బీఈడీ లో మాత్రం తెలంగాణలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకే అవకాశం కల్పించారు. 2014 వరకు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరిధిలో దూరవిద్య బీఈడీ కొనసాగింది. ఇది నిబంధనలకు విరుద్ధం కావడంతో బీఈడీని ఎన్సీటీఈ రద్దు చేసింది. దూరవిద్య విధానం ఆధ్వర్యంలోనే దూరవిద్య కోర్సులను నిర్వహించాలని తేల్చిచెప్పింది. ఓయూ దూరవిద్య విభాగం డైరెక్టర్ చింతా గణేశ్ ప్రత్యేక ఆసక్తితో ఎన్సీటీఈ అధికారులను వర్సిటీకి రప్పించి, తీవ్ర ప్రయత్నాల అనంతరం తిరిగి 2018-19లో దూరవిద్యలో బీఈడీని ప్రవేశపెట్టేందుకు అనుమతినిచ్చింది.

ఎన్నికల్లో అవకతవకపై కోర్టులో పిటిషన్లు

- ఒకే రోజు కోర్టును ఆశ్రయించిన ఓడిన అభ్యర్థులు
- హైకోర్టులో రేవంత్‌రెడ్డి,డీకే అరుణ, దాసోజు పిటిషన్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికారపార్టీకి చెందిన అభ్యర్థులు భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని, ఎన్నికల పోలింగ్‌కు, కౌంటింగ్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని, కొంత మంది అభ్యర్థులు తప్పుడు పత్రాలను సమర్పించారంటూ కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ వేశారు. కొడంగల్ లో టీఆరెస్ అభ్యర్థిగా గెలిచిన పట్నం నరేందర్ రెడ్డికి షాబాద్‌లో పెట్రోల్‌పంపు ఉందని, అలాగే ఎన్నికల కోసం రూ.5లక్షలు విదేశం నుంచి డబ్బులు వచ్చినట్లు పేర్కొన్నారని, ఇది పూర్తిగా ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, నరేందర్‌రెడ్డిని అనర్హునిగా ప్రకటించాలంటూ రేవంత్‌రెడ్డి హైకోర్టులో గురువారం పిటిషన్ దాఖలు చేశారు. అలాగే గద్వాలలో జరిగిన ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్ల తేడా ,ఈసీ నిబంధనలను ఉల్లంఘించిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేను అనర్హుడిగ ప్రకటించాలని డీకే పిటిషన్ ధాఖలు చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. నరేందర్‌రెడ్డి నిబంధనలు ఉల్లంఘించి గెలిచారని రేవంత్ ఆరోపించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డిపై టీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి 10,770 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల ముందు కోస్గిలోని నరేందర్‌రెడ్డి బంధువులకు చెందిన ఫాంహౌస్‌లో ఐటి దాడుల్లో రూ.51లక్షల నగదు, రూ.6.50 కోట్ల ఖర్చుకు సబంధించిన డైరీ లభ్యమయ్యిందని, ఈవిషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఐటి నివేదిక ఇచ్చిందని రేవంత్‌రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎన్నికల్లో రూ.19లక్షలు ఖర్చుచేసినట్లు చూపించాడని ఆయన పేర్కొ న్నారు. అలాగే షాబాద్‌లో నరేందర్‌రెడ్డికి పెట్రోల్ పంపు ఉందని, పెట్రోల్ పంపు ఉంటే, ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడని సూచించారు. పెట్రోల్ పంపు ఉందని ఎన్నికల అఫిడవిట్‌లో నరేందర్‌రెడ్డి పేర్కొనలేదు. అమెరికా నుంచి ఎన్నికల ఖర్చు కోసం రూ.5లక్షలు వచ్చినట్లు ఎన్నికల సం ఘానికి సమర్పించిన ఎన్నికల ఖర్చులో పేర్కొన్నారని, అలా ఎవరైనా విదేశీ నిధులు తీసుకుంటే ఎన్నికల్లో పోటీకి అనర్హులన్నారు. ఈమూడు అంశాలను పిటిషన్‌లో పేర్కొంటు నరేందర్‌రెడ్డిని అనర్హునిగా ప్రకటించాలని ఆయన కోరారు.

హైకోర్టులో దాసోజు పిటిషన్ : ఖైరతాబాద్‌లో టీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపుపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించాలంటూ ఏఐసీసీ అధికారప్రతినిధి, ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్ పిటిషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. అందుకే ఆ పార్టీ గెలిచిందంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘన, పోలింగ్ అయిన ఓట్లకు కౌంటింగ్‌లో ఓట్లకు వ్యత్యాసం ఉందని ఆయన ఫిటిషన్‌లో పేర్కొన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

ఏలకులను తీసుకుపోలేదట

ఇటానగర్ : తమ ఏలకులను రవాణా చేయలేదన్న ఆగ్రహంతో వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్‌ను 11 గ్రామాల ప్రజలు అడ్డుకున్నారు. ఈ ఘటన అరుణాచల్ ప్రదేశ్‌లోని చాంగ్ లాంగ్ జిల్లాలో జరిగింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఆహార శాఖ మంత్రి కమలాంగ్ మోసాంగ్ మీడియాకు తెలిపారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఉన్న అడ్వాన్స్‌డ్ ల్యాం డింగ్ గ్రౌండ్ (ఏఎల్జీ) వద్దకు హెలికాప్టర్ల రాక పోకలు సాగించలేదని, దీంతో హెలీపాడ్లన్నీ పాడై పోయాయని చెప్పారు. ప్రస్తుతం దాని అవ సరం సైన్యానికి ఏర్పడడంతో ఆ ప్రాంతాన్ని బాగు చేయడానికి 11 గ్రామాల ప్రజలు కృషి చేశారని తెలిపారు. తాము పండించే ఏలకుల ఉత్పత్తులను మియావో ప్రాంతానికి తీసుకు వెళ్లాలన్న ఒప్పందంపై వారు హెలీప్యాడ్లను శుభ్రం చేశారని, అయితే, సైనిక హెలికాప్టర్లలో ఏలకులను తీసుకువెళ్లేందుకు నిరాకరించడంతోనే గ్రామ ప్రజలు చాపర్లను అడ్డుకున్నారని చెప్పారు. తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు పక్కనే ఉన్న మియావోకు వీరు వెళ్లాల్సి ఉంటుంది. అక్కడికి వెళ్లేందుకు రోడ్డు లేకపోవడంతో వీరు దాదాపు 157 కిలో మీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది.

2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఆవిర్భవించినట్లుగానే, ప్రియాంక గాంధీ రాజకీయాలలోకి ప్రవేశించడం కీలక మలుపు కానుందా? వాస్తవ పరిస్థితుల దృష్ట్యా చూస్తే ఈ విషయాన్ని ఊహించడం కష్టసాధ్యం. ఒక్క విషయం మాత్రం వాస్తవం. క్రియాశీల రాజకీయాల్లోకి ప్రియాంక రావడం మాత్రం కచ్చితంగా ఒక కీలకమలుపు. రానున్న లోక్ సభ ఎన్నికలలో ఆమె ప్రధాన భూమిక పోషించడం ఖాయం. కాంగ్రెస్ పార్టీకి ఆమె కచ్చితంగా స్టార్ నాయకురాలే. సోదరుడు రాహుల్‌తో కలిసి ఉత్తర ప్రదేశ్ రాజకీయాలపైనే కాకుండా, జాతీయ స్థాయిలో సైతం ఆమె తన ప్రభావాన్ని చూపిస్తారు. తూర్పు ఉత్తర ప్రదేశ్ బాధ్యతలను ఆమెకు అప్పగించడం వెనుక ఓ ప్రత్యేకత ఉంది. రాహుల్ గాంధీయే కాకుండా ఆమె తండ్రి రాజీవ్ గాంధీ కూడా ఆ ప్రాంతం నుంచే రాజకీయాలలోకి వచ్చారు. ఆమె తనను ఒక ప్రాంతానికే పరిమితం చేసుకుంటారనుకోవడం పొరపాటే. దేశవ్యాప్తంగా ఆమె తన ప్రభావాన్ని చూపిస్తారనడంలో సందేహం లేదు. రాజీవ్ గాంధీ హత్యానంతరం ఎప్పటికైనా దేశ రాజకీయాలలో ప్రియాంక కీలకపాత్రను పోషిస్తారని అప్పట్లో ప్రధాన మంత్రి పదవిని ఆశించిన అర్జున్ సింగ్ బహిరంగంగానే చెప్పారు. నానమ్మ ఇందిరాగాంధీ పోలికలు పుణికిపుచ్చుకున్న ప్రియాంకను చూసి, దేశం యావత్తూ ఆమె రాజకీయాలలోకి వస్తే బాగుండుననే భావించింది. ఈ క్రమంలోనే అర్జున్ సింగ్ వ్యాఖ్యలు కొట్టిపారవేయదగ్గవిగా అనిపించలేదు. రాజీవ్ అనుభవంతో సోనియా గాంధీ తన పిల్లలను రాజకీయాల్లోకి రానిస్తారా అనే అనుమానమూ లేకపోలేదు. ఒకానొక సందర్భంలో మోడీ కాంగ్రెస్ పార్టీ 124ఏళ్ళ వయసున్న ముదుసలి అన్నారనీ, దీనిపై వ్యాఖ్యానించమనీ కోరినప్పుడు భారత్ అలా కనిపిస్తోందా అంటూ ప్రియాంక ఎదురుప్రశ్నించారు. ప్రియాంక తన కుమార్తెలాంటిదన్న మోడీ వ్యాఖ్యను ఆమె తిప్పికొట్టారు. నేను నా తండ్రిని ప్రేమిస్తాను. ఎవరూ నా తండ్రి స్థానంలోకి రావడానికి ప్రయత్నించరాదనీ తీవ్రంగా బదులిచ్చారు. ఈ అంశాలను కూడా అర్జున్ సింగ్ వెల్లడించారు. ఈ రెండు సంఘటనలూ ప్రియాంక దూకుడుకూ, సత్వర స్పందన లక్షణానికీ తార్కాణాలుగా నిలుస్తున్నాయి. ఇందిరా గాంధీ వ్యవహార శైలి కూడా ఇలాగే ఉండేది. అంటే ప్రియాంక కూడా ఇందిర లక్షణాలను నూరుశాతం పుణికిపుచ్చుకున్నారనుకోవచ్చు. అప్పటి పరిస్థితులు వేరు. ఇప్పటి పరిస్థితులు అంతకంటే వేరు. తన సోదరుడు రాహుల్ మాదిరిగానే ప్రియాంక క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. గురుతర బాధ్యతను నెత్తిన వేసుకున్నారు. ఆమె తనను తాను నిరూపించుకోవాల్సుంది.

రాజకీయాల్లో ప్రియాంక ఆగమనం ఒక మలుపా!

ఇక్కడో విశేషముంది. ఈనాటి కాంగ్రెస్ పార్టీకి ఆనాటి లక్షణాలేమీ లేవన్నది నిజం. 2014కంటే మెరుగైన స్థితిలోనే ఉండడం ఊరటనిచ్చే అంశం. మనుగడకు ముప్పు వాటిల్లే స్థాయినుంచి కోలుకున్న స్థితికి చేరుకున్న దశలో ఆమె కాంగ్రెస్‌లో క్రియాశీల రాజకీయాలు నెరపడానికి వస్తున్న విషయాన్ని మనం మరిచిపోకూడదు. తాజాగా కాంగ్రెస్ మూడు అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లను తన ఖాతాలో వేసుకుంది. ఈ దృష్ట్యా నరేంద్రమోడీ ఇకపై రాహుల్‌ను పప్పు అని పిలవలేరు. ఎందుకంటే ఆయన ప్రతిష్ఠ మసకబారింది. ఎదురుదాడిని తట్టుకునే స్థితికి ఆయన వెళ్ళరు.

ఈ దశలో ప్రియాంక, రాహుల్ కాంగ్రెస్ పార్టీ ఒక వరంలా మారారు. ఇందుకు ప్రధానంగా నాలుగు కారణాలను చెప్పుకోవచ్చు. ప్రియాంక ఛరిష్మాకు తిరుగులేదు. ఆమెకు పార్టీలో పోటీ లేదు. పెద్ద స్థాయిలో ఆమెకు కార్యకర్తల అండ ఉంది. ఆమె ఎప్పుడెప్పుడు రాజకీయాల్లోకి వస్తుందా అని వారు ఎదురుచూస్తున్నారు. ఆమె జోక్యం కాంగ్రెస్ పార్టీకి ఓట్ల వర్షం కురిపిస్తుందనేది తథ్యం. రాహుల్‌తో ఉత్సాహంగా లేని వారికి ప్రియాంక గొప్ప ఊరట. ప్రియాంక రాహుల్‌కు విశ్వసనీయురాలైన సహోదరి. అతనికి గొప్ప అనుచరి. రాహుల్‌కు నిజాయితీతో కూడిన సలహాలు, సూచనలు అందించగల దిట్ట. ఈ పని ఇతర నాయకులతో కాదనేది సుస్పష్టం. మరో పక్క సోనియా గాంధీ ఆరోగ్యం సక్రమంగా లేదు. ఆమెకు ప్రయాణించే ఓపికా లేదు. ఇప్పుడా బాధ్యతను రాహుల్-ప్రియాంక పంచుకుంటారు. ప్రచార బాధ్యతలను మోస్తారు. సమయాభావం కారణంగా తను వెళ్ళలేని ప్రాంతాలకు ప్రియాంక వెడతారు. భారత్ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలతో కూడినది. గ్రామీణ ప్రాంతాలలోనే ఇందిరాగాంధీకి ప్రతిష్ఠ ఎక్కువనే అంశం ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఆమెను గ్రామీణులు అమ్మా అని ఆప్యాయంగా పిలుచుకునే వారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే ప్రియాంకను ఇందిరతో పోలుస్తూ, అమ్మ పేరుతో పోస్టర్లను ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికే ముద్రించి, గోడలకు అంటిస్తున్నారు. మహిళల్లో ఇందిరకున్న పేరు ప్రతిష్ఠలు అంతా ఇంతా కావు. దీనినే కాంగ్రెస్ సరిగ్గా వినియోగించుకోబోతోంది. ప్రియాంకకు ఉత్తర ఉత్తర ప్రదేశ్ బాధ్యతలు అప్పగించడం వెనుక సునిశితమైన వ్యూహముంది. ఆ ప్రాంతంలో అగ్ర కులాలు ఎక్కువ. 2014లో బీజేపీ వీరి సాయంతోనే పైచేయి సాధించగలిగింది. ఒకప్పుడు ఈ వర్గాలు కాంగ్రెస్‌కు పూర్తిస్థాయిలో మద్దతు పలికాయనే అంశాన్ని మరువరాదు. మండల్ కమిషన్, అయోధ్య అంశాలు కీలక పాత్ర వహించే వరకూ వారు కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. 72శాతం బ్రాహ్మణులు, 77శాతం రాజ్‌పుట్‌లు, 71శాతం వైశ్యులు, 79శాతం ఇతర అగ్ర కులాలు 2014లో బీజేపీకి ఓటేశారని ఒక సర్వే చెప్పింది. అంత కీలకమైన ప్రాంతంలో ప్రియాంక రాజకీయ ప్రవేశం కచ్చితంగా ప్రభావాన్ని చూపుతుంది. అదృష్టమనేది కూడా ఒక్కోసారి కీలకపాత్ర పోషిస్తుంది. అదెటు మొగ్గితే వారిదే విజయమవుతుంది.

కాంగ్రెస్ హామీతో బిజెపికి బిసిల గుడ్‌బై!

ఉద్యోగ రంగంలో మండల్ కమిషన్ 52 శాతం రిజర్వేషన్లను అమలుచేయాలని 1980లో సిఫార్సు చేసింది. 1990 ఆగస్టు 13న సుప్రీం కోర్టు రిజర్వేషన్లకు గరిష్ట పరిమితిని నిర్ణంచింది. యస్సీలకు 15 శాతం, యస్టీలకు 7.5 శాతం పోను, 50 శాతంలో మిగిలిన 27.5 శాతంలో 27శాతం ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. తదనంతరం ఇంద్రసహానీ అనే వ్యక్తి సుప్రీం కోర్టులో దీనిని సవాలు చేశారు. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు క్రిమిలేయర్ విధానాన్ని కల్పిస్తూ 27 శాతం రిజర్వేషన్లను ధ్రువపరచింది.

1994లో యస్.వి.జోషి అనే వ్యక్తి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో విద్య, ఉద్యోగాల్లో ఉన్న 50శాతం రిజర్వేషన్లను సుప్రీం కోర్టులో సవాలు చేస్తూ రిట్ పిటిషన్ వేశారు. కె. కృష్ణమూర్తి అనే వ్యక్తి స్థానిక సంస్థలలో 50 శాతానికి మించి కర్ణాటక రాష్ట్రంలో రిజర్వేషన్లను సవాల్ చేశారు. వీటిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు 2010 మే 11న తీర్పునిచ్చింది. బి.సి.ల జనాభాకు సంబంధించి అధికారిక గణాంకాలు ఉంటే 50శాతం పరిమితి మించి రిజర్వేషన్లను కల్పించవచ్చని తీర్పు చెప్పింది. విద్యా రంగానికీ ఇది వర్తిస్తుందని అదే ఏడాది జూలై 7న ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం 2005 సంవత్సరంలో ఆర్టికల్ 15కు చేసిన 93వ రాజ్యాంగ సవరణ, 2000లో ఆర్టికల్ 16కు చేసిన 81వ రాజ్యాంగ సవరణ దృష్టిలో ఉంచుకుని ఈ తీర్పులను ఇచ్చింది. 2011లో యు.పి.ఏ హయాంలోని కేంద్ర ప్రభుత్వం కుల ప్రాతిపదికన చేపట్టిన అధికారిక గణాంకాలను దృష్టిలో పెట్టుకొని,

కాంగ్రెస్ పార్టీ ఓ.బి.సిల రిజర్వేషన్లను 27 శాతం నుంచి 52 శాతానికి పెంచుతామని 2019 ఎన్నికల ప్రణాళిక లో పెట్టాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ పై రిజ్వేషన్ల పెంపు, కేంద్ర ప్రభుత్వ విద్య, ఉద్యోగ రంగాలలో ప్రస్తుతమున్న 27 శాతాన్ని పెంచి 52 శాతానికి ఉప వర్గీకరణ చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పెడితే కాంగ్రెస్ పార్టీకి అనూహ్యమైన మద్దతు లభించగలదు. దేశవ్యాప్తంగా బీసీలు 52 శాతం ఉన్నారు. 2019 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వీరు అండదండగా నిలిచే అవకాశముంది. మైనార్టీలు, యస్సీ, యస్టీలు ఆది నుంచీ కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకుగా ఉన్నారు. వీరి మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పకవస్తుందనడంలో ఎలాంటి సందేహమూ అవసరం లేదు. బీసీలు బీజేపికి గుడ్ చెపుతారనడంలోనూ ఎటువంటి సంశయమూ అక్కర్లేదు.

పాలూరు రామకృష్ణయ్య
అధ్యక్షుడు, బీసీ యునైటెడ్ ఫ్రంట్

ప్రియాంక ఆగమనం నెహ్రూ-గాంధీ వారసత్వం కొనసాగింపే

జ్వాలాంతరంగం

- వనం జ్వాలా నరసింహారావు




వారసత్వ రాజకీయాల కొనసాగింపునకు మరో మారు రంగం సిద్ధమౌతోంది. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా వున్న సోనియా తనయుడు, నెహ్రూ-గాంధీ కుటుంబ వారసత్వ పరంపరలో ఐదోతరంవాడైన రాహుల్ గాంధీ, పార్టీలోకి తన చెల్లెలును ఒక బాధ్యతా యుతమైన పదవిలోకి తీసుకున్నారు. ప్రధాన కార్యదర్శి పదవిని ఆమెకు కట్టబెట్టాడు...అదీ...ఎక్కడో అమెరికాలో వున్న ఆమెను ఒప్పించి మరి అప్పగించాడు. ఇలా ఆమెకు పదవి ఇచ్చారో, లేదో, కాని ఆమెకు మరింత కీలక బాధ్యతలు, నిర్ణయాత్మకమైన బాధ్యతలు అప్పగించాలని ఆ పార్టీ సీనియర్ నేతలు క్యూ కట్టుకుని మరీ డిమాండు చేస్తున్నారు. వారిలో కొందరు నేతలు మరొక్క అడుగు ముందుకు వేసి, 2019 ఎన్నికలలో ఆమెను ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని అన్నా ఆశ్చర్యం లేదు.


ఏదేమైనా నెహ్రూ-గాంధీ వారసత్వాన్ని పదిలంగా వుంచే ప్రయత్నాలు కొనసాగుతూనే వున్నాయి. 'రావాలి... రావాలి...రావాలి...' అని అందరూ ఆహ్వానిస్తుంటే ఎందుకు రాకూడదని అనుకున్నదేమో ఏమో కాని, వచ్చేస్తున్నానంటూ బదులు పలకనే పలికింది ప్రియాంక. పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించడానికి తాను సిద్ధం అని ఆమె అన్నట్లే లెక్క. 1999 లో ఏ విధంగానైతే, పార్టీ అవసరాల దృష్ట్యా సోనియా గాంధీకి మొదలు సభ్యత్వం, ఆ తరువాత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కట్టబెట్టారో, అదే తరహాలో, ఆమె వారసుడిగా మొదలు రాహుల్ గాంధీ ఎంపిక, ఇప్పుడు ప్రియాంక గాంధీ ఎంపిక జరిగిందనాలి. నెహ్రూ-గాంధీ వారసత్వ రాజకీయాలు భారత దేశానికి కొత్తేమీ కాదు.

రాజకీయాలలో వారసత్వంగా ఎదగ గలిగిన వారు అనేకమంది వున్నారు. దానికి కారణాలు అనేకం. ఎన్.టి. రామారావు లాంటి వారు పటేల్-పట్వారీ వ్యవస్థనైతే రద్దు చేయగలిగారు కాని, వారసత్వంగా ఎదుగుతున్న రాజకీయ పటేల్-పట్వారీలను ఆపు చేయలేకపోయారు. ఇదేదో ఒకరిద్దరి విషయంలోనో-లేక కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి విషయంలోనో జరిగితే ఆశ్చర్యపడాల్నేమో కాని, భారత దేశ రాజకీయాల్లో సర్వ సాధారణ విషయమై పోయి, ప్రజాస్వామ్యానికే పెను సవాలుగా మారుతుంటే ఆశ్చర్యపడక తప్పదు. రాజకీయాల్లో కీలకమైన పదవులను పొంది, ఉన్నత స్థాయికి చేరుకున్న వారి బంధుగణం అతి పిన్న వయసులోనే, రాజకీయ ప్రవేశం చేసి, చకచకా ఎదగడం సంప్రదాయంగా మారుతోంది.

- ప్రధాని అభ్యర్థిగా ప్రకటించినా ఆశ్చర్యం లేదు
- వారసత్వ రాజకీయాలు దేశానికి కొత్తేం కాదు
- రాచరిక వ్యవస్థ భారత రక్తంలో భాగం
- వారసత్వ సంస్కృతికి వేదిక కాంగ్రెస్



అసలు ప్రజాస్వామ్యమే వారసత్వంగా మారుతున్నదా? ఔననక తప్పదు. నెహ్రూ-గాంధీ కుటుంబం జాతీయ స్థాయిలో(మంచికో-చెడుకో) ఈ ప్రక్రియకు బీజాలు నాటితే, దేశవ్యాప్తంగా వాటి మొక్కలు పెరిగి, భారీ వట వృక్షాలుగా ఊడలు పెంచి, పెకలించడానికి సాధ్యపడని స్థితికి చేరుకుంది. వారసత్వం జన్మ హక్కు అని వాదించే స్థాయికి చేరుకుంది. సుమారు తొంబై సంవత్సరాల క్రితం బ్రిటీష్ ఇండియాలో, న్యూఢిల్లీ నుంచి సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఆ కుటుంబం మొదటి తరం నాయకుడు మోతీలాల్ నెహ్రూ ఎన్నికైన తర్వాత, ఆ కుటుంబానికి సంబంధించిన దాదాపు అందరూ చట్ట సభల్లో అడుగు పెట్టారు. కాకపోతే, అందులో పలువురు వారి-వారి సామర్థ్యాన్ని బట్టే ఆ పదవులకు చేరుకుని వుండవచ్చు. కుటుంబ నేపథ్యం తప్పక ఉపయోగపడిందనాలి. ఒక తరం నుంచి మరో తరానికి రాజకీయాధికారం బదిలీ అవుతోందిలా. వారసత్వ రాజకీయాలు-కుటుంబ రాజకీయాలు దేశ భవిష్యత్ ను శాసించే దిశగా కదులుతున్నాయి. రాచరిక వ్యవస్థకు సంబంధించిన రాజకీయాలకు అలవాటు బడిన భారతీయులకు, అనాదిగా, రాజులు-మహారాజులు-చక్రవర్తులు తమ తమ కొడుకులను-కూతుళ్లను తమ తదనంతరం సింహాసనం అధిష్ఠింప చేసేందుకు పన్నే వ్యూహాల గురించిన కథలను విన్నారు. ప్రజాస్వామ్య మౌలిక సిద్ధాంతాలను ఇంకా సరిగ్గా అవగాహన చేసుకోలేని అమాయక భారతీయులు, బహుశా వర్తమాన రాజకీయాలలోనూ, వారసత్వంగా, తమ సంతానం నాయకత్వం చేపట్టడంలో తప్పులేదని భావిస్తుండవచ్చు. అలా మొదటి తరం నాయకులు తమ వారసులుగా సంతానాన్ని తేవడంలో ఆ నైతికం లేదనే వారి భావన కావచ్చు. అందుకే, స్థానిక సంస్థల నుంచి, ప్రధాన మంత్రి స్థాయి వరకు, వంశ పారంపర్యంగా కొన్ని కుటుంబాలకు చెందిన వారికే రాజకీయాధికారం లభిస్తోంది. ఒక్క సారి అధికారంలోకి రావడంతోనే, తమ సర్వ శక్తులను ఒడ్డి, బయట వారెవరినీ రాకుండా, తమ వారినే తమ వారసులుగా చేసే ప్రజాస్వామ్య రాచరిక వ్యవస్థ వేళ్లూనుకోసాగింది. దీని పర్యవసానం ఏంటనేది ఎవరికీ అంతు చిక్కడం లేదు. దీనికి అడ్డు కట్ట వేయడం సాధ్యమేనా? భారత దేశంలోని రాజకీయ పార్టీలన్నీ, అవినీతిని ఉత్పత్తిచేసే, వంశపారంపర్య కుటుంబ వ్యవస్థలు. వీటిని పెంచి పోషించే వ్యక్తులు, తమ కుటుంబీకులను తప్ప, వెలుపల వారిని,తమ గుప్పిట్లో ఉంచుకున్న పార్టీలోకి అడుగుబెట్టనివ్వరు. లోపలున్న వారి గొంతు నొక్కేసి, అసమ్మతి రాగాన్ని వినిపించకుండా జాగ్రత్త పడతారు. ఫలితంగా అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకోవడం,ధన బలం-కండ బలం-కుల, మత బలం ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రజ్ఞా పాటవాలు-శక్తి సామర్థ్యాలున్న సాటి-తోటి పౌరులు, సమాజానికి ఎంతో సేవ చేయాలని ఉన్నా, దానికి కావాల్సిన రాజకీయ కుటుంబ నేపథ్యం లేకపోవడంతో, ఎన్నికల్లో పోటీ చేయలేక పోవడం, చేసినా, గెలిచి చట్ట సభల్లో ప్రవేశించలేక పోవడం కష్టమై పోతోంది. ఈ పరిస్థితి ఇలా కొనసాగితే, భారత ప్రజాస్వామ్యం, ప్రజల భాగస్వామ్యం లేనిది గాను-ప్రజల సాధికారత కొరవడేదిగాను కావడం తథ్యం. ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల సారథ్యంలో ఆయా రాజకీయ నాయకుల కుటుంబ పాలన కొనసాగి, ప్రజాస్వామ్య



సంస్థానాలు ఆవిర్భవించే ప్రమాదం పొంచి వుంది.

ఈ ప్రమాదానికి, వారసత్వ సంస్కృతికి కారకులెవరంటే, జవాబుగా కాంగ్రెస్ పార్టీ అని ఎవరైనా వెంటనే చెప్తారు. తండ్రి మోతీలాల్ నుంచి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని వారసత్వంగా పొందిన జవహర్లాల్ నెహ్రూ, వ్యూహాత్మకంగా-పకడ్బందీగా కుటుంబ వారసత్వ పాలనకు, ఆయన ప్రధానిగా వున్న కాలంలోనే పునాదులు వేశారు. కూతురు ఇందిర ప్రధాని కావాలని నెహ్రూ భావించారు. ఆయన కోరిక నెరవేరింది. ఇందిరా గాంధీ కూడా తండ్రి-తాత బాటలోనే పయనించింది. మొదట సంజయ్ గాంధీని,తర్వాత రాజీవ్ గాంధీని తెర పైకి తెచ్చింది తన వారసుడిగా.ఎమర్జెన్సీ ముందర, తర్వాత సంజయ్ గాంధీ ప్రభావం ఇందిరపై బాగా పనిచేసింది. విమాన ప్రమాదంలో సంజయ్ దుర్మరణం తర్వాత చరిత్ర అందరికీ తెలిసిందే.

సంజయ్ వస్తాడనుకున్న స్థానాన్ని రాజీవ్, ఇందిర మరణం తర్వాత భర్తీ చేశాడు. ఆ తర్వాత, మకుటం లేని మహారాణిగా, సోనియా వారసత్వం స్వీకరించారు. ఇక ముందుంది రాహుల్, ప్రియాంకాగాంధీల పర్వం. ఇదంతా ఒక పథకం ప్రకారం జరిగింది కాదా? ఏమో! రాచరికంలో లేని వారసత్వం ప్రజాస్వామ్యంలో సుసాధ్యం చేసిన ఘనత మనదే! ప్రజాస్వామ్యాన్ని మించిన పాలనా విధానం లేనే లేదు. అధికారంలో తమ వాళ్ళే వుండిపోవాలన్న కాంక్షతో, కొందరు వ్యక్తులు ప్రజాస్వామ్యాన్ని వారసత్వ స్వామ్యం గా మలిచేశారు. ప్రజాస్వామ్యాన్ని-రాజకీయ వ్యవస్థను గేలి చేసి, హాస్యాస్పదం చేశారు. ప్రపంచంలో మనను చిన్న చూపు చూసే పరిస్థితి కలిగించారు. ఈ పాపంలో అన్ని రాజకీయ పార్టీలకు-నాయకులకు అంతో, ఇంతో భాగం ఉంది. వారసత్వంగా ఎదిగిన-ఎదుగుతున్న వారిలో ఏ కొద్ది మందో తప్ప, చాలా మంది అలా ఎదగడానికి కేవలం రాజకీయ-కుటుంబ నేపథ్యమే కారణం అనక తప్పదు. ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారిపోయిందీ కారణాన.

జనాభాలో సగమున్నా అధికారానికి దూరం!



ఆర్. కృష్ణయ్య, అధ్యక్షులు
జాతీయ బిసి సంక్షేమ సంఘం

- వెనుకబడిన కులాల పరిస్థితి దయనీయం
- అన్ని పదవుల్లోనూ అగ్ర కులాలే
- బీసీలకు ప్రాతినిధ్యమేది?
- వారు ఓట్లేస్తేనే అగ్ర వర్ణాలకు రాజ్యాధికారం

అగ్రకులాల్లో పేదలకు 10 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం శరవేగంగా అమలు చేయడానికి రంగం సిద్ధం చేసింది. ఇంత తొందరగా ఒక రోజులోనే పార్లమెంట్ లో పాసైన బిల్లు ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టం అమలులోకి రావడం భారతదేశ చరిత్రలో మరొకటి ఉండబోదు. గతంలో ఏ బిల్లుకు లభించని విధంగా మజ్లీస్ మినహా అన్ని రాజకీయ పార్టీలు పోటీపడి బిల్లుకు మద్దతు ఇచ్చాయి. ఇందుకు రెండు కారణాలు ఉండవచ్చు.1) అగ్రకులాలు చైతన్యవంతమైనవి. వీరు సమాజాన్ని ప్రభావితం చేసే శక్తులు. రేపు రాజకీయగా ఉపయోగపడతారని. 2) రాజకీయ పార్టీలన్నీ అగ్రకుల నాయకత్వ ఆధిపత్యంలో ఉన్నవి. లోలోపల అభిమానం ఉండడం సహజం. ఈ రెండు కారణాలతో ఈ బిల్లుకు వ్యతిరేకత లేకుండా పాసైంది. బలవంతుడిదే రాజ్యం అన్నట్లు అగ్రకులాల వత్తిడికి లొంగి రాజకీయ లబ్ధికోసం రిజర్వేషన్లు పెట్టారనేది కాదనలేని నిజం.

విశేషమేమిటంటే కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లకు కొత్త అర్థం చెప్పింది. కొత్తగా ఆర్థిక ప్రతిపాదిక రిజర్వేషన్లు పెట్టాలని తెరమీదకు తెచ్చారు. ఆర్థిక ప్రాతిపాదికన రిజర్వేషన్లు పెట్టాలనే నిర్ణయం రిజర్వేషన్ల సిద్ధాంతానికే వ్యతిరేకం. అగ్రకులాలలోని పేదవారికి రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికగా ఇస్తారు? ఏ ఆధారంగా ఇస్తారు? ఉద్యోగాలలో వారికి వారి జనాభా ప్రకారం ప్రాతినిధ్యం లేదని ఇస్తారా! లేక కాలేజీలలో చదువుకోవడానికి సీట్లు దొరకడంలేదని ఇస్తారా ! లేక సమాజంలో అగ్రకులాల వారికి సామాజిక, గౌరవం లేదని ఇస్తారా? ఓట్ల కోసమని విలువలు లేకుండా వ్యవస్థను భ్రష్టుపట్టించే విధాన నిర్ణయాలు తీసుకోవడం కేంద్ర ప్రభుత్వ రాజకీయ దివాళకోరుతనాన్నీ, నైతిక పతనావస్థనూ సూచిస్తుంది.

ఎలాగు రిజర్వేషన్ల సిద్ధాంతానికి విరుద్ధంగా అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం మన తెలంగాణ అగ్రకులాల జనాభా 9 శాతం ఉన్నట్లు తేలింది. 9 శాతం జనాభా ఉన్న వారికి 10 శాతం రిజర్వేషన్లు పెడితే రాష్ట్రంలో 52 శాతం, దేశంలో 54 శాతం జనాభా గల బి.సి లకు ఎంత శాతం రిజర్వేషన్లు పెట్టాలనే చర్చ తెరమీదకు వచ్చింది. పార్టీ అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెడుతున్నట్లు రాజకీయ ఎన్నికల అస్త్రం విడుదల చేస్తే ఈ రోజు కాంగ్రెస్ పారి బి.సిలకు జనాభా ప్రకారం 27 నుంచి 54 శాతానికి పెంచుతామని అస్త్రం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. జాతీయ బి.సి సంక్షేమ సంఘం గత నాలుగేళ్ళుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని 5 సార్లు కలిసి బి.సిలకు జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో వాటా ఇవ్వాలని కోరాం. ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు లేకపోవడం వలన అన్ని రంగాలలో అన్యాయం వాటిల్లుతోంది.

ఇది ప్రజాస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా దక్కవలసిందే. అప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి, సామరస్యం ఉంటుంది. బలమైన సామాజిక వ్యవస్థ నిర్మితం కావాలంటే పటిష్టమైన, సమగ్రమైన రాజకీయ వ్యవస్థ ఉండాలి. పటిష్టమైన భారత జాతి నిర్మాణానికి సమర్థవంతమైన రాజకీయ వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థల ద్వారా నిర్మించాగలం. భారతదేశంలో పటిష్టమైన వ్యవస్థ నిర్మాణానికి కుల వివక్ష ఒక అవాంచనీయ శక్తిగా ఎదిగి జాతి పరస్పరం సంఘర్షించుకొని వేలాది కులాలుగా చీలిపోయింది. దీనిమూలంగా జాతి ఐక్యత, సామాజిక సామరస్యానికి, మానవ వికాసానికి అవరోధంగా తయారైంది. సామాజిక రంగంలో, ఆర్థిక రంగంలో ఈ కుల వివక్ష తొలగాలంటే అన్ని రంగాలలో ముఖ్యంగా విద్యా, ఉద్యోగాలతో పాటు రాజకీయ రంగం, పాలన రంగంలో ఈ కులాలకు ప్రాతినిధ్యం ఇవ్వడం చారిత్రక అవసరం. అందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న 2600 బి.సి కులాలకు రావాల్సిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరగాలి. చర్చ జరగాలి. బి సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైంది. బి సి లు పన్నులు కట్టి రాష్ట్ర కేంద్ర బడ్జెట్ లు పెంచుతున్నారు. బి సి లు కష్టపడి పనిచేసే దేశ సంపద సృష్టిస్తున్నారు. బి.సి లు ఓట్లేసి రాజ్యాధికారాన్ని ఇస్తున్నారు. ఇది ఒక కోణం ఇంకొక కోణంలో బి.సి ల మానవ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. భారతదేశం అగ్రదేశం కావాలంటే దేశ జనాభాలో 52 శాతం జనాభా గల బి సి లను అభివృద్ధి చేయకపోతే ఎలా అవుతుంది?

అమెరికా లాంటి అగ్రదేశంలో కూడా నల్లజాతియుడైన ఒబామా ఆ దేశ అద్యక్షుడయ్యాడు. ఈ దేశంలో కుల వివక్షకు గురైన శూద్రజాతి బి.సిలకు రాజ్యధికారంలో కనీస వాటా రాకపోవడం ప్రజాస్వామ్యానికి మచ్చ. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. బి.సిలకు ఏయే రంగాలాలో అన్యాయం జరిగిందో చూద్దాం.



ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేసిన ఉద్యోగుల సర్వేలో బీసీలు9 శాతం, అగ్రకులాలు 68 శాతం ఉద్యోగులు ఉన్నట్లు తెలిది. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాలకు 68 శాతం ఉద్యోగులున్నా రిజర్వేషన్లు పెడుతున్నారు. పాలన రంగం / ఉద్యోగాలలో బి సి ల ప్రాతినిధ్యం జనాభాకు తగ్గట్టు అసలు లేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బి.సి ల ప్రాధాన్యత 9 శాతం దాటలేదంటే ఎంత న్యాయం జరుగుతుందో గణాంకాలు తెలుపుతున్నాయి. కేంద్ర ప్రభుత్వంలో 54 లక్షల మంది ఉద్యోగులుండగా ఇందులో బి.సి లు కేవలం 4 లక్షల 62 వేల మంది బి.సి ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో బి.సి తక్కువ ప్రాదాన్యత చూస్తే ఈ కులాలకు ఏం చేస్తే న్యాయం జరుగుతుందో సమాజం ఆలోచించవలిసిన సమయం ఆసన్నమైంది. ఇంత తక్కువ ప్రాతినిథ్యం చూస్తే బి.సి లకు జరిగిన చారిత్రక అన్యాయం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. ప్రాతినిథ్యం పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక ఉన్నత స్థాయి అధికార పదవులలో మొత్తం 29 గవర్నర్ పదవులు, 21 వాణిజ్య బ్యాంక్ చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్ల పదవులన్నీ 100 శాతం అగ్ర కులాలకు ధారాదత్తం చేశారు. ప్రధానమంత్రి కార్యాలయం, రాష్ట్రపతి కార్యాలయం, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు 98 శాతం అగ్రకులాలకే రిజర్వు అయ్యాయి. ఇతర ఉన్నత స్థాయి అధికార పోస్టులలో 80 శాతం పోస్టులలో అగ్రకులాల వారే ఉన్నారు. బి.సి లకు కనీస స్థాయిలో ప్రాతినిథ్యం లేదు. ఇక 21 వాణిజ్య బ్యాంకులు, 245 ప్రభుత్వ రంగ సంస్థలలో చైర్మన్లు, ఎక్జుక్యుటివ్ డైరెక్టర్ల పోస్టులలో బి.సిలకు ఒక శాతం ప్రాతినిథ్యం లేదు.

న్యాయ వ్యవస్థలో ముఖ్యంగా సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జీలలో మెజారిటి అగ్రకులాలే ఉన్నారు. సుప్రీంకోర్టు లో 33 న్యాయమూర్తులుండగా అందరు అగ్ర కులాల వారే ! దేశంలోని మొత్తం 749 హైకోర్టు జడ్జీల పదవులలో 39 బి.సిలు, 18 ఎస్.సి, 5 ఎస్.టి లు పోగా మిగిలిన 687 జడ్జీలు ఉన్నత కులాల వారే ఉన్నారు. ప్రభుత్వం వ్యవస్థలో భాగమైన మంత్రి వర్గ వ్యవస్థలో ఇంతవరకు కేంద్ర క్యాబినెట్లలో 70 శాతం మంత్రి పదవులు అగ్రకులాలవారే అయ్యారు. ముఖ్యమంత్రి పదవులు అన్ని అగ్రకులాలకే రిజర్వు చేశారు. **(ముగింపు రేపు)**



‘ఫ్లయింగ్ కార్’ను ఆవిష్కరించిన బోయింగ్; పరీక్ష విజయవంతం

న్యూయార్క్: పట్టణ రవాణా రంగంలో విప్లవాత్మకమైన మార్పును తీసుకురాగల సరికొత్త వాహనాన్ని ప్రముఖ విమానాల తయారీ సంస్థ బోయింగ్ తయారు చేసింది. ఫ్లయింగ్ కార్ ప్రొటోటైప్ ను సిద్ధం చేసిన బోయింగ్, దాన్ని తొలిసారిగా ప్రయోగించింది. ప్రపంచంలోనే అత్యధికంగా విమానాలను తయారు చేస్తున్న సంస్థగా గుర్తింపు తెచ్చుకున్న బోయింగ్, ఈ వాహనంతో అర్బన్ ట్రాన్స్ పోర్టేషన్, డెలివరీ సేవలు మరింత సులభమవుతాయని చెబుతోంది. ఎయిర్ బస్ వంటి సంస్థలతో పోటీ పడుతూ, ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలు చేసే బోయింగ్, ఇప్పుడు నిట్టనిలువుగా టేకాఫ్, ల్యాండింగ్ చేయడంతో పాటు రోడ్డుపై కారులా, ఆపై గాల్లో విమానంలో ప్రయాణించే వాహనాన్ని తయారు చేసింది.

30 అడుగుల పొడవు (9 మీటర్లు) ఉండే ఈ వాహనం, హెలికాప్టర్, డ్రోన్, కారు, విమానాల మేళవింపు. నేలపై నుంచి నిట్టనిలువుగా గాల్లోకి ఎగురుతుంది. విమానంలా దూసుకెళ్లి, రన్ వే లేకుండానే సులువుగా ల్యాండ్ అవుతుంది. దీన్ని వర్జీనియాలోని మనాసాస్ విమానాశ్రయంలో తొలిసారిగా పరీక్షించామని, అది విజయవంతం అయిందని బోయింగ్ పేర్కొంది.



చందా కొచ్చర్‌పై సీబీఐ ఎఫ్ఐఆర్

- చందా కొచ్చర్ భర్త, వీడియోకాన్ అధినేతలపై కూడా సీబీఐ కేసు నమోదు
- 2012లో ఐసీఐసీఐ నుంచి రూ. 3,250 కోట్ల లోన్ తీసుకున్న వీడియోకాన్
- దీపక్ కొచ్చర్ సంస్థలో కోట్లాది రూపాయల పెట్టుబడులు
- గత అక్టోబర్‌లో పదవి నుంచి తప్పుకున్న చందా కొచ్చర్







న్యూఢిల్లీ: వేల కోట్ల లోన్ తీసుకున్న వ్యవహారంలో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ చీఫ్ చందాకొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ అధినేత వేణుగోపాల్ దూత్ లపై సీబీఐ కేసు నమోదు చేసింది. అంతేకాదు ముంబై, ఔరంగాబాద్ లో ఉన్న వీడియోకాన్ ప్రధాన కార్యాలయాలలో సోదాలు నిర్వహించింది. సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ చైర్మన్ వేణుగోపాల్ ధూత్‌లపై ఆరోపణలు నమోదు చేసింది. 2012లో వీడియోకాన్ తీసుకున్న రూ. 3,250 కోట్ల లోన్ కు సంబంధించి అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో గత అక్టోబర్ లో ఐసీఐసీఐ బ్యాంక్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి చందా కొచ్చర్ తప్పుకున్నారు. ఈ వ్యవహారంలో చందాకొచ్చర్ భర్త దీపక్ కొచ్చర్, ఆమె కుటుంబసభ్యులు భారీ ఎత్తున లాభపడ్డారనే వార్తలు గత ఏడాది సంచలనం రేకెత్తించాయి.

వీడియోకాన్ సంస్థకు లోన్ మంజూరైన నెలల వ్యవధిలోనే దీపక్ కొచ్చర్ స్థాపించిన న్యూపవర్ రెనెవబుల్స్ కంపెనీలో వేణుగోపాల్ దూత్ కోట్లాది రూపాయల పెట్టుబడులు పెట్టారు. ఈ వ్యవహారం వెలుగు చూసిన తర్వాత... ఐసీఐసీఐ బ్యాంక్ తొలుత చందాకొచ్చర్ ను వెనకేసుకొచ్చింది. కొచ్చర్ పై సమగ్ర విచారణ జరిపిస్తామని బ్యాంకు బోర్డు ప్రకటించింది. అయితే కేసుకు సంబంధించి మరిన్ని ఆరోపణలు తెరపైకి రావడంతో... మల్టీ ఏజెన్సీ చేత విచారణ జరిపించారు. తాజాగా దీపక్ కొచ్చర్, వేణుగోపాల్ దూత్ లపై సీబీఐ కేసు నమోదు చేసింది. ముంబై, ఔరంగాబాద్‌లలోని వీడియోకాన్ కార్యాలయాల్లో సీబీఐ గురువారం సోదాలు నిర్వహించింది. అయితే దీపక్ కొచ్చర్ కంపెనీ న్యూపవర్ రెన్యూవబుల్స్‌లో సోదాలు జరగలేదు.


24-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,146.55
గరిష్ఠం	36,258.28
కనిష్ఠం	35,996.68
ముగింపు	**36,195.10**
మార్పు (పా)	86.63
మార్పు (శా)	0.24

&

నిఫ్టీ	
ఆరంభం	10,844.05
గరిష్ఠం	10,865.40
కనిష్ఠం	10,802.90
ముగింపు	**10,849.80**
మార్పు (పా)	18.30
మార్పు (శా)	0.17

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,356.87	+23.10	+0.20
S&P BSE SENSEX Next 50	31,949.01	-206.35	-0.64
S&P BSE 100	11,101.58	+9.46	+0.09
S&P BSE Bharat 22 Index	3,365.17	+1.51	+0.04

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
LINDEINDIA	712.00	+56.75	+8.66
YESBANK	213.85	+16.55	+8.39
OBEROIRLTY	467.45	+27.00	+6.13
INDIGO	1,174.40	+66.45	+6.00
NAVKARCORP	48.50	+2.30	+4.98

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
HEG	3,004.95	-270.50	-8.26
GRAPHITE	624.65	-46.55	-6.94
JYOTHYLAB	180.00	-12.75	-6.61
DEEPAKFERT	106.35	-6.90	-6.09
REDINGTON	73.55	-4.20	-5.40

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
KPIT	128.85	288.8	20981998
YESBANK	213.85	246.57	11803504
RELIANCE	1245.40	117.45	946733
EIDPARRY	203.30	68.79	3388327
SUNPHARMA	422.50	65.11	1527566

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	71.3782	యూరో	81.2308
యన్	65.15	పౌండ్	91.8913

కోలుకున్న దేశీయ మార్కెట్లు

కొత్త సీఎండీ రాకతో యస్ బ్యాంకు షేరు దూకుడు





- భారీగా లాభపడిన రిలయన్స్
- రెండు సెషన్ల తరువాత లాభాల బాట పట్టిన మార్కెట్లు
- చివరి గంటలో కోలుకున్న సూచీలు
- 87 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నాడు మళ్లీ లాభాల బాట పట్టాయి. గత రెండు సెషన్లుగా నష్టాలను చవిచూసిన మార్కెట్లు... ఒడిదుడుకులకు గురైనప్పటికీ, చివరి గంటలో కోలుకున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, యస్ బ్యాంక్ లాంటి కంపెనీలు రాణించడం మార్కెట్లకు కలసి వచ్చింది. దీంతో, ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 87 పాయింట్లు లాభపడి 36,195కి పెరిగింది. నిఫ్టీ 18 పాయింట్లు కోలుకుని 10,849 వద్ద స్థిరపడింది. విదేశీ సంకేతాలు బలహీనంగా ఉన్న నేపథ్యంలో ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. రియల్టీ, పీఎస్‌యూ బ్యాంక్స్, ఐటీ రంగాలు కొనుగోళ్లతో లాభపడగా, ఆటో , ఫార్మా స్వల్పంగా నష్టపోయాయి. బీఎస్ఈ సెన్సెక్స్‌లో యస్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, హౌసింగ్ డెవలప్ మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ తదితర కంపెనీలు లాభపడ్డాయి. టాటా మోటార్స్, సన్ ఫార్మా, కోల్ ఇండియా, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ తదితర కంపెనీలు నష్టపోయాయి. ముఖ్యంగా యస్ బ్యాంక్ కొత్త ఎండీ, సీఈవోగా రవ్‌నీత్ గిల్‌ను ఎంపిక చేసుకున్నట్లు ప్రకటించడంతో ఈ కౌంటర్ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో కళకళలాంటి. దాదావు 14 శాతం దూసుకెళ్లింది.

కొత్త సీఎండీ రాకతో యస్ బ్యాంకు షేరు దూకుడు: ప్రయివేటు రంగ బ్యాంకు యస్ బ్యాంకు గాడిలో పడినట్టు కనిపిస్తోంది. అటు ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు..ఇటు కొత్త సీఎండీ ప్రకటన...దీంతో యస్‌బ్యాంకు కౌంటర్లో ఉత్సాం నెలకొంది. తమ బ్యాంకు కొత్త ఎండీ, సీఈవోగా రవ్‌నీత్ గిల్‌ను ఎంపిక చేసినట్లు యస్ బ్యాంక్ వెల్లడించింది. దీనికి ఆర్‌బీఐ ఆమోదం లభించిందనీ, మార్చి1 నుంచి గిల్ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపింది. గిల్ ప్రస్తుతం డాయిష్ బ్యాంక్ ఇండియా సీఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది క్యూ3(అక్టోబర్-డిసెంబర్)లో యస్ బ్యాంకు రూ. 1001 కోట్ల నికర లాభం ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం(ఎన్ఐఐ) రూ. 2667 కోట్లుకాగా. రూ. 2297 కోట్లమేర స్లిప్పేజెస్ నమోదయ్యాయి. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 1.6 నుంచి 2.1 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.86 శాతం నుంచి 1.18 శాతానికి పెరిగాయి. ఈ సందర్భంగా ఐఎల్ఎఫ్ఎస్ గ్రూప్ ఎక్స్‌పోజర్ విలువ రూ. 2530 కోట్లుగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో యస్‌బ్యాంకు షేరు దూసుకుపోయింది. యస్ బ్యాంకు షేరు ఇంట్రాడేలో 18 శాతంపైగా దూసుకెళ్లి రూ. 235 వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి 14.32 శాతం లాభంతో రూ. 225 వద్ద నిలిచింది. కాగా యస్ బ్యాంక్ వ్యవస్థాపకుడు, సీఈవో రాణా కపూర్ పదవీకాలాన్ని పొడిగించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ససేమిరా అంగీకరించికపోవడంతో ఫిబ్రవరికల్లా పదవీ బాధ్యతల నుంచి తప్పుకోవలసి ఉన్న సంగతి తెలిసిందే.

దావోస్ తెలంగాణ డెస్క్‌లో ఉపాసన



దావోస్: టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ భార్య ఉపాసన కొత్త జాబ్ లో చేరారు. అంతేకాదు నా కొత్త జాబ్ ఎలా ఉంది సార్? అంటూ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సరదాగా ప్రశ్నించారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశాలకు ఉపాసన వెళ్లారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న కంపెనీలకు సమాచారం ఇచ్చేందుకు టీఎస్ ప్రభుత్వం అక్కడ ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ డెస్క్ కు ఆమె కోర్డినేటర్‌గా వ్యవహరించారు. ‘ఇన్వెస్ట్ తెలంగాణ’ డెస్క్ లో కాసేపు కూర్చున్నారు. అంతేకాదు మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లను కూడా ఆమె కలిశారు. ప్రపంచంలోని అత్యాధునిక హెల్త్ కేర్ వ్యవస్థలను ప్రారంభించేందుకు మైక్రోసాఫ్ట్‌తో కలసి పని చేయబోతున్నట్టు తెలిపారు.

తొలి సిఎన్‌జీ టెర్మినల్‌కు సర్వం సిద్ధం

న్యూఢిల్లీ: యూకేకి చెందిన ప్రముఖ షిప్పింగ్, డ్రిల్లింగ్ కంపెనీ తాజాగా గుజరాత్ మారీటైమ్ బోర్డుతో(జీఎంబీ)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం దేశంలో తొలిసారి గుజరాత్ తీరంలో తొలిసారిగా సీఎన్‌జీ టెర్మినల్ ఏర్పాటు కానుంది. ఇందులో భాగంగా ముందుగా గుజరాత్‌లోని సాగరతీరం వెంబడి సీఎన్‌జీకి అనుగుణమైన మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. ఇందుకోసం కంపెనీ టెర్మినల్ నిర్మాణానికి రూ. 300 కోట్లు, సీఎన్‌జీ వెజల్స్ కోసం రూ. 700 కోట్లు వెచ్చించనుంది. ఈ పనులలో కొన్నింటిని ఇప్పటికే ప్రారంభించారు. గడచిన ఐదేళ్లలో భారత్‌లో విదేశీ పెట్టుబడులకు అనువైన వాతావరణం ఏర్పడింది. తద్వారా వేగవంతమైన అభివృద్ధి జరుగుతోంది.

మాస్టర్‌క్లాస్‌కు విజయ్ దేవరకొండ



హైదరాబాద్: ప్రముఖ ప్యాకేజ్‌డ్ డ్రింకింగ్ వాటర్ కంపెనీ సిగ్నేచర్ సిగ్నేచర్ మాస్టర్‌క్లాస్ సీజన్-3ని నగరంలోనిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి అర్జున్ రెడ్డి హీరో విజయ్ దేవరకొండ హాజరుకానున్నరు. ఈ సందర్భంగా ఆయన తన జీవితంలో ఎదురైన అనుభవాలను అభిమానులతో పంచుకోనున్నారు. సిగ్నేచర్ మాస్టర్ క్లాస్‌లో నిజజీవితంలో విజయం సాధించినవారి గాధలు చోటుచేసుకుంటారు. కార్యక్రమానికి వారే స్వయంగా హాజరై తమ అనుభవాలను అందరితో పంచుకుంటుంటారు. కాగా సిగ్నేచర్ మాస్టర్‌క్లాస్‌లను దేశంలోని ఆరు పట్టణాల్లో నిర్వహిస్తుంటారు. గతంలో కోల్‌కతాలో జరిగిన కార్యక్రమంలో కంగనా రనౌత్ తన జీవితానుభవాలను అభిమానులతో పంచుకున్నారు.

అభివృద్ధి దిశగా లీప్ ఇండియా

ముంబై: ప్రముఖ సప్లయ్ చైన్ మేనేజిమెంట్ సంస్థ లీప్ ఇండియా ఎఫ్ఎంజీ, బేవరేజెస్, అటో, ఈ కామర్స్, లాజెస్టిక్ సంస్థలు, ఫార్మా కంపెనీలకు డెలివరీ సేవలను అందిస్తోంది. ఇందుకోసం లీప్ ఇండియా పల్లెట్స్‌ను రూపొందిస్తుంటుంది. దీంతో ప్రస్తుత డిమాండ్‌కు అనుగుణంగా 2.1 మిలియన్ల పల్లెట్స్ రూపకల్పన నుంచి 4 మిలియన్ల పల్లెట్స్ రూపొందించే దిశగా ముందుకు వెళుతోంది. ప్రస్తుతం సంస్థకు 500 కు మించిన వినియోగిత సంస్థలున్నాయి. ఈ సందర్భంగా లీప్ ఇండియా ఎండీ సును మాథ్యూ మాట్లాడుతూ సంస్థ స్థాపించిన ఐదేళ్ల కాల వ్యవధిలో అగ్రగామి సంస్థగా ఎదిగింది. ఇప్పుడు పెరుగుతున్న డిమాండ్లకు అనుగుణంగా పల్లెట్స్, ఎఫ్ఎల్సీలను రూపొందిస్తున్నామన్నారు.

ఇండిగోకు కొత్త సీఈవో, చైర్మన్

న్యూఢిల్లీ: దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ కొత్త సీఈవోను ఎంపిక చేసింది. రోనోజాయ్ దత్తాని సీఈవోగా నియమించామని కంపెనీ గురువారం ప్రకటించింది. అయిదేళ్ల పాటు ఆయన పదవిలో ఉంటారని వెల్లడించింది. అలాగే చైర్మన్‌గా మేలవీటిల్ దామోదరన్ నియామకాన్ని ఆమోదించింది. ఈ రెండు నియామకాలు జనవరి 24 నుంచి అమలులోకి వచ్చాయని ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. కాగా యునైటెడ్ ఎయిర్‌లైన్స్ ఎగ్జిక్యూటివ్‌గా, ఎయిర్ సహారా ప్రెసిడెంట్ పనిచేసిన దత్తా ఇటీవల ఇండిగో సంస్థలో ప్రిన్సిపల్ కన్సల్టెంట్‌గా జాయిన్ అయ్యారు. అయితే దత్తాకు సీఈవో పదవి కట్టబెట్టనున్నారనే అంచనాల నేపథ్యంలో గత నెలలో అప్పటి సీఈవో గ్రెగ్ టేలర్ రాజీనామా చేశారని ఇండస్ట్రీ వర్గాలు భావించాయి.

జియో ఫోన్ యూజర్లకు శుభవార్త

న్యూఢిల్లీ: టెలికాం సంచలనం రిలయన్స్ జియో తాజా జియో ఫోన్ యూజర్లకోసం రెండు కొత్త ప్లాన్లను తీసుకొచ్చింది. రూ.594, రూ.297 దీర్ఘకాల ప్రీపెయిడ్ ప్లాన్లను లాంచ్ చేసింది. ముకేష్ అంబానీ యాజమాన్యంలోని రిలయన్స్ జియో తీసుకొచ్చిన ఈ కొత్త పథకాల ద్వారా జియో ఫోన్ వినియోగదారులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించనుంది. రూ 594 పథకం కింద, జియో ఫోన్ వినియోగదారులు 168 రోజులు (దాదావు ఆరు నెలల) అన్‌లిమిటెడ్ కాలింగ్, అన్‌లిమిటెడ్ డేటా లభిస్తుంది. అలాగే జియో యాప్స్‌కు ఉచిత యాక్సెస్ అందిస్తోంది. అయితే రోజుకు అపరిమిత హై స్పీడ్ డేటా 0.5జీబీ పరిమితి దాటిన తరువాత డేటా స్పీడ్ 64కేబీపీఎస్‌కు కు తగ్గుతుందని జియో ప్రకటించింది. అలాగే నెలకు 300 ఎంఎంఎస్‌లు ఉచితం. రూ. 297 ప్లాన్లో వినియోగదారులు నెలకు 300 ఎస్ఎంఎస్‌లతో ఉచిత కాలింగ్ సదుపాయంతో పాటు రోజుకు 0.5జీబీ డేటా పొందుతారు. ఈ పరిమితిని దాటినట్లయితే, వేగం 64కేబీపీఎస్‌కు తగ్గుతుంది. ఈ ప్లాన్ వాలిడిటీ 84 రోజులు అంటే మొత్తం 3నెలలు.

భారత్‌లో ప్రగతిని ప్రదర్శించిన మైక్రోసాఫ్ట్

బెంగళూరు: మైక్రోసాఫ్ట్ ఇండియా దేశంలో ఆర్థిక, సామాజిక ప్రగతిని సాధించే దిశలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కృత్రిమ మేధస్సు)ను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే తన ఆశయాలకు అనుగుణంగా ఇప్పటివరకూ సాధించిన ప్రగతిని ప్రదర్శించి చూపింది. దీనిలో భాగంగా ప్రతీ సంస్థ అలానే వ్యక్తిని సిద్ధం చేసేందుకు మైక్రోసాఫ్ట్ దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు, పౌర సమాజాలు, విద్యాసంస్థల భాగస్వామ్యాలతో పని చేస్తుండగా, మానవ కేంద్రిత ఏఐ నిర్మాణానికి కావలసిన అనువైన పరిస్థితులను సృష్టించనుంది. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఇండియా అధ్యక్షుడు అనంత్ మహేశ్వరి మాట్లాడుతూ భారత దేశానికి రానున్న ఆవిష్కరణల అల అనేది సాంకేతికత కేంద్రిత కంపెనీల నుంచి ప్రారంభం కానున్నదని అన్నారు.

షట్ డౌన్ ముగిశాకే మాట్లాడతా

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ట్రంప్ ప్రసంగానికి నాన్సీ పెలోసీ మోకాలడ్డు
- ట్విట్టర్ లో స్పందించిన అమెరికా అధ్యక్షుడు
- అమెరికా-మెక్సికో సరిహద్దులో గోడ కోరుతున్న ట్రంప్



వాషింగ్టన్: అమెరికాలో రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య ఇంకా వివాదం కొనసాగుతూనే ఉంది. తాజాగా అమెరికాలో షట్ డౌన్ ముగిశాకే కాంగ్రెస్ ను ఉద్దేశించి స్టేట్ ఆఫ్ యూనియన్ ప్రసంగం చేస్తానని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా కాంగ్రెస్ లో ట్రంప్ ప్రసంగానికి ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ అవకాశం ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. షట్‌డౌన్ కొనసాగుతుండగా స్టేట్ ఆఫ్ ది యూనియన్ ప్రసంగం చేయమని నాన్సీ పెలోసీ తొలుత కోరారు. నేనూ అంగీకరించాను. కానీ అంతలోనే ఆమె మనసు మార్చుకున్నారు. ప్రసంగాన్ని మరో తేదీకి మార్చుకోవాలని సూచించారు అని ట్రంప్ ట్వీట్ చేశారు. అమెరికాలో షట్‌డౌన్ ముగిసిన తర్వాతే ప్రసంగిస్తానని స్పష్టం చేశారు. అలాగే తాను మరో వేదిక కోసం ప్రయత్నించడం లేదని చెప్పారు. చరిత్ర, సంప్రదాయం, హౌస్ ఛాంబర్ ప్రాధాన్యతతో ఎవ్వరూ పోటీ పడలేరని అన్నారు.

త్వరలో గొప్ప ప్రసంగం చేయడానికి ఎదురు చూస్తున్నానని తెలిపారు. అమెరికా-మెక్సికో సరిహద్దు గోడకు రూ. 40,621 కోట్లు(5.7 బిలియన్ డాలర్లు) ఇవ్వాలని ట్రంప్ కోరుతున్నారు. అయితే ఇందుకు డెమొక్రాట్లు ఒప్పుకోకపోవడంతో ట్రంప్ వ్యయ బిల్లులపై సంతకం పెట్టేందుకు నిరాకరించారు. దీంతో అమెరికా పాక్షిక షట్ డౌన్ లోకి జారిపోయింది. ఈ నిర్ణయం వల్ల 8,00,000 మంది వేతనాలు లేకుండా నెల రోజులుగా ఇంటికి పరిమితం అయ్యారు.

ఒలింపియాడ్‌లో నంబర్ వన్‌గా శ్రీచైతన్య



హైదరాబాద్: గత డిసెంబరులో డాక్టర్ ఎస్ రావు అవార్డ్స్ కౌన్సిల్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 31వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఫైనల్ ఎగ్జామినేషన్‌లో 9వ, 10 వ తరగతులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు రెండు ప్రకటించగా ఆ రెండింటినీ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే సాధించడారని శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. టాప్ 10లో 13 ర్యాంకులు అలాగే 20 లోపు 24 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులు సాధించారు. 9వ తరగతి నుంచి 40 ర్యాంకులు ప్రకటించగా వాటిలో 26 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే. 10వ తరగతి నుంచి 48 ర్యాంకులు విద్యార్థులకు ర్యాంకులు ప్రకటించగా వారిలో 31 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులు దక్కించుకున్నారు. విజయం దక్కించుకున్న విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ బీఎస్‌రావు తెలిపారు.

ఉబెర్ ఫ్లీట్‌యాప్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్ డిమాండ్ రైడ్ షేరింగ్ యాప్ ఉబెర్ తాజాగా ఉబెర్ ఫ్లీట్ యాప్‌ను ఆవిష్కరించింది. ఈ యాప్ ఎంతో సింపుల్‌గా సులభంగా అర్థంచేసుకునేలా ఉంటుందని ఉబెర్ తెలిపింది. దీని సాయంతో ఫ్లీట్ ఓనర్లు మరింత సులభంగా తమ వాహనాలను, డ్రైవర్లను పర్యవేక్షించగలుగుతారు. ఈ సందర్భంగా ఉబెర్ హెడ్ ఆఫ్ డ్రైవర్ ప్రొడక్ట్ డానియల్ డంకెర్ మాట్లాడుతూ ఉబెర్ యాప్ సాయంతో ఫ్లీట్ ఓనర్లు మరింతమంది డ్రైవర్లకు అందుబాటులోకి వచ్చి అధిక ప్రయోజనం పొందగలుగుతారు. తద్వారా తమ మార్కెట్‌ను విస్తరించుకోగలుగుతారు. దీనివలయ డ్రైవర్ పార్టనర్ వెహికిల్ ను రియల్ టైంలో పర్యవేక్షించవచ్చు. ఈ యాప్ ద్వారా 24 గంటల పాటు ఉబెర్ సాయాన్ని అందుకోవచ్చని సంస్థ తెలిపింది.

హారియర్‌ను ఆవిష్కరించిన టాటా మోటార్స్

హైదరాబాద్: టాటా మోటార్స్ తాజాగా ఎస్‌యూవీ ది హారియర్‌ను విష్కరించింది. అందరినీ ఎంతగానో ఆకట్టుకునేలా ఉండే హారియర్, మొదటి సారిగా కాన్సెప్ట్ హెచ్5ఎక్స్ గా టో ఎక్స్‌పో 2018లో ప్రదర్శితమైంది. హారియర్ భారతదేశంలో టాటా మోటార్స్ అధీకృత సేల్స్ అవుట్‌లెట్స్‌లో నేటి నుంచి రూ.12.69 లక్షల ప్రారంభ పరిచయ ధరకు లభ్యమవుతుంది. నిజంగానే ఒక అంతర్జాతీయ ఎస్‌యూవీ అయిన హారియర్ డిజైన్, ఉత్కృష్టతల పరిపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తోంది. ఈ ఎస్‌యూవీ ప్టిమల్ మాడ్యులర్ ఎఫిషియంట్ గ్లోబల్ అడ్వాన్స్‌డ్ (ఒమెగా) ఆర్కిటెక్చర్‌పై రూవుదిద్దుకుంది. వివిధ రకాల రహదారులపై ఇది తిరుగులేని డ్రైవింగ్ డైనమిక్స్‌ను అందిస్తుంది. టాటా మోటార్స్ యొక్క ఇంపాక్ట్ డిజైన్ 2.0 డిజైన్ లాంగ్వేజ్‌ను కలిగిన మొదటి వాహనం ఇది.



26, 27 తేదీలలో జీ సినీ అవార్డ్స్ ప్రసారం

హైదరాబాద్: తెలుగు నటీనటుల ప్రతిభకు పట్టం కట్టే విధంగా జీ తెలుగు వారికి అవార్డులను అందిస్తూ వస్తోంది. దీనిలో భాగంగా ఈనెల 6న నగరంలోని కోట్ల విజయ భాస్కరెడ్డి స్టేడియంలో జీ తెలుగు ఈ అవార్డుల ఫంక్షన్ ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమాన్ని జీ తెలుగు హెచ్‌డీ చానల్ ఈనెల 26, 27 తేదీలలో సాయంత్ర 6 గంటలకు ప్రసారం చేయనుంది. జీ తెలుగు అందించిన అవార్డులలో మహానటి ఉత్తమచిత్రంగా, ఉత్త డైరెక్టర్‌గా నాగ అశ్విన్(మహానటి), ఉత్తమ నటుడుగా రామ్‌చరణ్(రంగస్థలం), ఉత్తమ హీరోయిన్‌గా కీర్తిసురేష్ (మహానటి) పురస్కారాలు అందుకున్నారు.

అందుబాటులో కోమెడ్ కె, యూనిగేజ్ ఎగ్జామ్



హైదరాబాద్: ఇంజినీరింగ్ బిఇ / బి.టెక్ కోర్సులకు సంబంధించి కోమెడ్ కె యుగెట్, యూగేజ్ ఇ ఎంట్రన్స్ పరీక్ష 2019 మే 12న జరుగనుంది. కోమెడ్ కె, యూనిగేజ్ స్కోర్స్ 180 కిపైగా విద్యాసంస్థలు, 21 యూనివర్సిటీల ఆమోదం పొందడంతో అది జేఈఈ తరువాత భారతదేశంలో రెండో అతిపెద్ద మల్టీ యూనివర్సిటీ ప్రైవేటు ఇంజినీరింగ్ ఎగ్జామ్‌గా నిలిచింది. ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు / యూనివర్సిటీలను ఒకే పరీక్షలోకి ఏకీకృతం చేయాలన్ని సరళమైన ఆలోచనతో 4 ఏళ్ళ క్రితం ఇది ప్రారంభమై, అర మిలియన్‌కు పైగా విద్యార్థులు హాజరై ప్రఖ్యాత ఇంజినీరింగ్ కాలేజీల్లో వారు ప్రవేశాలు పొందేందుకు వీలు కల్పించింది. గత 4 ఏళ్ళలో 140 నగరాలు, 400 పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఎదిగింది.

నేడే రెండో విడత పంచాయతీ

• 3,342 పంచాయతీలకు ఎన్నికలు • గ్రామాలకు తరలిన పోలింగ్ సిబ్బంది • భారీ బందోబస్తు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం అయింది. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. రెండో విడత ఎన్నికలు జరిగే గ్రామాలకు పోలింగ్ సామాగ్రి, పోలింగ్ బాక్సులతో ఎన్నికల సిబ్బంది తరలివెళ్లారు. రాష్ట్రంలోని 3,342 సర్పంచి స్థానాలకు శుక్రవారం ఎన్నికలు జరుగనున్నాయి. 10,668 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. రెండో విడతలో మొత్తం 4,137 పంచాయతీలలో ఎన్నికల కోసం నోటిఫికేషన్లు వెలువడగా, వాటిలో 788 సర్పంచి స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మరో ఏడు సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. మిగతా 3,342 సర్పంచి స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరగనుంది. మద్యం, డబ్బుల పంపిణీ : రెండో విడత ఎన్నికల ప్రచార ఘట్టం బుధవారం సాయంత్రంతో ముగిసిన నేపథ్యంలో ప్రలోభాల పర్వం ఊపందుకుంది. గ్రామాల్లో మద్యం,డబ్బులు ఏరులై పారుతోంది. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా తొలి విడత పోలింగ్ ఈ నెల 21వ తేదీన ముగియగా, రెండో విడతకు 25న, మూడో విడతకు 30న ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో వినియోగించిన బ్యాలెట్ పెట్టెల్లోని బ్యాలెట్ పత్రాల లెక్కింపు పూర్తయిన నేపథ్యంలో వాటినే ఈ విడతలోనూ వినియోగిస్తున్నారు. మొదటి విడతలో పాల్గొన్న పోలింగ్ సిబ్బందే రెండో విడతలోనూ విధులు నిర్వహిస్తారు. మొదటి విడతలో తలెత్తిన లోపాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సంఘం అవి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టింది. నిబంధనల్లో మార్పులు చేసింది. ఈ కారణంగా రెండో విడతలో చెల్లని ఓట్ల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. అన్ని గ్రామాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



టెక్నాలజీ వాడకంలో ఎపి ముందంజ

• పాలనలో విప్లవాత్మక మార్పులు రావాలి • సంక్షోభాన్ని అధిగమించి ప్రగతిపథంలో పయనిస్తున్నాం • రామాయపట్నం పోర్టు అభివృద్ధికి రూ.3500 కోట్లు • ముందుకొచ్చిన జెఎస్‌డబ్ల్యు • మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఒప్పందం • 4వ పారిశ్రామిక విప్లవంతో మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు • దావోస్ ప్రపంచ ఆర్థికవేదికపై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వివరించిన లోకేష్



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక కేంద్రంగా సన్‌రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ మరో ప్రముఖ సంస్థ వస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతినిధి బందానికి నాయకత్వం వహిస్తున్న ఐటీశాఖా మంత్రి నారా లోకేష్ సమక్షంలో బుధవారం జెఎస్‌డబ్ల్యు, ఎపిఇడిబి మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మేరకు రామాయపట్నం పోర్టులో రెండు జెట్టీల అభివద్ధికి రూ.1000 కోట్లు, రామాయపట్నం పోర్టు నుండి స్లర్రి పైప్‌లైన్ ఏర్పాటుకు రూ. 2500 కోట్లు పెట్టుబడిని జెఎస్‌డబ్ల్యు సంస్థ పెట్టనుంది. జెఎస్‌డబ్ల్యు కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా 215 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. పరోక్షంగా వేలాది మంది ఉపాధి పొందనున్నారు. కాలక్రమంలో పోర్టు సమీపంలో స్టీల్ ఫ్యాక్టరీ, ఏపీలోనే ఎలక్ట్రిక్ కార్ల ఫ్యాక్టరీ, అపెరల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు సంస్థ సుముఖత వ్యక్తం చేసింది. ఒప్పందానికి ముందు జెఎస్‌డబ్ల్యు చైర్మన్ సాజన్ జిందాల్‌తో మంత్రి నారా లోకేష్, అధికారుల బందం భేటీ అయ్యింది. రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధి గురించి వివరించారు. ప్రపంచవ్యాప్తంగా స్టీల్, ఎనర్జీ, ఇన్‌ఫ్రా, సిమెంట్ వ్యాపారాలు నిర్వహిస్తున్నజెఎస్‌డబ్ల్యు సంస్థ కార్యకలాపాల విస్తరణకు ఆంధ్రప్రదేశ్ చాలా అనుకూలమైనదని లోకేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం త్వరితగతిన ఇస్తున్న అనుమతులు, కల్పిస్తున్న మౌలిక వసతులు, ఇస్తున్న రాయితీలు పరిశీలించామని, చాలా అనుకూలమైన వాతావరణం ఉందని జెఎస్‌డబ్ల్యు చైర్మన్ సాజన్ జిందాల్ ప్రభుత్వాన్ని ప్రశంసించారు.

పాలనలో విప్లవాత్మక మార్పులు రావాలి : వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్లో మేకింగ్ డిజిటల్ గవర్నెన్స్ వర్క్, ఇండియా 4.0, మేకింగ్ టెక్నాలజీ వర్క్ ఫర్ ఆల్ అంశాలపై జరిగిన చర్చా కార్యక్రమాలలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద ఎత్తున టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు దగ్గర నుండి వివిధ సేవల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరంలేకుండా తాము అమలుచేస్తున్న రియల్‌టైం గవర్నెన్స్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున టెక్నాలజీ వినియోగిస్తూ కనిపించని ప్రభుత్వం, కనిపించే పాలన తీసుకురావాలి అనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. పేపర్ లెస్ గవర్నెన్స్, ఈ క్యాబినెట్, ఈ ఆఫీస్, రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి ఇంటికి ఆర్‌ఎఫ్‌ఐడి కార్డ్ ఏర్పాటు చేసి చెత్త సేకరణ చేస్తున్నామని, ఈ పద్ధతిని రాష్ట్రమంతా విస్తరించనున్నామని చెప్పారు. డేటా అనలిటిక్స్,టెక్నాలజీ వినియోగం ద్వారా తక్కువ వర్షపాతం ఉన్నా, వ్యవసాయంలో వద్ధి సాధించామన్నారు. 4.0 పారిశ్రామిక విప్లవం వలన ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమేనని, ప్రతి పారిశ్రామిక విప్లవం వచ్చినప్పుడు ఉద్యోగాల సంఖ్య పెరుగుతూనే ఉందని వివరించారు. 4వ పారిశ్రామిక విప్లవం వలన మ్యానుఫ్యాక్చరింగ్ రంగం అభివద్ధి చెందుతుందని, మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు.

సంక్షోభాన్ని అధిగమించి ప్రగతిపథంలో పయనిస్తున్నాం : రాష్ట్ర విభజన తరువాత అనేక సమస్యలు ఎదుర్కొన్నామని, సంక్షోభాన్ని అధిగమించి అభివద్ధిపథంలో పయనిస్తున్నామని ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. టెక్నాలజిస్ ఫర్ టుమారో పై ఆంధ్రప్రదేశ్ లాంజ్‌లో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం తక్కువ ఉందన్నారు. 16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ప్రయాణం ప్రారంభించామని చెప్పారు. 15 శాతం వద్ధి సాధించాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. తక్కువ సమయంలో వద్ధి సాధించడానికి టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. అధునాతన టెక్నాలజీ వినియోగంలో ఆంధ్రప్రదేశ్ అందరి కంటే ముందు ఉందన్నారు. జననం నుంచి మరణం వరకూ ప్రభుత్వం అందించే సేవలన్నీ టెక్నాలజీ ద్వారా ప్రజలకు సులువుగా చేరేలా వ్యవస్థలు పనిచేస్తున్నాయని చెప్పారు. చంద్రన్న భీమా, రేషన్, యువనేస్తం ఇలా అన్ని సంక్షేమ కార్యక్రమాల అమలులో టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. బ్లాక్ చైన్, బిగ్ డేటా, ఫింటెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లాంటి అధునాతన టెక్నాలజీలు సమర్థంగా వాడుకుంటున్నామని చెప్పారు.

ప్రముఖులతో భేటీలు : ఇన్సూరెన్స్ సర్వీసెస్ అందిస్తున్న మార్ష్ అండ్ మెక్లీనన్ కంపెనీ చైర్మన్ అలెగ్జాండర్ ఎస్ మార్జర్స్కితో సమావేశమైన మంత్రి నారా లోకేష్ ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఇండియాలో వ్యాపారం విస్తరించాలనే ఆలోచనలో ఉన్నామని, ఇన్సూరెన్స్‌రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెట్టడానికి కొన్ని సడలింపులు అవసరమని అలెగ్జాండర్ అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అనంతరం పెగా సిస్టమ్స్ సిఈఓ అలన్ ట్రెఫ్లర్‌తో భేటీ అయిన మంత్రి నారా లోకేష్ ఏపీలో ఐటీరంగం అభివద్ధి తీసుకున్న చర్యలు, వివిధ ఐటీ పాలసీలు, కల్పిస్తున్న రాయితీల గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించగా పెగా సిస్టమ్స్ సిఈఓ అలన్ ట్రెఫ్లర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశాలలో మంత్రి నారా లోకేష్‌తోపాటు ఇంధనం, మౌలిక, పెట్టుబడుల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, ఏపీఈడిబి సీఈఓ జాస్తి కష్ణ కిషోర్, ఏపీఐఐసి ఎండీ అహ్మద్‌బాబు, సమాచారశాఖ బి.రామాంజనేయులు పాల్గొన్నారు



మొదటి పేజీ తరువాయి

బిసిలకు అండ

అణిచేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పేద చిన్నారుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని నేనే ప్రవేశ పెట్టానన్నారు. గర్భిణీలకు సీమంతాలు చేస్తున్నాం, ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.5లక్షలు ఇస్తామన్నారు. వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగే వరకు, ఆదాయం పెరిగే వరకు మేం అండగా ఉంటామన్నారు. చేతివత్తులే బీసీల ఆస్తి. చేతివత్తులే బిసిల వారసత్వ సంపద. ఆధునీకరణ వల్ల చేతివత్తులు దెబ్బతిన్నాయి. అందుకే ఆదరణ పథకం తెచ్చామన్నారు. ఆదరణ ద్వారా ఆధునిక పనిముట్లు ఇచ్చామన్నారు. అక్కసుతోనే వైఎస్ ఆదరణ పథకం రద్దు చేశారన్నారు. 2014లో టిడిపి గెలవగానే ఆదరణ 2 ప్రారంభించామన్నారు. 90 శాతం సబ్సిడీపై ఆధునిక పనిముట్లు ఇస్తున్నామన్నారు. కుల వత్తిదారులు ఎన్నో కష్టాలను ఎదుర్కొనేవారు, వారి కష్టాలను ఆదరణ-2 ద్వారా తీర్చామన్నారు. టిడిపి రాకముందు బిసిలు అనుభవించిన కష్టాలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి. భూములు లేక, రాబడి లేక బీసిలు పడ్డ బాధలు అన్నీఇన్నీ కావన్నారు. 11 ఫెడరేషన్లకు గతంలో గుర్తింపు కూడా ఉండేది, కానీ మేం వచ్చాక ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేశామన్నారు. ఎంబిసీలకు ప్రత్యేక కార్పోరేషన్ పెట్టింది టిడిపినే. రూ.100కోట్ల బడ్జెట్ ఎంబిసిలకు కేటాయించామన్నారు. చేతి వత్తులు, కుల వత్తుల వారికి ఆధునిక పనిముట్లు అందితే, వారి కష్టం తగ్గుతుంది, ఆదాయం పెరుగుతుందన్నారు. 36ఏళ్లుగా టిడిపికి బిసిలు జై కొట్టారు. కష్టాలలో, నష్టాలలో బిసిలు టిడిపి వెన్నంటే ఉన్నారన్నారు. అందుకే రాజమండ్రిలో 'జయహో బిసి' సదస్సు. బిసిల రుణం తీర్చుకునేందుకే నాలుగున్నరేళ్లలో రూ.40వేల కోట్ల నిధులు. ఆరు వందల రకాలకు పైగా ఆధునిక పనిముట్లను ప్రపంచవ్యాప్తంగా తీసుకువచ్చి బీసీలకు చేతివత్తులంటే అవన్నీ సేవలే. రజకులది ఒక సేవ అయితే నాయీ బ్రాహ్మణులది ఇంకో సేవ. శాలివాహనులది మరో సేవ. విశ్వబ్రాహ్మణులది ఇంకో సేవ. సమాజానికి నిజమైన సేవకులు బిసిలు. వారి సేవలకు తగిన గుర్తింపు, గౌరవం ఉండాలి. 175 నియోజకవర్గాల్లో ఒక్కో చోట 100 ఎకరాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అక్కడ తయారయ్యే వస్తువులకు మార్కెటింగ్, బ్రాండింగ్, ప్యాకింగ్ బాధ్యతను మేం తీసుకునే సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు.

నాసిరకం పనిముట్లు ఇచ్చినా, సకాలంలో ఇవ్వకున్నా చర్యలు తీసుకున్నామన్నారు. నూరు శాతం సంతప్తి వచ్చేలా ప్రయత్నించానన్నారు. ఇంకా మీకు ఆధునికమైన పనిముట్లు అందిస్తామన్నారు. స్థానిక మార్కెట్‌లో విక్రయించుకోవడంతో పాటు, అంతర్జాతీయ మార్కెట్‌కు మీ ఉత్పత్తులు అందేలా చేస్తామన్నారు. వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలనేది నా ఆశయమన్నారు. ప్రపంచంలో ఉన్న ఆధునిక పనిముట్లన్నీ తెప్పిస్తామన్నారు. మన చేతివత్తుల వారికి అందుబాటులో ఉంచుతామన్నారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి. కుటుంబ ఆదాయాలను పెంచుకోవాలన్నారు. అధికారం ఉందనే గర్వం, ఏమరుపాటు నాకు లేదన్నారు. ఎప్పుడూ మంచి పనులు చేయాలనే చూస్తుంటాను. నా జీవితం ఉన్నంతవరకు వెనుకబడిన వర్గాలకు నేను రుణపడి ఉంటానన్నారు.

వైసిపి 'అన్న పిలుపు'

చివర వైసీపీకి సబంధించిన ఈ మెయిల్, ఫోన్ నంబర్ ను కూడా లేఖలో పొందుపరిచారు. వైసీపీకి సంబంధించి పలు సూచనలు ఈ మెయిల్ కు చేరవెయ్యాలని కోరారు. అలాగే తటస్థులను త్వరలోనే వైఎస్ జగన్ కలిసే ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. అటు ఆయా నియోజకవర్గాల్లో తటస్థులను గుర్తించిన జగన్ ఆయా నియోజకవర్గ సమన్వయ కర్తలకు పలు సూచనలు చేశారు. తటస్థులను గుర్తించి వారి మద్దతు దక్కించుకోవడం తోపాటు వారి సూచనలు తీసుకోవడం వారిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులయ్యేలా చూడాలని కోరారు. తటస్థులు స్థానిక ఓటింగ్ ను ప్రభావితం చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో వారిని కలుపుకుపోవాలని జగన్ సూచించినట్లు తెలుస్తోంది. మొత్తానికి అన్న పిలుపు కార్యక్రమం కార్యక్రమం వైసీపీకి మరింత మేలు చేకూరుతోందని ఆ పార్టీ భావిస్తోంది.

మొదటి పేజీ తరువాయి

నేడు పూర్ణాహుతి




పర్యవేక్షించడం గమనార్హం. దేశం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నిర్వహిస్తున్న సహస్ర మహా చండీ యాగము నాలుగవ రోజు ఉదయం పూట కార్యక్రమాలు . ఉదయం యాగశాలలో సతీసమేతంగా ప్రవేశించిన ముఖ్యమంత్రి మొదట రాజశ్యామల మాత మంటపంలో పూజలు నిర్వహించారు. శ్రీ మహా కాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి , స్వరూ పిణిగా శ్రీ రాజశ్యామలాదేవిని సువర్ణ మంత్ర పుష్పాంజలితో సీఎం దంపతులు ప్రార్థించారు . సర్వ మంగళ మాంగల్యే ... శ్రీ రాజశ్యామలా దైవేయ నమస్తే ... అంటూ ఋత్వికులు వేదోక్తంగా ప్రార్థనలు చేశారు. రాజశ్యామల మంటపంలో సీఎం దంపతులకు వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం మహారుద్ర మంటపంలో జరిగిన పూజలో సీఎం పాల్గొన్నారు. మహారుద్ర సహిత రుద్ర ఏకాదశిని పఠన రుద్ర నమకం , రుద్రచమకం పఠించారు. పంచాక్షరి జపంలో భాగంగా శివశివ శంకర భూత పతే , శంకర శివ , శంభో మహాదేవ , హరహర మహాదేవ అనే ప్రార్థనలు యగశాలలో మారుమోగాయి. బ్రహ్మ స్వరూపిణి బగళాముఖి మంటపంలో సీఎం దంపతుల సమక్షంలో వేదపండితులు , ఋత్వికులు పూజలు చేశారు. గౌరీ నారాయణ నమస్తుతే , పీతాంబర దేవీ



నమస్తుతే , జయతే , విజయతే , జయ విమలే బగలే అంటూ దేవిని స్తుతించారు.శతమానం భవతే అంటూ పండితులు సీఎం దంపతులను దీవించారు . నవగ్రహ మంటపంలో ఆదిత్య హృదయం పఠనం , సూర్య నమస్కారాలు నిర్వహించారు. చండీమాత ప్రధాన యాగశాలలో రాజరాజేశ్వరి మాత ప్రార్థన చేశారు . భువనేశ్వరి , బ్రహ్మాండ కుటుంబినీ , శ్రీ గణనాధ పార్వతీ నందన , పాపవిమోచన అంటూ ప్రార్థనలు నిర్వహించారు . ఋత్వికులు 400 సార్లు చండీ సప్తశతి పారాయణము పఠించారు. వేదపండితులు యాగం వీక్షించడానికి వచ్చిన భక్తులకు సుభాషితాలు వినిపించారు. యాగ విశిష్టతను వివరించారు . మహాహారతి తో ఉదయం పూట కార్యక్రమాలు ముగిశాయి.జనవరి 25వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం పూర్ణాహుతితో యాగం పరిసమాప్తం అవుతుంది.

రైల్వేలో 4 లక్షల ఉద్యోగాలు
అగ్ర పేదలకు 10 శాతం



చేసుకున్నారు. రానున్న రెండు సంవత్సరాలలో నాలుగు లక్షల రైల్వే ఉద్యోగాలు కల్పిసామన్న రైల్వే శాఖ మంత్రి పియూష్ గోయల్ ప్రకటనపై మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత చిదంబరం స్పందించారు. ఇది ఒక నెరవేరని హామీగా ఆయన అభివర్ణించారు. ఉద్యోగాలను కల్పించడంలో విఫలమైన రైల్వే శాఖ హఠాత్తుగా నిద్ర లేచిందని విమర్శించారు. 'గత ఐదు సంవత్సరాలుగా రైల్వేలో దాదాపు 2,82,976 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు అకస్మాత్తుగా ఈ మూడు నెలల్లోనే ఆ ఖాళీలను భర్తీ చేస్తామని ఇప్పుడు మోడీ సర్కారు ప్రకటిస్తున్నది' అని ఎద్దేవా చేశారు. ఇది మరో జుమ్లా అని ట్వీట్ చేశారు. 'అనేక ప్రభుత్వ విభాగాల్లో ఇదే ధోరణి ఉంది. ఒక వైపు ఖాళీగా ఉన్న పోస్టులు, మరొక వైపు నిరుద్యోగ యువత' అని ఆయన ట్వీట్ చేశారు. కాగా, 2020 నాటికి రైల్వేలో నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, రానున్న రెండు సంవత్సరాలలో ప్రస్తుతం ఖాళీ ఉన్న పోస్టుల భర్తీ చేస్తామని రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఈసీపై కాంగ్రెస్ కన్నెర్ర



ఈసీ పట్టించుకోలేదని విమర్శించారు. 10వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన నియోజకవర్గాలలో వీవీ ప్యాట్‌లను లెక్కించాలని కోరినా పట్టించుకోలేదన్నారు. రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లలో వీవీప్యాట్లను లెక్కించిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా నుంచి ప్రచారంలో అధికారపార్టీ అక్రమాలకు పాల్పడతున్నదని నెత్తి, నోరు మొత్తుకున్నా రాష్ట్ర ఎన్నికల సంఘం పట్టించుకోలేదన్నారు. ఓట్ల సవరణ చేయకుండా ఈసీ ఎన్నికలకు వెళ్లిందని ఉత్తమ్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించడంలో ఈసీ పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణలో రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బ్యాలట్‌తో ఎన్నికలు జరపాలని, పది వేలలోపు మెజార్టీతో గెలిచిన చోట వీవీప్యాడ్‌లు లెక్కించాలని ఉత్తమ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు

ఈవీఎంల ఫలితాలపై అనుమానాలు: ఎల్.రమణ

ఈవీఎంల ఫలితాలపై అనుమానాలు ఎక్కువయ్యాయని తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియను ఈసీ అపహాస్యం చేసిందని ఆరోపించారు. 2009లో కేసీఆర్ ఈవీఎంలను అనుమానించారని గుర్తుచేశారు. ఉపగ్రహాలనే మానిటరింగ్ చేస్తున్నప్పుడు... ఈవీఎంలు ఓ లెక్కా అని కేసీఆర్ అన్నారని తెలిపారు. కేసీఆర్.. ట్యాంపరింగ్, ట్యాపింగ్, ట్రాకింగ్‌లను నమ్ముకున్నారని విమర్శించారు.

ఓట్ల గల్లంతు క్షమించరాని నేరం : చాడ

ఓట్ల గల్లంతు క్షమించరాని తప్పిదమని సీపీఐ నేత చాడ వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఓట్ల గల్లంతుకు కారణమైనవారిపై చర్యలు తీసుకోలేదన్నారు. ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్ ఎందుకు చోద్యం చూస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రజత్‌కుమార్ ప్రభుత్వానికి చెంచాగిరి చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కావాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. ఈవీఎం లపై అనుమానాలు ఉన్నాయి. మోడీ, కేసీఆర్ ఇద్దరు ఫాసిస్ట్ పాలన సాగిస్తున్నారని చాడా ధ్వజమెత్తారు. ఈవీఎంల ట్యాపరింగ్ పై దేశ వ్యాప్త ఉద్యమం చేపట్టాలని కోరారు. రానున్న ఎన్నికలు అన్ని బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరపాలని చాడా డిమాండ్ చేశారు.

ఈసీతో టీఆర్ఎస్ కుమ్మక్కైంది: డీకే అరుణ : ఎన్నికల నిర్వహణలో ఈసీ పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డీకే అరుణ ఆరోపించారు. ఎన్నికల కమిషన్‌తో టీఆర్ఎస్ కుమ్మక్కైందని విమర్శించారు. ఓట్ల గల్లంతుపై ప్రతిపక్షాలు మొత్తుకున్నా ఈసీ పట్టించుకోలేదని... ఎన్నికలు జరిగాక రజత్ కుమార్ క్షపణలు చెప్పారని ఆమె అన్నారు. ఎన్నికల్లో కూడా పోలింగ్‌కు కౌంటింగ్‌కు మధ్య ఓట్ల తేడా వచ్చిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా పేపర్ బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహించాలని డీకే అరుణ డిమాండ్ చేశారు.ఎన్నికల కంటే 6 నెలల ముందు ముందస్తు ఎన్నికల తేదీలు,ఎవరు గెలుస్తారు ఎవరు ఒడిపోతారో ఎలా చెప్పారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఎన్నికల తరువాత ఎలక్షన్ కమిషన్ అధికారులను కేసీఆర్ వెళ్లి కలిసి వచ్చారు కారణం చెప్పాలన్నారు. ఓట్ల తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నాయి అని చెప్పిన వినకుండా ఎన్నికలు నిర్వహించారని ఆరోపించారు. ఎన్నికల తరువాత 22 లక్షల ఓట్లు లేవని నన్ను క్షమించండి అని ఎన్నికల అధికారి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయి. లను పక్కకు పెట్టి పేపర్ బ్యాలెట్ తో ఎన్నికలు జరపాలి.

రజిత్‌కుమార్‌పై విచారణ చేయాలి: కోదండరాం : ఓట్ల నమోదు కార్యక్రమం సరిగా జరగలేదని స్పష్టమవుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధానాధికారి రజిత్‌కుమార్‌పై విచారణ చేసి, ఆయనపై చర్యలు తీసుకోవాలని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం డిమాండ్ చేశారు. అందుకే రజత్ కుమార్ తొలగించిన ఓట్ల విషయంలో ఓటర్ లకు క్షమాపణ చెప్పాడని ధ్వజమెత్తారు. తొలగించిన ఓటర్ ల విషయంలో ఇప్పటికి క్లారిటీ రాలేదని మండిపడ్డారు. అర్హులు అయిన వారికి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. 31



నియోజకవర్గాలలో పోలైన ఓట్ల కు కౌంటింగ్ ఓట్లకు చాలా తేడా ఉందని, ఇందుకుగల కారణాలుపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ సంబంధించిన వీవీప్యాట్‌లలో స్లిప్పులు లేవన్నారు.

ఈవీఎంల మీద నమ్మకం లేకనే సుప్రీంకోర్టు లో పిటిషన్ వేస్తే ప్యాట్ వచ్చాయని గుర్తుచేశారు. అభ్యర్థి కి అనుమానం ఉంది అంటే ఎలక్షన్ కమిషన్ ప్యాట్ లు లెక్కించాలి కానీ ఎలక్షన్ కమిషన్ మాత్రం ప్యాట్ లను లెక్కించలేదని, ఇది దుర్మార్గచర్యగా అయన అభివర్ణించారు. మొత్తంమ్మీద రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్ కుమార్ వ్యవహార శైలిపై ప్రజలకు అనుమానం ఉందని, విచారణ చేపట్టాలని కోరారు. ఎన్నికల కమిషన్‌లో జరిగిన అవకతవకలను ప్రజలకు తెలియ చేసేలా ఉద్యమం చేయాలని సూచించారు.

పట్టించుకోని ఈసీః రావుల : ఓట్ల గల్లంతుపై పై ఈసీ కి ఆధారాలు ఇచ్చినా పట్టించుకోలేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. కనీసం మా ఫిర్యాదుపై ఈసీ ఏకనాల్జ్ మెంట్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. అధికార టీఆర్ఎస్‌పార్టీ యధేచ్ఛగా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నదని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. పోలింగ్ తర్వాత పొరపాటు జరిగిందని రజత్ కుమార్ క్షమాపణలతో చేతులు దులుపుకోవడం ఆస్యాస్పదంగా ఎందరి ఏద్దేవా చేశారు.

హంగ్ ఖాయం

పెరుగుతుందట. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏకి 166, ఇతరులకు 140 సీట్లు వచ్చే అవకాశం ఉందని తేలింది. ఓట్ల విషయానికి వస్తే ఎన్డీఏ 35 శాతం, యూపీఏ 33 శాతం ఓట్లను పొందుతాయట. మొత్తంగా ఇప్పటికప్పుడు ఇండియాలో ఎన్నికలు జరిగితే హంగ్ ఏర్పడక తప్పదని సర్వే స్పష్టం చేసింది.

లోక్‌సభ ఎన్నికల్లో కీలకం కానున్న ఉత్తర ప్రదేశ్‌పై పట్టు సాధించాలన్న భారతీయ జనతా పార్టీ కోరిక నెరవేరేలా కనిపించడం లేదు. ఉత్తర ప్రదేశ్‌లో మెజారిటీ సీట్లను గెలుచుకోవడం ద్వారా మళ్లీ అధికారంలోకి రావాలన్న బీజేపీ ఆశలకు గండి పడే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని 'ఇండియా టుడే- కార్వీ' సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. 'ఇండియా టుడే- కార్వీ' నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్' సర్వే కోసం దాదాపు 2400 నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మిత్రం పక్షం అప్నా దళ్‌తో కలసి బీజేపీ 18 సీట్లకే పరిమితం అవుతుందని సర్వే తేల్చింది. ఎస్పీ- బీఎస్పీ- ఆర్ఎల్‌డీ కూటమి 58 సీట్లను గెలుచుకుంటుందని పేర్కొంది. కాంగ్రెస్‌కు నాలుగు సీట్ల వరకు వస్తాయని తెలిపింది. గత ఎన్నికల్లో 71 స్థానాల్లో విజయ దుందుభి మోగించిన బీజేపీ ఈసారి 16 స్థానాలకు పరిమితం అవుతుందని సర్వే నివేదిక సూచించింది. గత ఎన్నికల్లో ఐదు స్థానాలు మాత్రమే గెలుచుకున్న ఎస్పీ, ఒక్క స్థానంలోనూ విజయం సాధించని బీఎస్పీ ప్రభ ఈసారి వెలిగిపోతుందని, రెండూ కలిపి 58 స్థానాలను కైవసం చేసుకుంటాయని సర్వేలో వెల్లడైంది. గత ఎన్నికల్లో రెండు స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ ఈసారి మరి రెండు సీట్లను ఎక్కువగా గెలుచుకుంటుందని తేలింది. సర్వేలో వెల్లడైన మరో ఆసక్తికర విషయం ఏమిటంటే ఎస్పీ- బీఎస్పీ కూటమిలో కాంగ్రెస్ కూడా ఉండి ఉంటే బీజేపీ పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని. ఆ పార్టీ ఐదు స్థానాలకే పరిమితమయ్యేదని సర్వే సూచించింది. వోట్ల శాతం విషయానికి వస్తే ఎస్పీ- బీఎస్పీ- ఆర్ఎల్డీ పక్షానికి 46 శాతం, బీజేపీ- అప్నా దళ్ కూటమికి 36 శాతం, కాంగ్రెస్‌కు 12 శాతం వోట్లు పడతాయని సర్వేసూచించింది.

సీఎంను కలిసిన గెజిటెడ్ అధికారుల సంఘం, ఏపీఎన్జీవో నేతలు



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గజిటెడ్ అధికారుల సంఘం, ఏపీఎన్జీవో నేతలు కలిసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇటీవల డీఏ ప్రకటించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 11వ పీఆర్సీ నివేదిక ఇంకా రానందున ప్రస్తుతానికి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి ఇవ్వాలని, ఎలక్షన్ కోడ్ వచ్చేలోపు ఐఆర్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు అంతా తమ వెంటే ఉన్నారని చెప్పారు. గతంలో 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చినందుకు ప్రభుత్వ ఉద్యోగులు కతజ్ఞత కలిగిఉన్నామన్నారు. ఢిల్లీ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన విధానం తరహాలోనే రాష్ట్రంలోనూ సీపీఎస్ రద్దు చేయాలి, షేర్ మార్కెట్లో ఉద్యోగుల కష్టార్జితాన్ని పెట్టడంతో ఎంతో నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేసే వారికి సైతం పీఆర్సీ అమలు చేయాలి, ఇక్కడ 4 వేల మంది ఉద్యోగులే ఉండటంతో సానుకూలంగా పరిశీలించాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను దశలవారీగా క్రమబద్ధీకరిస్తామని మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీఎంను కోరగా మధ్యంతర భతిపై రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సానుకూలంగా లేకపోవడంతో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. దీనిని ప్రభుత్వ ఉద్యోగులు అర్థం చేసుకోవాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగాలను క్రమబద్ధీకరించేందుకు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఆటకంగా ఉన్నాయి. దానిపై అప్పీలుకు వెళ్లాల్సి ఉందన్నారు. నాలుగున్నరేళ్లుగా ఉద్యోగులు ప్రభుత్వానికి అందించిన సహకారం మరువలేనిదన్నారు. దేశంలో అన్ని రంగాల్లో ముందునిలిచామంటే దానికి కారణం ఉద్యోగులు అంతా సమిష్టిగా ప్రభుత్వానికి అండగా నిలవడం వల్లే సాధ్యమైందన్నారు. హైదరాబాద్‌ను వదిలి కట్టుబట్టలతో మీరంతా అమరావతికి వచ్చారన్నారు. మన భవిష్యత్ కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం నవ్యాంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని మీరంతా ఉద్యమించారన్నారు. కేంద్రంలో మనకు అనుకూలమైన ప్రభుత్వం ఉంటే ఈ కష్టాలు ఉండేవి కావన్నారు. ఇప్పటివరకు కేంద్రం నుంచి రూ.75 వేల కోట్లు రావాల్సి ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ తన విధానాలతో భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారన్నారు. .

పేదల జీవితాల్లో చంద్రన్న వెలుగులు

● బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్ద పీట ● చంద్రన్న సారథ్యంలో దర్శి నియోజవర్గం ప్రగతి పథం ● రూ 3 వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ● రూ 18 కోట్లతో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు ●దళితవాడల్లో అభివృద్ధి పనులు, పార్కులకు మహర్దశ, ఎత్తిపోతల పథకాలకు అధిక ప్రాధాన్యం● ఆటో, ట్రాక్టర్లకు జీవితకాలపు ట్యాక్స్‌ను రద్దు చేసిన టిడిపి ప్రభుత్వం ● కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట ●చంద్రబాబు చిత్ర పటానికి కార్మికులు పాలాభిషేకం ● ఆటో కార్మికుల అభినందన ర్యాలీలో రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు

దర్శి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో బడుగు బాలహీన వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. గురువారం దర్శి గ్రామంలోని గడియారము సెంటర్ వద్ద ఆటో, ట్రాక్టర్లులకు ప్రభుత్వం జీవితకాలపుట్యాక్స్‌ను రద్దు చేసినందుకు ఆటో, ట్రాక్టర్లు యజమానులు రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు సమక్షంలో ముఖ్యమంత్రి నారచంద్రబాబు నాయుడు చ్రి పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో, ట్రాక్టర్లు యజమానులకు ఆదుకోవాలని ప్రభుత్వం లైఫ్ టాక్స్‌ను రద్దు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. దర్శిలో జీం2 విధానంలో వెయ్యి గహాలను నిర్మించడానికి చర్యలు తీసుకున్నామన్నారు.



దర్శిలో ఆటో వర్కర్స్‌కు గహాలను నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. దర్శి నియోజకవర్గ పరిధిలో 3 వేల కోట్ల రూపాయలతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు. దర్శిలో 18 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. 2 కోట్ల రూపాయలతో పల్లె వనము పార్క్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కురిచేడులో 30 కోట్ల రూపాయలతో సోషవెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలిక పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. దొనకొండలో మెగా ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ముండ్లమూరు మండలంలో 150 కోట్ల రూపాయలతో సాగునీటి ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దర్శిలో గత 20 సంవత్సరాల కాలంలో ఎన్నడూ జరగని అభివ ద్ధి ని నాలుగున్నర సంవత్సరాలల్లో చేసి చూపామన్నారు. దర్శి నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ల క్రింది 18 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. దర్శిలో మినీ స్టేడియం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దర్శి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. చంద్రన్న బాట పథకము క్రింద అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్డులు నిర్మించామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలకు ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. అనంతరం దర్శి పట్టణంలో 2 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నపల్లె వనము పార్కును మంత్రి పరిశీలించారు. పార్కులో బోటింగ్, జిమ్ సౌకర్యాలు కల్పించడానికి అవసరమైన 60లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేస్తామనిఆయన అన్నారు.

ఫిబ్రవరి 6వ తేదిన పార్క్ ప్రారంభించడానికి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారవుశెట్టి పాపారావు, దర్శి ఎంపీపీ వూసల సంజీవయ్య, కనీస వేతనాలు అమలు బోర్డ్ డైరెక్టర్ శోభారాణి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సూరే చిన్న సుబ్బారావు, దర్శి జడ్పీటీసీ స్టీవెన్ ,దర్శి మాజీ సర్పంచ్ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.




మడకశిరలో ప్రవేశించిన కృష్ణా జలాలు



అమరావతి, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అకుంఠిత దీక్ష, కృషి ఫలితంగా కృష్ణా నదీ జలాలు హంద్రీనీవా ద్వారా మడకశిర లో బుధవారం ప్రవేశించాయని ఎమ్మెల్సీ జి.తిప్పేస్వామి తెలిపారు. శ్రీశైలం నుండి 600 కి.మీ ప్రయాణించి కృష్ణా జలాలు మడకశిర చేరా యన్నారు. ఫిబ్రవరిలో మడకశిరలో జలసిరికి హారతి కార్యక్రమం నిర్వ హిస్తామన్నారు. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గ ప్రజల తరవున ఉండవల్లి ప్రజావేదికలో ముఖ్యమంత్రికి వుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.

క్రైస్తవుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది



నెల్లూరు, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం క్రైస్తవుల అభివద్ధికి, సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందని రాష్ట్ర వురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు గోమతినగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం బిషప్ పాస్టర్లతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నెల్లూరు నగరంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దష్టికి వచ్చాయని వాటన్నిటినీ పరిష్కరించేందుకు తన శక్తివంచన లేకుండా పని చేస్తానని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ సమావేశంలో క్రైస్తవ మత పెద్దలు అల్లివురంలోని క్రైస్తవ స్మశాన వాటిక ప్రహరీ నిర్మించాలని, స్వర్ణాల చెరువు వద్ద లేదా పెన్నానదిలో బాప్తీస్మం గాద్ద చాలని, నెల్లూరు నగరంలో క్రైస్తవ భవన్ ఏర్పాటు చేయాలని, పాస్టర్లకు నెలవారీ గౌరవ వేతనం ఇవ్వాలని, నగరంలో సెయింట్ మదర్ తెరిసా వారి విగ్రహం ఏర్పాటు చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో చట్టం చేసి పంపాలని క్రైస్తవ పెద్దలు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తులు పరిశీలించిన మంత్రి చట్టం పరిధిలో చేయాల్సిన పనులను తాను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రితో చర్చించి తగిన న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు. తన పరిధిలో రాష్ట్ర మంత్రిగా చేయగలిగిన పనులను వెంటనే చేస్తానని చెప్పారు. క్రైస్తవ పెద్దల విజ్ఞప్తి మేరకు నలుగురు వ్యాధిగ్రస్తులకు నారాయణ సంస్థ నుంచి సొంత నిధులు సహాయం చేస్తానని ప్రకటించారు. క్రైస్తవ పెద్దలు మంత్రిని ప్రార్థనలు చేసి దీవించి సత్కరించారు.

70వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వసన్నద్ధం

● రాష్ట్ర ప్రభుత్వం ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి ● ఈ ఏడాది వేడుకలలో 15 శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన

విజయవాడ, సూర్య బ్యూరో : నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత వరుసగా 5వ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి గణతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందులో భాగంగా గురువారం పూర్తిస్థాయిలో రిహార్సల్ పెరేడ్గను నిర్వహించారు. జనవరి 26 శనివారం ఉదయం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న 70వ గణతంత్యదినోత్సవ వేడుకలకు పేరెడ్‌లో పాల్గొనే బృందాలును సిద్దంగా వుంచుతారు. తొలుత పెరేడ్ కమాండర్ పెరేడ్‌ని లీడ్ చేయటానికి టేకోవర్ చేసుకుంటారు. అనంతరం డి.జి.పి ఆర్పీ ఠాకూర్ గౌరవ వందనం స్వీకరిస్తారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర వునీత స్టేడియంకు చేరుకుంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర వునీత, డిజిపి ఆర్పీ ఠాకూర్‌లు స్వాగతం పలుకుతారు. తదుపరి రాష్ట్ర






గవర్నరు ఇ.ఎస్.ఎల్.నరసింహన్‌కు ముఖ్యమంత్రి స్వాగతం పలుకుతారు. తదనంతరం ఇతర అధికారులను గవర్నర్‌కు ముఖ్యమంత్రికి పరిచయం చేస్తారు. అనంతరం గవర్నర్ గౌరవ వందనం స్వీకరించే వేదికకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటరాగా అక్కడకి చేరుకుంటారు. పతాకావిష్కరణ కార్యక్రమములో పాల్గొన్న తర్వాత గవర్నరు వారికి రాష్ట్ర ప్రభుత్వం తరవున రాష్ట్రీయ సెల్యూట్ అందజేసిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. గవర్నరు పేరెడ్‌ను పరిశీలిస్తారు. ఆయా విభాగాలు అందించే కవాతు ప్రదర్శనను తిలకించి, వారి నుంచి గౌరవవందనం స్వీకరించడం జరుగుతుంది. 4వ బెటాలియన్ కమాండర్ ఆర్.ఐ అజయ్‌కుమార్, ఫస్ట్ కమాండెంట్ గాను, 6వ బెటాలియన్ కమాండెంట్ పి.వి హనుమంతు రెండవ కమాండెంట్ గాను వ్యవహరిస్తారు. కవాతు ప్రదర్శనలో భాగంగా ఇండియన్ ఆర్మీకి సుబేదార్ ముత్తుపాండ్యన్, సిఆర్‌పిఎఫ్ కమాండెంట్‌గా అమిత్‌కుమార్ అంతర్ రాష్ట్ర విభాగంలో ఒడిస్సా బృందం ఇన్స్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఏపి స్పెషల్ పోలీస్ ఆర్ఐ డి.మధుసూధన్, ఏపి ప్రోహిబిషన్ ఎక్సైజ్ కంటిన్‌జెంట్ కమాండెంట్‌గా ఎస్ఐ కృష్ణ ధనరాజ్, ఎన్‌సిసి బాయ్స్ అండర్ ఆఫీసర్‌గా కె.సురేంద్ర, ఎన్‌సిసి గర్ల్స్ సినీయర్ అండర్ ఆఫీసర్‌గా పి.భాగ్యశ్రీ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కమాండెంట్‌గా యు.కృష్ణవేణి, ఏపి సోషల్ వెల్ఫేర్ విభాగంలో గంగూలీ చందు, యూత్ రెడ్‌క్రాస్ తరవున వై.మురళీకృష్ణలు గవర్నర్‌కు గౌరవ వందనం అందజేస్తారు. ఇండియన్ ఆర్మీ బ్యాండ్ల విభాగానికి అజిత్ కుమార్ గోగైయ్, ఏపి పోలీస్ బ్యాండ్ విభాగానికి పి.సుబ్రహ్మణ్యం, సోషల్ వెల్ఫేర్ బ్యాండ్ల మాస్టర్ బ్యాక్ పైప్ బ్యాండ్ బావుజీ నాయకత్వం వహిస్తూ బృంద సభ్యులతో కలసి గవర్నర్‌కు గౌరవ వందనాన్ని అందజేస్తారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ రాష్ట్ర ప్రజలనుద్దేశించి తన సందేశాన్ని అందిస్తారు. ఉత్తమ కవాతు ప్రదర్శించిన వారికి బహుమతులను, ట్రోఫీలను అందిస్తారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉత్తమ శకటాలకు బహుమతులు అందిస్తారు. గౌరవ గవర్నర్ ఈ.ఎస్.ఎల్ నరసింహన్‌కు రాష్ట్రీయ సెల్యూట్ వీడ్కోలుతో పాటు జాతీయ గీతాన్ని ఆలపిస్తారు.

రాష్ట్ర అభివృద్ధి సూచికగా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన: 70వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిబింబంగా వివిధ శాఖలు రూపొందించిన ప్రగతి వాహనాల ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరుగుతోంది. అందులో భాగంగా ఈ ఏడాది వేడుకలలో 15 శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన ఉండడం జరుగుతోంది. వ్యవసాయ, సిఆర్‌డిఏ, విద్య, ఆటవి, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల, ఆరోగ్యం వైద్య కుటుంబ సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, సెర్ప్, పర్యాటక , జలవనరులు, స్త్రీ, శిశు సంక్షేమం, ఉద్యానవన, సాంఘిక సంక్షేమం శాఖలతో పాటు ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పై శకటాల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతోంది.



సచివాలయంలో నేడు జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ



వెలగపూడి, సూర్య బ్యూరో : 9వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ శుక్రవారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సచివాలయ సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్)కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు 2011 నుం చి ప్రతి ఏటా జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా నో ఓటర్ టూ బీ బిహైండ్ల అనే థీమ్ తో జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ఉన్న గ్రీవెన్స్ హాల్ శుక్రవారం ఉదయం 10.50 నిమిషాలకు జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించనున్నట్లు సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్)కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధారణ పరిపాలన శాఖ అధికారులు, ఉద్యోగులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన స్పష్టం చేశారు.

విశాఖ నౌకా పర్యాటకంలో కొత్త అధ్యాయం




విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : దేశంలో విహార నౌకాయానం వద్ధికి ఉన్న అడ్డంకులను కేంద్రం ఒక్కొక్కట ిగా పరిష్కరిస్తోందని, దీని వల్ల గత నాలుగేళ్లలో పర్యాటక నౌకల రాక పెరుగు తుందని నౌకాయాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి గోపాలకష్ణ వెల్లడించారు. దశాబ్దంన్నర క్రితం విహార నౌకా యానికి బీజం పడిందని, దీనికి అనుగుణంగా ముంబై పోర్టులో సదుపాయాలు వ ద్ధి చెందాయన్నారు. కొచ్చిన్, చెన్నై, గోవా వంటి పోర్టుల్లో కస్టమ్స్ సహా ఇతర ఛార్జీల విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. తొలి విహార నౌక సిల్వర్ డిస్కవరర్ విశాఖ వచ్చిన సందర్భంగా ఆ నౌకను గోపాలకష్ణ విశాఖపోర్టు ఛైర్మన్ ఎంటీ కష్ణ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ విహార నౌకలో వందమందికి పైగా విదేశీ పర్యాటకులు విశాఖ వచ్చారు. పోర్టులో ఈతరహా క్రూయిజ్‌ల రాక కోసం ప్రత్యేకంగా జట్టి నిర్మాణానికి కేంద్రం అనుమతి మంజూరు చేసినట్టు వెల్లడించారు. విశాఖకు ఈక్రూయిజ్ రాకతో నౌకాపర్యాటకంలో కొత్త అధ్యాయం మొదలైందని పోర్టు ఛైర్మన్ కష్ణబాబు వివ రించారు. ఈయేడాది మరో రెండు క్రూయిజ్‌లు విశాఖకు రానున్నాయన్నారు. కొత్త జెట్టి నిర్మాణానికి డిజైన్లు ఖరారు దశలో ఉన్నాయన్నారు.

బిసి ఉద్యోగుల వేదింపులు, అక్రమ బదలీలపై సీఎంకు లేఖ


జాతీయ బి.సి సంక్షేమ సంఘం, జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు బి.సి ఉద్యోగులను వేదింవులు, అక్రమ బదిలీల బెదిరింవులకు గురి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం, జాతీయ అధ్యక్షులు ఆర్.కష్ణయ్య గురువారం వినతిప్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఖ్యా బలం ఉన్న సంఘంకు గుర్తింవు ఇవ్వడంలేదని, సంఘాన్ని చీలుస్తున్నారన్నారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం గత 45 సం. రాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో బి.సిల సమస్యల పై పలు విధాలుగా ప్రజాస్వామ్య పద్దతిలో పోరాడుతూ, న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తున్నామన్నారు. మెజారిటీ ఉద్యోగుల సంఘానికి గుర్తింవు ఇవ్వాలని ఎపి ట్రాన్స్‌కో, ఎపి జెన్కో, ఎపిఎస్‌పిటిసిఎల్, ఎపిఇపిడిసిఎల్ మేనేజ్‌మెంట్‌కు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన న్యాయం చేయలేదన్నారు. మంత్రి ఆదేశాల ప్రకారం గుర్తింవు ఇస్తున్నామని అధికారులు చెబుతు తప్పించుకుంటు న్నారన్నారు. ఈ సంవత్సరం 90 శాతం ఉద్యోగుల



మద్దతుగల వీరభద్రయ్య, గణేష్ సంఘానికి ఇవ్వకుండా 10 శాతం మద్దతుగల శ్రీనివాస్‌రావు సంఘానికి గుర్తింవు ఇచ్చారన్నారు. విద్యుత్ శాఖలో నాలుగు కంపెనీలు ఎపి ట్రాన్స్‌కో, ఎపి జెన్కో, ఎపిఎస్‌పిటిసిఎల్, ఎపిఇపిడిసిఎల్‌లో ఉన్న నాలుగు సంఘాలలో రెండు సంఘాలకు వారికీ అనుకూలమైన గ్రూప్‌కు గుర్తింవు ఇచ్చి మెజారిటి గ్రూప్‌కు ఇవ్వడం లేదన్నారు. మిగతా రెండు సంఘాలకు ఇవ్వడం లేదు. బి.సి ఉద్యోగులను వేదిస్తున్నారన్నారు. ఇలా అన్యాయం చేయడమే కాకుండా మెజారిటీ ఉద్యోగుల సంఘానికి చెందిన ఉద్యోగులను అక్రమంగా బదిలీలు చేస్తూ మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. విద్యుత్ శాఖలో బి.సి ఉద్యోగులు భయం, భయంగా జీవిస్తున్నారు. వీరికి న్యాయం చేయడానికి మీరు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మంత్రిని 01.08.2018న సెక్రెటేరియట్లో విద్యుత్ బిసి సంఘం నాయకులు కలిసి సమస్యను విన్నవించినా, వారి యొక్క అభ్యర్థనను ప్రక్కనపెట్టి తన రాజకీయ అవసరాల కోసం, తన సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని సభ్యుల ఆమోదంతో సంబంధం లేకుండా అసోసియేషన్‌కు ప్రెసిడెంట్‌గా చేయాలనీ పక్షపాత వైఖరితో తనకున్న అధికార, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి మద్దతు ఇస్తున్నారన్నారు. మెజారిటీ సభ్యులు ఎన్నుకున్న ఆఫీస్ బేరర్లను, సంఘ సభ్యులను వేదిస్తున్నారన్నారన్నారు. ఎంతోమంది సంఘం సభ్యులు భయభ్రాంతులకు, మానసిక సంఘర్షణలకు గురి అవుచున్నారన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ నియామకాలలో రిజర్వేషన్లు పాటించకుండా నియమాలను ఉల్లంగించి బి.సి సామాజిక వర్గం చెందిన వారిని ఉద్యోగంలోకి రానియ్యకుండా పలు విధాలుగా వేదనకు గురిచేస్తున్నారన్నారు. మీరు జోక్యం చేసుకొని విద్యుత్ శాఖ ఉన్నత అధికారుల వేధింవుల నుంచి విద్యుత్ బి.సి ఆఫీసు బెరార్లను, విద్యుత్ శాఖ ఉద్యోగుల సంఘంను, బి.సి ఉద్యోగులను కాపాడవలసిందిగా కోరుచున్నామన్నారు. మెజారిటి సభ్యుల ఆమోదం పొందిన సంఘానికి గుర్తింవు ఇచ్చి అన్ని యునియన్స్, అసోసియేషన్ మాదిరిగా ప్రివిలేజేషన్‌ను ఇదివరకులాగా ఇచ్చే విధంగా తగు ఆదేశాలు సిఎండి, ఎపి ట్రాన్స్‌కో, ఎపి జెన్కో, ఎపిఎస్‌పిటిసిఎల్, ఎపిఇపిడిసిఎల్‌లకు ఇచ్చి తగు న్యాయం చేయవలసిందిగా అభ్యర్తిస్తున్నామన్నారు.

'బీసీల అభివృద్ధికి కృషి చేసింది టీడీపీనే'



అమరావతి, సూర్య బ్యూరో : బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా అభివద్ధి చేసింది టీడీపీనేనని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాజమండ్రి జయహో బీసీ సదస్సుకు సన్నాహకంగా బీసీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబును బీసీ మంత్రులు, నేతలు సన్మానించారు. బీసీల అభివద్ధికి ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలో బీసీ నేతలను సీఎం అడిగి తెలుసుకున్నారని మంత్రి వెల్లడించారు. 139 బలహీన కులాల అభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు

అమరావతిలో ప్రత్యేక ఫల పుష్ప ప్రదర్శన

● పురావస్తు ప్రదర్శనను శాశ్వత ప్రాతిపదికపై ఏర్పాటు ● ప్రత్యేక గ్రాంట్ కోసం ప్రభుత్వానికి వినతి ● రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి

అమరావతి రాజధాని ప్రాంతంలో ప్రత్యేక ఫల వుష్ప ప్రదర్శన, వురావస్తు ప్రదర్శనను శాశ్వత ప్రాతిపదికపై ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని, ప్రత్యేక గ్రాంట్‌ను కేటాయించేందుకు ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి తెలియజేశారు.గురువారం నగరంలోని పిడబ్ల్యూడి గ్రౌండ్ల అవరణలో హరిత ప్రియ ప్లాంట్ ఫ్లవర్స్ సొసైటీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫల, వుష్ప, వస్తు ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ ఇంటి అవరణలోను, ఇండ్లలోను, పరిసరాలలోను మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరం ప్రోత్సహించాల్సిన అవశ్యకత ఉందన్నారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో ఫల, వుష్ప ప్రదర్శనను అత్యంత రమణీయంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. పిల్లలలో చిన్నప్పటి నుండే మొక్కల పట్ల అవగాహన పెంచాల్సిన అవశ్యకత ఉందన్నారు. నర్సరీలు, ఇండ్లలో మొక్కలను పెంచే ప్రేమికుల ఆధ్వర్యంలో 25 సంవత్సరాల క్రితమే హరిత ప్రియ సొసైటీని ఏర్పాటు చేయడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో గాని, విజయవాడలో గాని ఇటువంటి ప్రదర్శనను ఏర్పాటు చేసేందుకు శాశ్వత ప్రాతిపదికపై స్థలాన్ని కేటాయించవలసిందిగా కోరడం జరుగుతుందన్నారు. స్థలంతో పాటు ప్రత్యేక గ్రాంటును కూడా మంజూరు చేస్తే చక్కని ప్రదర్శనను నిర్వహించగలుగుతారని ఆమె తెలిపారు.హరిత ప్రియ ప్లాంట్ ఫ్లవర్స్ సొసైటీ ఆధ్యక్షురాలు తోటకూర అఖిలాండేశ్వరీ రాణి మాట్లాడుతూ "గోగ్రీన్ లైవ్‌గ్రీన్" అనే నినాదంతో సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటి లోపల






అక్సిజన్‌ను ఉత్పత్తి చేసే మొక్కల పెంపకంపై అవగాహన పెంచుకోవాలని తులసి, మనీప్లాంట్, ఆలోవేరా వంటి వాటిని పెంచాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఆయా మొక్కల పెంపకం పట్ల అవగాహన కలుగజేయడం జరుగుతోందన్నారు. ఈ నెల 23వ తేది నుండి 25వ తేది వరకు ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో హరిత ప్రియ ప్లాంట్ ఫ్లవర్స్ సొసైటీ కార్యదర్శి యార్లగడ్డ చ్రి, రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్యక్షురాలు ఎ.సీతామహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.మోహన్ చంద్ తదితరులు పాల్గొన్నారు. తొలి రోజు ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులు వారు ప్రదర్శించిన వివిధ ప్రదర్శనలకు నిర్వాహకులు ప్రోత్సాహక పత్రాలను, మెమోంటోలను, మెడల్స్, ధృవపత్రాలను అందించారు. ఈ ప్రదర్శనలో మహిళా కమీషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి స్వయంగా సేకరించిన అరుదైన మొక్కలను, వస్తువులను ప్రత్యేక స్టాల్‌లో ప్రదర్శించడం జరిగింది

రెండు చోట్ల ఓటు కల్గి ఉండటం నేరం

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గోపాలకృష్ణ ద్వివేది



అమరావతి,సూర్యబ్యూరో: ఓటర్ల జాబితాలో లోపాలపై ఫిర్యాదులు వచ్చాయని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గోపాలకృష్ణ ద్వివేది స్పష్టంచేశారు. ఓటర్ల జాబితాపై తెలంగాణ తరహాలో ఆరోపణలు రానివ్వమని తెలిపారు. ఓటర్ల జాబితాలో సవరణలపై సీఈసీతో సంప్రదిస్తున్నామని పేర్కొన్నారు. రెండు చోట్ల ఓట్లు కలిగి ఉండటం నేరమని హెచ్చరించారు. యువత,యువకులు తమ ఓటును నమోదు చేసుకోవాలని చూసించారు.

జనాభా నిష్పత్తి ప్రకారం హైకోర్టు చరాస్తుల పంపకం



సచివాలయం, జనవరి 24 : రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జనాభా నిష్పత్తిలో హైకోర్టు చరాస్థులు పంచుకోవాలని ఉన్నతస్థాయి అధికారులు నిర్ణయించారు. హైకోర్టు చరాస్థుల పంపిణీ కోసం హైదరాబాద్ బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు భవనంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠా, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్ కే. జోషి, రెండు రాష్ట్రాల హైకోర్టుల రిజిస్ట్రార్లు, లా సెక్రటరీలు ఈరోజు సమావేశమయ్యారు. ఇప్పటికే ఏపీ హైకోర్టును తరలించిన నేపథ్యంలో చరాస్థులను రెండు రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన పంపిణీ చేసుకుంటే బాగుంటుందని ఏపీ సీఎస్ అనిల్ చంద్ర పునేఠా ఈ సమావేశంలో సూచించారు. రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం వాహనాలు, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు, ఎల్ ఈ డీ డిస్ ప్లేలు, హార్డువేర్ వీసీ యూనిట్లు, పుస్తకాలు జనాభా నిష్పత్తిలో పంచుకునేందుకు ఏపీ సీఎస్ అనిల్ చంద్ర పునేఠా చేసిన ప్రతిపాదనను రెండు రాష్ట్రాలు అంగీకరించాయి. హైకోర్టు చరాస్థులను జనాభా నిష్పత్తి ప్రాతిపదికన విభజించారు.

సంచార జాతుల వారికి పక్కా ఇళ్లు

● ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం - చేసింది యానాదుల సొంత ఇంటి కలలు సాకారం ● రేపల్లె నియోజకవర్గంలో రూపుదిద్దుకొన్న ఆదర్శ ఎస్.టి. కాలనీ ● ప్రారంభించిన మంత్రి కాలవ శ్రీనివాసులు

గుంటూరు(రేపల్లె) సూర్యప్రధానప్రతినిధి : : పేదరికంలో మగ్గుతున్న అణగారిన, అట్టడుగు వర్గాల వారికి శాశ్వత గృహ వసతి సమకూర్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి, ఒక స్వచ్ఛంద సంస్థ సహకారం తోడవడంతో సంచార జాతులైన ఎస్.టి. కుటుంబాలకు పక్కా ఇళ్లు సమకూరాయి. అందరికీ గృహవసతి కల్పించాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేరింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద అందజేస్తున్న ఆర్థిక సహాయం గుంటూరు జిల్లాలోని రేపల్లె నియోజకవర్గంలో నివసిస్తున్న 54 కుటుంబాల సొంత ఇంటి కలలు నెరవేర్చింది.రేపల్లె నియోజకవర్గంలోని పోటుమెరక గ్రామంలో యానాది, ఎరుకల తదితర ఎస్.టి. వర్గాలకు చెందిన కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్నాయి. పంట పొలాల్లో ఎలుకలను పట్టడమే వృత్తిగా జీవించే యీ కుటుంబాల వారికి వచ్చే రోజువారీ ఆదాయం వారి





కుటుంబాల పోషణకు కూడా సరిపోని పరిస్థితి వుంది. అటువంటి పరిస్థితిలో సొంత ఇళ్లు కలిగి వుండటం అనేది వారికి నెరవేరని స్వప్నంగానే మిగిలిపోతోంది. రాష్ట్రంలో 2022 నాటికి ప్రతి ఒక్కరికీ గృహవసతి కల్పించాలన్నరాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం వారికి కలసి వచ్చింది. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో క్రియాశీలకంగా పనిచేసే రేపల్లె శాసనసభ్యుడు అనగాని సత్యప్రసాద్ వీరి గృహనిర్మాణంపై దృష్టిసారించారు. ప్రభుత్వం ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకంలో రూ. 2.25 లక్షల వరకు షెడ్యూల్డు తెగల వారు ఇళ్లు నిర్మించుకొనేందుకు మంజూరు చేస్తోంది. దీనికి అదనంగా మరికొంత మొత్తాన్ని జోడిస్తే వారికి శాశ్వత గృహవసతి సమకూర్చవచ్చని భావించి విలేజ్ రికన్స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ అనే సంస్థ సహకారాన్ని తీసుకున్నారు. ఈ సంస్థ అదనంగా ఒక్కో ఇంటికోసం రూ. 1.25 లక్షల వరకు అదనంగా ఖర్చుచేసేందుకు ముందుకు వచ్చింది. దీంతో ఏడు నెలల క్రితం యానాదులు, ఎరుకల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ. 3.50 లక్షల వరకు వెచ్చించి మొత్తం 54 ఇళ్లతో ఒక కాలనీని పోటుమెరక గ్రామంలో నిర్మించారు. మూడు వందల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఇంటిలో వంటగది, పడకగది, నివసించే గది, మరుగుదొడ్డి వంటి తదితర సౌకర్యాలతోపాటు ఇంటి పైకప్పును వినియోగించుకొనేందుకు వీలుగా ప్రతి ఇంటికి మెట్లు కూడా నిర్మించారు. ఇళ్ల కిటికీలకు దోమలు చొరబడకుండా తెరలు కూడా ఏర్పాటు చేశారు. ఇళ్లన్నీ ఒకే నమూనాతో నిర్మించడంతోపాటు ఆయా ఇళ్ల మధ్య తగినంత ఖాళీస్థలాన్ని విడిచిపెట్టడం ద్వారా విశాలవంతంగా ఇళ్లను నిర్మించారు. కాలనీలో అంతర్గత రహదారులుగా సిమెంటు రోడ్లను నిర్మించారు. రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖల మంత్రి కాలవ శ్రీనివాసులు ఈ కాలనీని గురువారం ప్రారంభించి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించారు. పండగ వాతావరణంలో అన్ని ఇళ్లకు తోరణాలతో అలంకరించి ఉత్సాహంగా లబ్ధిదారులు గృహప్రవేశాలు చేశారు. కాలనీ నిర్మాణంలో చొరవ చూపిన ఎం.ఎల్.ఏ. సత్యప్రసాద్, వి.ఆర్.ఓ. సంస్థ ప్రతినిధులను అభినందించారు. తాను జీవితంలో పాల్గొన్న అన్నికార్యక్రమాల కంటే ఈ కార్యక్రమం అత్యంత సంతృప్తినిచ్చిందని మంత్రి కాలవ పేర్కొన్నారు. ఈ కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని మంత్రి యీ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎం.డి. కాంతిలాల్ దండే, వి.ఆర్.ఓ. సంస్థ ప్రతినిధులు ధన్పాల్, అమర్రాజ్, మార్తా, మాజీ ఎం.ఎల్.ఏ. ఎం.వెంకటసుబ్బయ్య తదితరులంతా పాల్గొన్నారు



దావోస్‌లోనూ నోరూరిస్తున్న ఆంధ్ర రుచులు

● పర్యాటక శాఖ నేతత్వంలో ప్రత్యేక పెవిలియన్ ● నోరూరిస్తున్నా పసందైన ఆంధ్ర వంటకాలు ● తెలుగు రుచులను ఆస్వాదిస్తూ, తయారీ విధానం గురించి తెలుసుకునే ప్రయత్నం చేయట



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :ఆహా ఏమి రుచి తినరా మైమరచి అని ఓ సినీ కవి వర్ణించినట్లు పసందైన ఆంధ్ర వంటకాలు దావోస్‌లోనూ నోరూరిస్తున్నాయి. తెలుగు రుచులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చే క్రమంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ చేపట్టిన కార్యక్రమం ఇప్పుడు ఖండాంతరాలు దాటి స్విర్జర్లాండ్ వరకు చేరింది. ప్రపంచ ఆర్థిక సదస్సు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నుండి అక్కడికి వెళ్లిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ బందంతో పాటు ప్రపంచదేశాల ప్రతినిధులను కూడా ఆంధ్ర ఆహారం కట్టిపడేస్తుందంటే అతిశయోక్తి కాదు. దావోస్‌లోని ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌లో ఈ ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయగా ప్రత్యేకించి వివిధ దేశాలవారు తెలుగు రుచులను ఆస్వాదిస్తూ, తయారీ విధానం గురించి తెలుసుకునే ప్రయత్నం చేయటం విశేషం. గత కొంత కాలంగా పర్యాటక శాఖ తెలుగు వారికే పరిమితమైన ఆంధ్ర ఆహారాన్ని విశ్వవ్యాప్తం చేసే క్రమంలో ప్రత్యేకించి ఆహార పండుగలను నిర్వహిస్తూ ఉండగా, ఇదే క్రమంలో విశాఖపట్నం మ్యారియట్ సహకారంతో దావోస్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్ర వంటకాల విందు తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచింది. రుచితో పాటు పోషక విలువల పరంగానూ ఆంధ్రప్రదేశ్ ఆహారానికి ఎంతో విలువ ఉండగా గత కొంత కాలంగా ఇవి కనుమరుగైపోతుండటంతో పర్యాటక శాఖ ఈ తరహా కార్యక్రమాలను చేపడుతుందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి హిమాన్షు శుక్లా ఈ సందర్భంగా తెలిపారు. పాతతరంలో అంతరించిపోయిన సంప్రదాయ వంటకాలను ఈ తరానికి తెలియజెప్పేందుకు పర్యాటకశాఖ కషి చేస్తుందని ఆ క్రమంలోనే అంతర్జాతీయ వేదికపై కూడా తెలుగు రుచుల ప్రాధాన్యతను ప్రత్యక్షంగా వివరించే ప్రయత్నం చేసామన్నారు. వాస్తవానికి ఆంధ్ర భోజనానికి ఓ ప్రత్యేకత ఉంది. ఆ రుచుల కమ్మదనానికి ఎవరైనా లొట్టలేసుకోవాల్సిందే. తెలుగు వంటకాలకు అంత శక్తి ఉంది. దావోస్‌లో ఆంధ్రభోజనాన్ని రుచిచూసిన ఓ విదేశీ ఉన్నతాధికారి ఉబ్బితబ్బిబ్బయ్యాడు. ఆంధ్రభోజనం సూపర్‌గా ఉందంటూ కితాబునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ పరంగా ఈ తరహా కార్యక్రమాన్ని తీసుకోవటం పట్ల వారు ప్రశంశలు అందించారు. ఈ నేపథ్యంలో పర్యాటక, భాషా సాంస్కృతికశాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయిడు దీర్ఘదష్టి నేపథ్యంలో ఆయన ఆలోచనలకు అనుగుణంగా తమ శాఖ ఆంధ్ర రుచులను విశ్వవ్యాప్తం చేసే కార్యక్రమానికి పూనుకుందన్నారు. ఇకపై విదేశాలలో జరిగే ప్రతి అంతర్జాతీయ సదస్సులోనూ ఆంధ్రరుచుల స్టాల్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. దావోస్‌లోని ఆంధ్ర పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన ఆహారంకు ఊహించని స్పందన వచ్చిందని, పరాయి దేశం వచ్చినా పసందైన తెలుగు ఆహారం లభించటం పట్ల రాష్ట్ర ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేసారని ఈ సందర్భంగా మీనా వివరించారు.





కరవు రైతులకు ఊరట

● పంటల బీమా పరిహారం చెల్లింపు ● రబీ 2017-18, ఖరీఫ్ 2018-19 సంవత్సరానికి పంటల బీమా క్రింద 283.63 కోట్లు ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల ● వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి, సూర్యప్రధానప్రతినిధి : రాష్ట్రంలో గత సంవత్సర రబీ పంట కాలంలో సంభవించిన వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు కోల్పోయిన రైతులకు పంటల బీమా పథకము క్రింద రాష్ట్ర వాటా ప్రీమియం సబ్సిడీ మరియు 2018-19 ఖరీఫ్ పంట కాలమునకు వ్యవసాయ బీమా కంపెనీకి(అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్) రాష్ట్ర ప్రభుత్వం చెల్లించటం రూ. 283.63 కోట్లు జరిగింది. ఫలితంగా గత రబీ పంట కాలంలో పంటలు దెబ్బతిన్న రైతులకు పంటల బీమా పథకం క్రింద ఇన్సూరెన్స్ కంపెనీల నుండి 70,000 మంది రైతుల ఖాతాలకు రూ. 129 కోట్లు నష్ట పరిహారం చెల్లించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దీనిలో సింహభాగం సుమారు రూ. 100 కోట్లు కడప జిల్లాలో శనగ పంట దెబ్బతిన్న రైతులకు చెల్లిచటం జరుగుతుందని,అంతే కాకుండా ఖరీఫ్ 2018 సంలో సంభవించిన కరువు వలన కడప జిల్లాలో పత్తి పంటకు ప్రీమియం చెల్లించి పంట వేయలేకపోయిన రైతులకు 25% పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. దీని వలన సుమారు కడప జిల్లాలో 48,000 మంది రైతులకు రూ. 136 కోట్లు ఆ జిల్లా పొందటానికి అవకాశం కలిగిందన్నారు. ఈ విధంగా మొత్తం 1.18 లక్షల మందికి రూ. 265 కోట్లు చెల్లించటం జరుగుతుంది. 2018 ఖరీఫ్ తాలుకు ఇంకనూ రూ. 205 కోట్లు బీమా కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం తరవు నుండి రాష్ట్ర వాటా ప్రీమియం సబ్సిడీ చెల్లించ వలసి ఉంది. దీని వల్ల ఖరీఫ్ 2018 లో సంభవించిన కరువు వల్ల పంట దెబ్బతిన్న రైతులకు సుమారు రూ. 1500 కోట్లు రావటానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించ వలసిన ప్రీమియం సబ్సిడీ మొత్తాన్ని మార్చి లోపల చెల్లించ వలసి ఉంది త్వరలోనే దీనిని చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు

ఎలాంటి ఆంక్షలూ లేకుండా ప్రజల్లో కొనసాగాలి

● రంగా అనే వ్యవస్థను బతికించాలి ● పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి ● చంపేస్తామంటూ బెదిరింపులు ● వంగవీటి రాధా

విజయవాడ, సూర్య బ్యూరో : తనకు ప్రాణం కంటే తన తండ్రి ఆశయం ముఖ్యమని, రంగా అనే వ్యవస్థను బతికించాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రజాజీవితంలో కొనసాగాలనుకుంటున్నానని వంగవీటి రాధాకష్ణ అన్నారు. వైసీపీకి రాజీనామా చేయడంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వంగవీటి రాధాకష్ణ మాట్లాడుతూ వైసీపీలో ఎన్నో అవమానాలు భరించానని, తనకు జరిగిన అవమానాలు మరొకరికి జరుగకూడదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రజల్లో కొనసాగాలని అనుకున్నానన్నారు. తన తండ్రి అభిమానులను సంతప్తి పరిచేందుకే ఆయన విగ్రహావిష్కరణకు వెళ్లానన్నారు. విగ్రహావిష్కరణకు ఎందుకు వెళ్లావంటూ వైసీపీ అధ్యక్షుడు జగన్ స్వయంగా ఫోన్ చేసి తనను మందలించారన్నారు. విగ్రహావిష్కరణకు వెళ్లనివ్వనివారు ఇంకెక్కడికి వెళ్లనిస్తారని ఆయన నిలదీశారు. తండ్రి లేనివాడినని చేరదీశానని, చెప్పినట్లు వినాల్సిందేనంటూ జగన్ ఒత్తిడి చేసేవారని రాధా ఆరోపించారు. ఇప్పటికైనా జగన్ పద్ధతి మార్చుకుని రంగా అభిమానులను గౌరవించాలని ఆయన సూచించారు. పార్టీలో చేరినవ్వుడు జగన్ తనను సొంత తమ్ముడి కంటే ఎక్కువన్నారని, తమ్ముడికి ఇలా చేస్తే, సామాన్య ప్రజలకు ఏం చూస్తారని ప్రశ్నించారు. అన్ని కులాలు, మతాలు, పార్టీల్లో రంగా అభిమానులున్నారని చెప్పారు. తనను చంపేస్తామని సోషల్ మీడియాలో బెదిరింపులు కూడా వచ్చాయని, ఎవరి దాడులకు భయపడేవాడిని కాదన్నారు. ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వలేని పార్టీలో ఎందుకు కొనసాగాలని ప్రశ్నించారు. అందుకే వైసీపీలో కొనసాగి ఏమీ చేయలేననే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని చెప్పారు. తాను చెప్పే ప్రతి మాట వాస్తవమని, ఈ విషయంలో వైసీపీలో చాలా మందికి తెలుసన్నారు. కానీ వాళ్లు బయటకి వచ్చి మాట్లాడే పరిస్థితి లేదని చెప్పారు. ఆత్మాభిమానం చంపుకొని, అవమానాలు భరిస్తూ ఇన్నాళ్లూ వైసీపీలో కొనసాగామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనను టీడీపీలోకి గౌరవంగా ఆహ్వానించారని తెలిపారు. నీలాంటి వాళ్లు సమాజానికి ఉపయోగపడతారని



సీఎం అన్నారన్నారు. విజయవాడ నగరంలోని వేలాది మంది పేదలున్నారని వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మీడియా ద్వారా సీఎం చంద్రబాబును వంగవీటి రాధాకష్ణ కోరారు. త్వరలో కార్యాచరణను తెలుపుతానన్నారు.

అడవుల సంరక్షణకు ఏ.పి ప్రభుత్వం పూర్తిస్థాయి చర్యలు

"ఆంధ్రప్రదేశ్ అటవీ వనరులు అభివృద్ధి సంరక్షణ2029" పై మేధోమథన సదస్సు

విజయవాడ, సూర్య బ్యూరో : అడవుల సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం పూర్తిస్థాయి చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర అటవీ దళాధిపతి డాక్టర్ మహ్మద్ ఇలియాస్ రిజ్వీ పేర్కొన్నారు. గురువారం అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో "ఆంధ్రప్రదేశ్ అటవీ వనరులు అభివృద్ధి మరియు సంరక్షణ2029" పై మేధోమథన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రమారమి 973.3 కిలోమీటర్ల మేర విస్తరించిన తీరం మడ అడవులను, సరుగుడు వనాలు, తాటి చెట్లు తదితర వాటిని తీర ప్రాంతాలలో నాటి తద్వారా భూకంపాలు, సునామీలు, తుఫాన్‌లు మొదలగు వాటివి రాకుండా నిపుణుల సలహాలు తీసుకుంటున్నామన్నారు. మడ అడవుల పెంపకం, సంరక్షణ కొరకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మ్యుమంత్రి చంద్రబాబు నాయు డు, అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావుల ఆదేశాల మేరకు ఇప్పటికే గ్రీన్ కవర్ పెంచడంలో తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని తెలిపారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా వారు కూడా గ్రీన్ కవర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నంబర్‌వన్ స్థానం కేటా యించడం మనకు గర్వ కారణమన్నారు. నళినీ మోహన్ మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంచడంతో పాటు వన్య ప్రాణుల సంరక్షణకు కూడా అత్యధిక ప్రాధాన్యత ఇస్తు న్నామని తెలిపారు. డాక్టర్ ఖైలాష్ చంద్ర మాట్లాడుతూ అటవీ శాఖలో వన్యప్రాణి అభివృద్ధికి తగిన సలహాలు, సూచనలు సంస్థ తరుపున అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ రంగాలలో నిపుణులైన శాస్త్రవేత్తలు పాల్గొని అటవీ సంరక్షణ, వన్యప్రాణి సంరక్షణకు తగిన సూచనలు, సలహాలు అందించడం జరిగింది.



ఏపీలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం

ఎంపీ కొనకళ్ల



అమరావతి, సూర్య బ్యూరో : తెలంగాణ పథకాలను కాపీ కొట్టాల్సిన ఖర్మ తమకు పట్టలేదని ఎంపీ కొనకళ్ల నారాయణ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ టీఆర్ఎస్ నేతలు టీడీపీలో ట్రైనింగ్ తీసుకొని అరకొరగా పథకాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేయని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా ఏపీలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. కోడికత్తి కేసు దర్యాప్తు ఎన్ఐఏకు ఇవ్వడం రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. కావులకు రిజర్వేషన్లపై టీడీపీ మాట నిలబెట్టుకుందని ఎంపీ కొనకళ్ల స్పష్టం చేశారు.

'పవన్ గిరిజనులను రెచ్చగొట్టడం సరికాదు'



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : బాక్సైట్ తవ్వకాలకు ప్రభుత్వం వ్యతిరేకమని మంత్రి కిడారి శ్రవణ్ స్పష్టం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పవన్‌కల్యాణ్ సభలు పెట్టి గిరిజనులను రెచ్చగొట్టడం సరికాదన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం కషి చేస్తోందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అధికారులు బాగా పనిచేయాలని, అభివద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి కిడారి శ్రవణ్ ఆదేశించారు.


గో ఆధారిత ప్రకతి వ్యవసాయదారుల ఆరోగ్య సదస్సు



విజయవాడ, సూర్య బ్యూరో : గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల, వినియోగదారుల ఆరోగ్య సదస్సు 'మిల్లెట్ మంత్ర 2019' ఈనెల 27వ తారీఖున, విజయ వాడలో నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖాదర్‌వలీ పాల్గొని చిరు ధాన్యాలు విశిష్టత గురించి, పండించే పద్ధతుల గురించి వాటిని ఆహారంగా తీఉకుంటే కలిగే ప్రయోజనాల గురించి తెలియజేస్తారు. అనంతరం ఆరోగ్య సమస్యల గురించి సందేహాలకు సమాధానం చెబుతారు. ఈ కార్యక్రమాన్ని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం, రైతు నేస్తం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం గౌరవ అధ్యక్షులు ముత్తవరపు మురళీకృష్ణ, రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లవల్లి వెంకటేశ్వరరావు, సంఘ సభ్యులు జి.వి.రావు, సుధాకర్, ఆశాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి

నాగుల్ మీరా




విజయవాడ, సూర్య బ్యూరో : నగరంలోని పశ్చిమ నుంచి జలీల్‌ఖాన్ కుమార్తెకు టిక్కెట్ ఇస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారనడం నమ్మశక్యంగా లేదని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా అన్నారు. టీడీపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్నానని, రాష్ట్రంలో నూర్ భాషాలకు నాలుగు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వాలని చంద్రబాబును కోరనున్నట్లు ఆయన అన్నారు. జలీల్‌ఖాన్ కుమార్తెకు విజయవాడ పశ్చిమ నుంచి టిక్కెట్ ఇస్తున్నట్లు సీఎం ప్రకటించలేదని, జలీల్‌ఖానే ప్రకటించుకున్నారన్నారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మీడియాతో మాట్లాడుతూ జలీల్‌ఖాన్ కుమార్తె టీడీపీలో చేరడాన్ని తాము స్వాగతించామని అన్నారు. కానీ నిన్న ఆయన సీఎంని కలిసి వచ్చిన తర్వాత తన కుమార్తెకు సీటు ఇచ్చారని ప్రకటించడం పార్టీకి వ్యతిరేకమని అన్నారు. సీట్లు ఇచ్చేది చంద్రబాబు నాయుడని, ఆయనే అధికారికంగా ప్రకటించాలని, అంతేకాని ఎవరికివారు ముఖ్యమంత్రిని కలిసి ఇలా ప్రకటనలు చేడయం పార్టీకి విరుద్ధమని నాగుల్ మీరా అన్నారు. టీడీపీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులకు నగదు రహిత ఆర్జిత సెలవు

విజయవాడ, సూర్య బ్యూరో : సమైక్యాంధ్ర ఉద్యమంలో 51 రోజులు సమ్మెలో పాల్గొని అనంతరం 33 రోజులు ప్రభుత్వ సెలవు దినాల్లో పనిచేసి సిలబస్‌లు పూర్తి చేసిన ఉపాధ్యాయులకు ప్రయోజనం లభించింది. వీరికి 17 రోజులు నగదు రహిత సంపాదిత సెలవును మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పీఆర్‌టీయూ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీను, జీవిఎస్ పెరుమాళ్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంపాదిత సెలవును సర్వీసులో ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ విషయాన్ని అనేక సార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు దష్టికి తీసుకువెళ్లి ఉత్తర్వులు వచ్చేలా కషి చేసిన పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, సెలవు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి వీరు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

త్వరలో రాజకీయ భవిష్యత్‌పై ప్రకటన చేస్తా

ఘట్టమనేని ఆదిశేషగిరిరావు



అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో సూపర్‌స్టార్ కష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు గురువారం భేటీ అయ్యారు. భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు బాగా పని చేస్తున్నారని, పథకాలు బాగున్నాయని అన్నారు. మళ్ళీ సీఎంగా చంద్రబాబే ఉంటారని స్పష్టం చేశారు. వైసీపీ విధానాలు నచ్చకపోవడం వల్లే బయటికి వచ్చానని తెలిపారు. అన్ని అంశాలపై తమ బంధువులు, కార్యకర్తలతో చర్చిస్తానని, త్వరలో తన రాజకీయ భవిష్యత్‌పై ప్రకటన చేస్తానని ఆదిశేషగిరిరావు పేర్కొన్నారు.

మీ రాజకీయం కోసం మాత్రం మా ఆంధ్రా ప్రాంతం కావాలా?


వంగలపూడి అనిత



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రా వార్తలు, ఆంధ్రప్రదేశ్ సమస్యలు మాకు అవసరం లేదని కేటీఆర్ మాట్లాడటం మీ ఫ్యూడల్ మనస్థత్వానికి నిదర్శనమని పాయకరావుపేట శాసనసభ్యురాలు వంగలపూడి అనిత అన్నారు. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను మీరు కాల రాస్తున్నారన్నారు. ఈ వ్యాఖ్యలు మీ నిరంకుశ వైఖరికి అద్దం పడు తున్నాయన్నారు. జగన్‌కు మీరు మేలు చేసేందుకే ఆంధ్ర వార్తలు రాయవద్దని, చదవొద్దని అంటారా అని అన్నారు. దేశ విదేశాల్లో వార్తలను తెలుసుకోవాలని ప్రజలందరిలో ఉంటుందన్నారు. అలాంటిది మన తోటి తెలుగు ప్రజలు ఏ విధంగా ఉన్నారో, ఎటువంటి ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నారో తెలు సుకోవాలని ఉండటం తప్పుగా చూడటం సమంజసం కాదన్నారు. గతంలోను టిఆర్ఎస్ ప్రభుత్వం మీడియాపై ఆంక్షలు పెట్టి ఏవిధంగా కక్ష్యసాధింపు చేసిందో అందరికి తెలిసిన సత్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కనీవిని రీతిలో అభి వద్ధి జరుగుతుంటే అది ఎక్కడ తెలంగాణ ప్రజలకు తెలిసి టిఆర్ఎస్ ప్రభు త్వాన్ని ప్రశ్నిస్తారో అన్న భయం కేటీఆర్‌కు పట్టుకుందన్నారు. మీకు ఆంధ్రా పాలన, ఆంధ్రా ప్రజల సంక్షేమం, అభివద్ధి అవసరం లేదు గాని మీకు రాజ కీయం చేసుకోవడానికి మ్రాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రజలు కావాలా? ప్రతిపక్ష నాయ కుడి అక్రమాస్తులను ఆసరాగా చేసుకొని టిఆర్ఎస్ నాయకులు ఏపీలో అడు గుపెడితే ప్రజలు మీతో పాటు మీకు సహకరించిన వారందరిని తరిమి కొట్ట డానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

విశాఖ సాగర తీరాన

అ'పూర్వ' సమ్మేళనం



అందమైన సాగర తీరం... అంతకు మించి సాంకేతికతను ఒడిసిపట్టుకుని అంచె లంచెలుగా ఎదుగుతున్న నగరం.... ప్రకృతి విలయ తాండవాలను సైతం దీటుగా ఎదుర్కొని, పడిలేచిన కెరటం విశాఖ నగరం. అలాంటి విశాఖ నగరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం అద్వితీయంగా అపూర్వంగా జరిగింది. 1956- 59 ఆంధ్రా మెడికల్ కళాశాలలో వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులు ఈ వేడుకకు దేశ విదేశాలలో వైద్య సేవలందిస్తున్న వారంతా హాజరు కావటం విశేషం. ప్రస్తుతం 80వ పడిలో పడినా తమ పూర్వ స్నేహితులంతా ఒక్కచోటకు చేరి తమ అనుభూతులను, అలనాటి సంఘటనలను నెమరు వేసుకోడానికి మరో పర్యాయం అవకాశం దక్కినందుకు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. డాక్టర్ వ్యాకరణం అచ్యుత రామారావు నేతృత్వంలో విశాఖలో తమ మిత్రులతో కలిసే అపూర్వ సమ్మేళన కార్యక్రమంగా ఆనందోత్సాహాల నడుమ జరిగిన షష్ట్యబ్ధిని పలు స్మృతులను మిగిల్చిందని, జీవితాంతం ఇవి గుర్తుంచుకోదగ్గవని ఈ వేడుకలో పాల్గొన్న వైద్యులు చెప్పారు.



గురు సత్కారం

1959 బ్యాచ్ శస్త్రచికిత్స విభాగంలో తమకు పాఠ్యాంశాలను భోధించిన ప్రముఖ ప్రొఫెసర్ శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 91 ఏళ్ల వయసులోనూ ఆయన తమ శిష్యులందరినీ పేరు పేరునా పలుకరించారు.

ఆంధ్ర ప్రదేశ్ లోని విశాఖపట్టణంలో 1902లో స్థాపించబడిన వైద్య విద్యా సంస్థ ఆంధ్ర వైద్య కళాశాల. ఈ కళాశాల ఆరంభం నుంచి వందల సంఖ్యలో వైద్య విద్య అభ్యసించి సమాజ సేవలో నిమగ్నమైన వారెందరో ఉన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలోని పేరెన్నిక గన్న వైద్యసేవలు అందిస్తున్న వైద్యులను తయారు చేసిన ఘనత ఈ విద్యాసంస్థదే అని చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే 1959-65లో ఇక్కడ చదువుకున్న వైద్యవిద్యార్థులంతా ఒక్కచోట సందడి చేసారు. తమ తలలు బోడులైనా, తలవులు బోడు కాదని, సమాజ హితానికి తమ వైద్యపరమైన సేవలందించిన విధానాలను చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....

విశాఖపట్నంలోని ఆంధ్రమెడికల్ కళాశాలలో 1959-65లో వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులందరినీ ఓ వేదికపైకి తీసుకురావాలన్న తలంపు చేసిన డాక్టర్ వ్యాకరణం అచ్చుత రామారావు తన సహచర మాత్రులను సంప్రదించారు. ముప్పై ఏళ్లక్రితం తమ బ్యాచ్‌లోని వారంతా పేరెన్నిక గన్న వైద్యులుగా మారినా, వారు వివిధ దేశాలలో నివాసముం టున్నారు. పాత కాలం స్నేహితులంతా ఎవరు ఎక్కడు న్నారో, మిత్రులతో, సన్నిహితులతో సమాచారం తెలుసు కోవటం కష్టమైన పనే. ఆయన కృషి ఫలించింది. నాటి మిత్రులలో తనకు అందుబాటులో ఉన్న కొందరి ముందు తన ప్రతిపాదన ఉంచారు. ఇది నచ్చి కొందరు ముందుకు వచ్చి చిరునామాలు, ఫోన్‌నంబర్లు సేకరించి సహకరించారు. ఇప్పటికీ కొందరు ఆ వృత్తిలో కొనసాగుతుండగా. మరి కొంతమంది ప్రభుత్వ సర్వీసుల్లో, పనిచేసి పేదలెందరికో సేవలందించిన వారూ వున్నారు. ఇంకొందరు తము నేర్చిన విద్యతో మరింతమంది వైద్యులను తయారు చేసేందుకు వివిధ వైద్య కళాశాలల్లో ఉపన్యాసకులుగా స్థిరపడ్డారు. ఇంకొందరు వయసు ఆరోగ్య రీత్యా బాధ్యతలనుంచి తప్పుకున్నా, నేటితరానికి సూచలందిస్తునే ఉన్నారు. తాము వైద్య విద్య పూర్తి చేసి 60 ఏళ్లు గడిచిన సందర్భంగా ఆనాటి విద్యార్థులంతా 30 ఏళ్లక్రితం కలసి తమ ఆనందాలు పంచుకుంటు ప్రతి ఐదేళ్లకు ఒక్కచోటకు చేరి సందడి చేస్తునే ఉన్నారు.

125 మంది విద్యార్థులు

తమ బ్యాచ్‌లో ఆంధ్రామెడికల్ కళాశాలలో చదువుకోవటమే ఓ గర్వంగా ఉండేదని, అప్పటి మా లెక్చరర్లు డాక్టర్లు క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం వల్లనే తామంతా కఠినమైన వైద్య విద్య అభ్యసించిచగలిగామని, సమ్మేళ నంలో పాల్గొన్న వైద్యులు చెప్పారు. తమ తరగతిలో 125 మంది విద్యార్థులు ఉండే వారని, అంతా మెరిట్ స్టూడెంట్లేనని, వ్యక్తిగత విభేదాలు వచ్చినా పోటీ పడి మరీ ఎవరికి వారే ఎక్కువ మార్కులు సాధిం చాలని పరితపించే వారని చెప్పారు. కొందరు తమదైన శైలిలో క్రీడలలోనూ పోటీ పడేవారని, ఇవన్నీ తమలో మానసిక ధైర్యాన్ని నింపినవేనని ఆ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

ఆ సమయం లో వారి కళ్లలో ఆనంద బాష్పాలు కనిపించాయి. ఈసారి విశాఖ సానర తీరాన ఉన్న గ్రీన్ పార్క్ హోటల్ నందు గురువారం ఉదయం8 గంటలకు ప్రారంభమైన ఈ సమ్మేళన కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ప్రస్తుతం ఉన్న సహచరులు దాదాపుగా హాజరయ్యారని, వీరిలో కొందరు తమ జీవిత భాగస్వాములతో కలసి రావటం హర్షణీయమని చెప్పారు కొందరు మహిళా డాక్టర్లు. తమతో కలసి వైద్య వృత్తిలో ప్రయాణం ఆరంభించిన వారం దరికీ ఆహ్వానాలను పంపామని. వీరిలో దాదావు 70మంది వరకు హాజరైనట్టు నిర్వాహకులు చెప్పారు.



అనుభవాల గుబాళింపు

అలనాటి మిత్రులంతా ఒక్కసారి మరోమారు కళ్లముందు కనిపించడంతో వారిలో ఉద్వేగం ఆగ లేదు. ఒక్కొక్కరు ఆలింగనాలు చేసుకుంటూ తమ ఆప్యాయతలను అందించుకోవటం ఆకర్షిం చింది. అంతా చేరో చోట చేరి తమ కుటుంబాల గురించి తెలుసుకున్నారు. కష్టసుఖా లను పరస్పరం తెలియజేసుకున్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న చోట సాధక బాధకాలను గురువులతో కలిసి పంచుకున్నారు. 60 ఏళ్ల నాటి కళాశాలని, కింగ్ జార్జి ఆసుపత్రిని సందర్శిచి స్థితిగతులపై నెమరు వేసుకున్నారు.

వైద్య ప్రముఖులు

మెడికల్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ వ్యాకరణం అచ్యుత రామారావు మానసిక వైద్య రోగ నిపుణుడిగా పెరెన్నిక గన్నారు. కాన్సులెంట్ వైద్యునిగా సేవలందిస్తున్నరు. 45 ఏళ్ల క్రితమే యునైటెడ్ కింగ్ డమ్‌లో స్థిర పడిన హెచ్ ఆర్ రామారావు, విశాఖ పట్నంలో ప్రముఖ వైద్యులుగా పేరొందిన డాక్టర్ కె. అక్కాలనాయుడు, డాక్టర్ డి. ఆడమ్స్, డాక్టర్ పి.ఎం. ఎం. కృష్ణ హాజరయ్యారు.






మాకిది పూర్వ జన్మ సుకృతమే

వైద్యులుగా జనం సేవలో తరించే అదృష్టం దక్కడం మాకు అదృష్టం. ఇది పూర్వ జన్మ సుకృతం ప్రజలలో కొందరికి ఆయువు పోసే అవకాశం మాకు లభించింది. అంత మాత్రాన మేం దేవుళ్లం కాదు మేం కూడా మనుషులమే. ప్రజా ఆరోగ్యం కాపాడే క్రమంలో అప్పుడే అరవై ఏళ్లు ముగిసిపోయాయా? అని పిస్తోంది. ప్రతి ఐదేళ్లకి ఇలా మిత్రులందరితో కలసి మెలిసేలా ఓ వేడుక నిర్వహించాలన్నది అభిమతం నాది.

– డాక్టర్ వ్యాకరణం అచ్యుత రామారావు






మాటల్లో చెప్పలేని ఆనందం

మిత్రులందరినీ కలుసుకోవటం చాలా ఆనందంగా ఉంది. ప్రతిఐదేళ్లకి కలుస్తునేఉన్నాం. మాలో అమెరికా, బర్మా, ఆస్ట్రేలియా ఇలా అనేక దేశాల్లో తమ సేవలందించారు. ఇప్పుడు మా పూర్వ విద్యార్థులం చదువు పూర్తి చేసి 60వ వసంతం కానుంది. ఈ కార్యక్రమాన్ని కోరుకొండలోని రిసార్టులో జరపాలని మా మిత్రులు నిర్ణయించారు. వార్ధక్యం మీద పడుతున్నా, మిత్రులను కలసుకోవాలన్న కాంక్ష ఇక్కడికి రప్పించింది నన్ను.

– డాక్టర్ నందూరు గజాననరావు



– త్రిమూర్తులు, విశాఖపట్నం
ఫోటోలు : సోమేశ్వర్





cinema@suryaa.com

సూర్య సినిమా

అదిరిందయ్యా అఖిల్ అనిపించేనా?



యూత్ కింగ్ అఖిల్ అక్కినేని హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్‌గా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ ఎల్ పి పతాకంపై వెంకీ అట్లూరి దర్శకత్వంలో బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఔట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చిత్రం మిస్టర్ మజ్ను. రీసెంట్‌గా తొలిప్రేమతో సూపర్ హిట్ సాధించిన వెంకీ మిస్టర్ మజ్నుగా అఖిల్‌ని సరికొత్తగా ప్రెజెంట్ చేసారు. అఖిల్ కూడా ఎంతో జాగ్రత్తలు తీసుకొని ఈ సినిమా కోసం బాడీని బిల్డ్ చేసాడు. పాటలకి, ట్రైలర్స్‌కి విశేషమైన స్పందన లభిస్తోంది. సినిమాపై అంచనాలు భారీగా వున్నాయి. ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో అఖిల్, నిధి అగర్వాల్, వెంకీ అట్లూరి, బివిఎస్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు. అందరూ ఎంజాయ్ చేసే విధంగా అన్ని ఎలిమెంట్స్‌తో యూత్‌కి, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి నచ్చేలా ఈ చిత్రాన్ని నిర్మించామని.. మిస్టర్ మజ్నుతో అఖిల్ గ్యారెంటీగా హిట్ కొడతాడని చిత్ర యూనిట్ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు!!

పిల్లల వేధింపు కేసులో



ప్రముఖ నటి భానుప్రియపై చైల్డ్ ఎబ్యూజ్ కేసు నమోదైంది. తన కుమార్తె గత సంవత్సరకాలంగా భానుప్రియ దగ్గర పనిచేస్తున్నదని, ఇంట్లోనే ఉంచుకుని తిండి, వసతి కల్పించి, నెలకు పది వేల రూపాయలు ఇస్తామని చెప్పారని, కానీ జాయినైన దగ్గర నుంచి వేతనం చెల్లించకపోగా, ఆమెను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అంతేకాదు. భానుప్రియ అన్నయ్య తన బిడ్డను లైంగికంగానూ వేధిస్తున్నాడని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొంది. గత కొంతకాలంగా తన బిడ్డను తమ వద్దకు పంపించకపోగా, ఆమెను చూసేందుకు సైతం తమను అనుమతించడం లేదని ఆమె తన ఫిర్యాదులో వాపోయింది. దీనిపై భానుప్రియ స్పందించాల్సి ఉంది!!

సంప్రదాయబద్ధంగానూ చంపేయొచ్చని నిరూపిస్తోంది

బికినీలు, చిరిగిపోయిన మోడరన్ జీన్స్ పేంట్స్, సీత్రూ వేర్ వంటి దుస్తులతోనే కాదు.. సంప్రదాయ దుస్తులతోనూ చంపేయొచ్చని రష్మిక నిరూపిస్తోంది. ఛలో, గీతా గోవిందం చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న రష్మిక ప్రస్తుతం డియర్ కామ్రేడ్‌తోపాటు, నితిన్‌తో భీష్మ సినిమాలు చేస్తోంది. కాగా ఈ అమ్మడు సంప్రదాయబద్ధంగా లంగా ఓణీలతో ఫోటో షూట్ చేయించుకుని, వాటిని సోషల్ మీడియాలో షేర్ చేసి, అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. రోజూ నాన్ వెజ్ ఐటమ్స్ తిని తిని వెగటు పుట్టి ఉన్న వాళ్లకు అరటి ఆకులో వడ్డించే అచ్చమైన శాకహార భోజనం ఎంత రుచికరంగా ఉంటుందో.. బికినీలు, హాఫ్ నేకెడ్ డ్రెస్‌లతో ఫోటో షూట్స్ చేయించుకుంటూ హీట్ పెంచుతున్న ఫోటోలు చూసి చూసి రొటీన్ అయిపోయిన వాళ్లకు సంప్రదాయబద్ధంగా రష్మిక దిగిన ఫోటోలు చూసి తన్మయం చెందుతున్నారని తెలుస్తోంది. చూస్తుంటే కొన్నాళ్లపాటు ఈ ట్రెండ్ కొన్నాళ్లపాటు ఊపేయడం ఖాయమనిపిస్తోంది!!



ప్రతి ఒక్కరూ ప్రియా ప్రకాష్ ప్రేమలో పడిపోతారా?





ప్రియా ప్రకాష్ వారియర్ నటించిన మలయాళ చిత్రం ఒరు ఆధార్ లవ్. ఈ చిత్రాన్ని తెలుగులో లవర్స్ డే పేరుతో సుఖీభవ సినిమాస్ సంస్థ విడుదల చేస్తోంది. ఎ. గురురాజ్, సి.హెచ్.వినోద్‌రెడ్డి నిర్మాతలు. ఒమర్ లులు దర్శకుడు. షాన్ రెహమాన్ సంగీతం అందించిన ఈ సినిమా ఆడియో విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడియో సీడీలను స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ విడుదల చేశారు.

దర్శకుడు ఒమర్ లులు మాట్లాడుతూ.. మా సినిమాను ఆశీర్వదించడానికి వచ్చిన స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ గారికి థాంక్స్. మలయాళంలో ఎంత మంది స్టార్స్ ఉన్నా.. మా వీడియో ఎవరూ షేర్ చేయలేదు. అల్లు అర్జున్‌గారు మాత్రమే షేర్ చేశారు. చాలామంది కొత్తవాళ్లను ఈ సినిమాతో పరిచయం చేస్తున్నాం.. అన్నారు.

ప్రియా ప్రకాష్ మాట్లాడుతూ.. అల్లు అర్జున్‌గారంటే నాకు చాలా ఇష్టం. సినిమా రిలీజ్ కంటే ముందే మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రేక్షకులకు థాంక్స్..అన్నారు.


రోషన్ మాట్లాడుతూ.. మా సినిమాకు సపోర్ట్ చేయడానికి వచ్చిన అల్లు అర్జున్‌గారికి థాంక్స్. ఒమర్ గారికి, నిర్మాతలకు థాంక్స్. నేను చేసిన తొలి చిత్రమిది. నాకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను.. అన్నారు.

చిత్ర సమర్పకుడు వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా సినిమా డిస్ట్రిబ్యూషన్ చేశాను. బన్నివాసుగారి సహాయంతో అల్లు అర్జున్‌గారిని కలవగానే ఆయన నన్ను గుర్తు పట్టి.. అడగ్గానే మరో ఆలోచన లేకుండా ఈ ఫంక్షన్‌కి వస్తానని అన్నారు. భవిష్యత్‌లో కూడా నీకు నా సపోర్ట్ ఉంటుందని ఆయన అన్నారు. ఆయన సపోర్ట్‌ను జీవితంలో మరచిపోలేను.. అన్నారు.


నిర్మాత ఎ.గురురాజ్ మాట్లాడుతూ.. నేను బన్నిగారికి పెద్ద అభిమానిని. ఆయనకు థాంక్స్. అలాగే చాలామంది నన్ను సపోర్ట్ చేయడానికి వచ్చారు. తెలుగులో అవకాశం ఇచ్చిన ఔసాపచ్చన్‌గారికి థాంక్స్. సీతారామరాజుగారు, సురేష్‌గారి సపోర్ట్‌తో ఈ సినిమా అవకాశాన్ని దక్కించుకున్నాను. నా మిత్రుడు వినోద్ రెడ్డి సపోర్ట్ చేశారు.. అన్నారు.

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ.. సౌతిండియన్ సినిమాల్లో నేషనల్ వైడ్‌గా, ఇంటర్నేషనల్ వైడ్‌గా వైరల్ అయిన వీడియోస్‌లో ఒరు ఆడార్ లవ్ ఒకటి. నాకు సౌతిండియా అంటే పిచ్చి. నా ప్రొఫైల్‌లో సౌతిండియన్ యాక్టర్ అని రాసుకుంటాను. నేను దక్షిణాదికి చెందిన వాడినని చెప్పుకోవడానికి గర్వపడతాను. ఈ సినిమా ద్వారా మలయాళ ఇండస్ట్రీని వెల్‌కం చేస్తున్నాను. ఈ సినిమాకు సోషల్ మీడియా ద్వారా బజ్ క్రియేట్ చేసిన రోషన్, ప్రియావారియర్‌లకు అభినందనలు. ఈ క్రెడిట్ డైరెక్టర్ ఒమర్ లులుగారిది. నేను ఎంతకాలం నిలబడగలనో తెలియదు కానీ.. అవకాశం ఉన్న ప్రతిసారి నా కోసం నిలబడ్డ ప్రతి ఒక్కరి కోసం నిలబడతాను. గురురాజ్‌గారికి అభినందనలు. ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు.. అన్నారు!!

చరమాంకంలో ఖాన్‌ల శకం?









ధర్మేంద్ర, అమితాబ్‌బచ్చన్, జితేంద్రల తర్వాత మధ్యలో కొన్నాళ్లు అనిల్ కపూర్ సూపర్‌స్టార్‌డమ్‌కి గట్టి పోటీ ఇచ్చాడు. కానీ ఆ తర్వాత నుంచి, దాదాపుగా రెండు దశాబ్దాలుగా షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అమీర్‌ఖాన్ బాలీవుడ్‌లో తిరుగులేని రాజ్యమేలుతున్నారు. మధ్యలో అజయ్‌దేవగన్, అక్షయ్‌కుమార్, హృతిక్‌రోషన్ వంటివారు అడపాదడపా కాస్తంత తీవ్రంగానే వారి దాదాగిరిని ప్రతిఘటించినప్పటికీ.. నిన్న మొన్నటివరకు ఈ త్రయానికి ఎదురు లేకుండా పోయింది. కానీ ఇప్పుడు పరిస్థితిలో మార్పు వస్తోంది. 50లు దాటి 60లు చేరువవతున్న ఈ ముగ్గురు మొనగాళ్లను రణవీర్‌సింగ్, రణబీర్ కపూర్, టైగర్ ష్రాఫ్, ఆయుష్మాన్ ఖురానా వంటి నవతరం కథానాయకులు సవాల్ విసురుతున్నారు. ఇదే సందర్భంలో సల్మాన్, అమీర్, షారుక్ నటించిన సినిమాలు బాక్సాఫీసు ముందు బోల్తా పడుతున్నాయి. గత పది పదిహేనేళ్లుగా అపజయమెరుగకుండా దూసుకుపోతున్న అమీర్‌ఖాన్‌కి థగ్స్ ఆఫ్ హిందుస్థాన్‌తో ఎదురు దెబ్బ తగిలింది.అలాగే జీరో చిత్రంతో షారుక్ ఖాన్‌కి కూడా పరాజయం ఎదురయింది. సల్మాన్ పరిస్థితి కూడా ఈమధ్య మరీ అంత ఆశాజనకంగా లేదు. పూర్వ వైభవం ఆసరాతో ఏదో అలా అలా గట్టెక్కుతున్నాడు.

మరోవైపు సంజుతో రణబీర్‌కపూర్, పద్మావత్, సింబా వంటి సినిమాలతో రణవీర్‌సింగ్, అంధాధున్, బదాయి హో వంటి చిత్రాలతో ఆయుష్మాన్ ఖురానాలతోపాటు వరుసగా వంద కోట్లు వసూలు చేసిన రెండు చిత్రాలతో టైగర్ ష్రాఫ్ చెలరేగిపోతున్నారు. ఇప్పటికిప్పుడు ఖాన్ త్రయం ఆధిపత్యానికి వచ్చిన ప్రమాదమేమీ లేకపోవచ్చు. కానీ.. అరవైలకు చేరువవుతున్న ఈ హీరోలు మెల్లగా పక్కకు తప్పుకోవడం తప్పకపోవచ్చు అని బాలీవుడ్ ట్రేడ్ పండిట్స్ అంచనా వేస్తున్నారు!!









కాంగ్రెస్ తొలి కుటుంబం నుంచి ఎవరెవరు, ఎప్పుడు ఏ పదవితో రాజకీయాల్లోకి వచ్చారంటే...

న్యూఢిల్లీ : నెహ్రూ, గాంధీ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన 11వ వ్యక్తిగా ప్రియాంకా గాంధీ నిలిచారు. ఆమె కన్నా ముందు వారి ఫ్యామిలీ నుంచి 10 మంది రాజకీయాల్లోకి వచ్చారు. **వారి వివరాలు...**

1919లో మోతీలాల్ నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పుడు ఆయన వయసు 58 సంవత్సరాలు. ఆ తరువాత 1929లో జవహర్ లాల్ నెహ్రూ తన 40 ఏళ్ల వయసులో కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. ఆయన తరువాత ఫిరోజ్ గాంధీ 1952లో రాయ్ బరేలీ నుంచి ఎంపీగా పోటీ చేయడం ద్వారా తన 40 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చారు. ఆపై ఇందిరా గాంధీ తన 42 ఏళ్ల వయసులో 1959లో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నిక కాగా, సంజయ్ గాంధీ 1980లో అమేథి నుంచి తన 33 ఏళ్ల వయసులో ఎంపీగా పోటీ చేశారు. ఆ మరుసటి సంవత్సరమే 1981లో రాజీవ్ గాంధీ అమేథి నుంచే పోటీ చేసి తన 37 ఏళ్ల వయసులో రాజకీయ అరంగేట్రం చేశారు. ఆయన తరువాత 1984లో మేనకా గాంధీ అమేథి నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఆ సమయంలో ఆమె వయసు 28 సంవత్సరాలు మాత్రమే. ఆ తరువాత కాంగ్రెస్ కుటుంబం నుంచి మరో నేత రాజకీయ అరంగేట్రం చేయడానికి 14 సంవత్సరాలు పట్టింది. 1998లో సోనియా గాంధీ, తన 51 ఏళ్ల వయసులో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. 2004లో రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయడం ద్వారా తన 34 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి రాగా, ఆపై ఐదేళ్లకు తన 29 ఏళ్ల వయసులో వరుణ్ గాంధీ 2009లో ఫిలిబిత్ నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఆపై పది సంవత్సరాలకు... అంటే 2019లో ప్రియాంకా గాంధీ, తన 47 ఏళ్ల వయసులో కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా నియుక్తురాలై, కాంగ్రెస్ తొలి కుటుంబం నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన 11వ వ్యక్తిగా నిలిచారు.



విజయసారథిగా ప్రియాంక

ఇందిరను పోలిన రూపం... సమ్మోహన పరిచేనా!

- ఓటు బ్యాంకును ఆకర్షించేందుకు కాంగ్రెస్ వజ్రాయుధం
- ఎస్పీ, బీఎస్పీల ఏకపక్ష నిర్ణయంతో రగిలిన సోనియా
- సమయం చూసి కుమార్తెను ప్రయోగించిన కాంగ్రెస్ మాజీ అధినేత్రి
- రాహుల్‌కు కొండంత అండగా ప్రియాంక
- కాంగ్రెస్‌లో హర్షాతిరేకాలు... బీజేపీ విమర్శనాస్త్రాలు
- మోడీ-షా జోరుకు కళ్లెం

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ ముద్దుల పట్టి ప్రియాంక గాంధీ వద్రా క్రియాశీలక రాజకీయాల్లో అధికారికంగా అడుగు పెట్టడం పట్ల కాంగ్రెస్ శ్రేణులలో, నాయకులలో హర్షం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ అభిమానులు కూడా సానుకూలంగానే స్పందిస్తున్నారు. ఒకప్పుడు దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ అధికారాన్ని అనుభవించిన కాంగ్రెస్ దాదాపు మూడు దశాబ్దాలుగా విజయాలకు దూరమైంది. 1980లో ఇందిరా గాంధీ హయాంలోనూ, 1984లో రాహుల్ గాంధీ నేతృత్వంలోనూ కాంగ్రెస్‌కు లభించిన స్థాయిలో విజయాలు లభించనే లేదు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తమ వంతు కృషి చేసి, సంకీర్ణ రాజకీయాల హయాంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడేందుకు ప్రయత్నించారు. ప్రియాంక గాంధీ వద్ర కాంగ్రెస్ రాజకీయాల్లోకి రావడం పార్టీ పునరుజ్జీవనానికి ఏ మేరకు తోడ్పడుతుందో చూడాలి.

కార్యకర్తల చిరకాల డిమాండ్

నిజానికి ప్రియాంక గాంధీ కాంగ్రెస్ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని, కీలక పదవులు చేపట్టాలని, పార్టీ ప్రచారం పగ్గాలు చేపట్టాలని చాలా కాలంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు డిమాండ్ చేస్తూ వచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాల జోరుకు కళ్లెం వేయాలంటే, వారికీ దీటుగా సమాధానం చెప్పాలంటే ప్రజలను ఆకట్టుకునే సమ్మోహనా శక్తి గల ప్రియాంక రావల్సిన అవసరం ఉందని కాంగ్రె స్ కార్యకర్తలు ఎప్పటి నుంచో కోరుతున్నా రు. ప్రియాంక పూర్తి స్థాయిలో రాజకీయాలు చేపట్టేందుకు విముఖత చూపారు. తల్లి సోనియా గాంధీ కూడా ప్రియాంకను బలవంతం పెట్ట లేదు. దీంతో ప్రియాంక కుటుంబానికే పరిమితమయ్యారు. తన తండ్రి రాజీవ్ గాంధీ ఎంపీగా పోటీ చేసినప్పుడు, తర్వాత తల్లి సోనియా, రాహుల్ గాంధీ ప్రాతినిధ్యవహిస్తున్న రాయ్ బరేలీ, అమేథీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ప్రచారానికే ప్రియాంక పరిమి తమయ్యారు. సోనియా గాంధీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నప్పుడు వివిధ రాష్ట్రాల్లో పార్టీ అభ్యర్థులు, నాయకుల ఎంపిక విషయంలో తల్లికి చేదోడు వాదోడుగా ఉన్నా పూర్తి స్థాయిలో క్రియాశీలక రాజకీయాలు చేపట్టడం ఇదే ప్రథమం.

అడ్వాంటేజ్ ప్రియాంక

ప్రియాంక గాంధీ రాజకీయ రంగ ప్రవేశం వల్ల 2019లో కాంగ్రెస్ విజయా వకాశాలు హెచ్చుతా యని ప్రత్యర్థి పార్టీలు కూడా అంగీకరించే విషయం. ఇందిరా గాంధీ పోలికలు ఎక్కువగా ఉన్న ప్రియాంక రాజకీయ ప్రచారం చేపడితే, మహిళలు, బడుగు బలహీన వర్గాలను, యువకులను ఆకట్టుకోగలరనే భావన జనంలో ఉంది. కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ ధోరణులు, గాంధీ, నెహ్రూ కుటుంబంపై సాగిస్తున్న కక్షసాధింపు చర్యల (నేషనల్ హెరాల్డ్ కేసులు, రాబర్ట్ వద్రా కేసులు) నేపథ్యంలో 2019లో ఎన్డీయేను ముఖ్యంగా మోదీని దెబ్బతీయడంతో పాటు, కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపేందుకు ప్రియాంక సేవలు కాంగ్రెస్ పార్టీకి అవసరమని భావించడంతో సోనియాగాంధీ తన కుమార్తె రాజకీయ అరంగేట్రానికి అంగీకరించినట్లు కన్పిస్తున్నది.

సోనియా గాంధీ అంగీకారంతో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యంగా తూర్పు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంకను నియమించారు. ప్రియాంక వచ్చే ఎన్నికల్లో తూర్పు ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రధాన ప్రచారకురాలిగా దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది.

సోనియా నిర్ణయం వెనుక...

చాలా కాలంగా ప్రియాంక రాజకీయ ప్రవేశాన్ని కాదన్న సోనియాగాంధీ ఇప్పుడు ఎందుకు అంగీకరించడానికి చాలా కారణాలే ఉన్నాయి. దేశవ్యాప్తంగా బీజేపీని వ్యతిరేకిస్తున్న వివిధ రాజకీయ పార్టీలు ఆ పార్టీకి కాంగ్రెస్‌ను బలమైన ప్రత్యామ్నాయంగా అంగీకరించడం లేదు. 2019లో ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని అంగీకరించేందుకు కూడా సిద్ధంగా లేవు. ఇది సోనియాగాంధీ మనస్థాపానికి కారణమయింది. ఉత్తరప్రదేశ్‌లో అఖిలేశ్ ఆధ్వర్యంలోని సమాజ్ వాదీ పార్టీ, మాయావతి నాయకత్వంలోని బహుజన సమాజ్‌వాదీ కాంగ్రెస్ పార్టీని ఘోరం గా అవమానించాయి. కాంగ్రెస్‌కు కనీసం తెలు పకుండా ఎస్పీ, బీఎస్పీలు యూపీలో ఒప్పందా నికి వచ్చి, ఏకపక్షంగా కూటమిగా ఏర్పడి, కాంగ్రెస్‌కు ముష్టి వేసినట్లు రెండు సీట్లు (రాయ్ బరేలీ, అమేథీ) ఇచ్చి, తీవ్రంగా అవమానించాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీని, యూపీలో తమ పార్టీని అవమానించిన ఎస్పీ, బీఎస్పీలకు దిమ్మతిరిగేలా చూసే ఉద్దేశంతోనే ప్రియాంకను రాజకీయ గోదాలో దింపి, ఉత్తరప్రదేశ్ ముఖ్యంగా తూర్పు యూపీలో కాంగ్రెస్ గెలుపు బాధ్యతను సోనియా, రాహుల్ అప్పగించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రియాంక రాకతో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. పార్టీ విజయం పట్ల గట్టి నమ్మకం ఏర్పడినట్లు కన్పిస్తున్నది. ప్రియాంక రాక బీఎస్పీ, ఎస్పీలకు అశనిపాతం కాగలదు. ఆయా పార్టీలు యూపీలో చెరి 38 సీట్లకు పోటీ చేయడం వల్ల ఆ పార్టీల టికెట్లు దొరకని అసమ్మతివాదులు, వారి అనుయాయులు ఇక ముందు కాంగ్రెస్ కార్యాలయాల ముందు క్యూ కట్టినా ఆశ్చర్యపోనక్కరలేదు.



సోనియా గాంధీ అంగీకారంతో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యంగా తూర్పు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంకను నియమించారు. ప్రియాంక వచ్చే ఎన్నికల్లో తూర్పు ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రధాన ప్రచారకురాలిగా దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుంది.

ప్రియాంక అరంగేట్రం టైమింగ్

పార్లమెంటు ఎన్నికలకు ఇక 3,4 నెలల వ్యవధి ఉంది. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే బలమైన అస్త్రం అవసరం. ప్రస్తుతం అనారోగ్యం వల్ల సోనియా పూర్తి స్థాయిలో రాజకీయాలు చేపట్టే అవకాశం లేనందువల్ల కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి కుడిభుజంగా వ్యవహరించేందుకు ప్రియాంక గాంధీని తీసుకురావాలని సోనియాగాంధీ నిర్ణయించినట్లు కన్పిస్తున్నది. సోనియా మొదటి నుంచి రాహుల్ గాంధీనే కాంగ్రెస్ ప్రధాన నేతగా నిలపాలని భావించారు. రాహుల్‌తోపాటు ప్రియాంకను రంగప్రవేశం చేయిస్తే, ఇద్దరూ నాయకత్వానికి పోటీ పడుతున్నారనే భావన కాంగ్రెస్ శ్రేణులలో కలిగే అవకాశం ఉన్నందున ప్రియాంకను దూరం పెట్టారు. దశాబ్దం కాలంగా రాహుల్ గాంధీ ఎంపీగా, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఒక్కో మెట్టు ఎదుగుతూ వచ్చారు. రాజకీయవేత్తగా రాటుదేలారు. రాహుల్ ముఖ్యనేతగా ఉన్న సమయంలో కాంగ్రెస్ వరుస ఓటములు చవిచూసింది. ఐరెన్ లెగ్ అనే పేరు పడింది. కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో కాంగ్రెస్ విజయ పరంపర సాధించడంతో ఆ



అపకీర్తి తొలగింది. ఈ విజయం వెనుక రాహుల్ నిర్విరామం కృషి అందరి మన్ననలు అందుకుంది. రాహుల్ కూడా బలమైన రాజకీయవేత్తగా తనను తాను నిరూపించుకున్నాడు. ప్రధాని మోడీపై విమర్శనాస్త్రలు సంధించడంలో ముందంజలో నిలిచి ప్రపంచ ప్రజలందరి దృష్టి ఆకట్టుకున్నాడు. ఇప్పుడు ప్రియాంక రాజకీయప్రవేశం చేయడం వల్ల రాహుల్‌కు సహాయంగానే ఉంటుంది తప్ప పోటీ అన్న ప్రసక్తి రాదు. అందువల్లనే ప్రియాంక రాజకీయ రంగ ప్రవేశానికి ముహూర్తం కుదిరింది.

ఉత్తరప్రదేశ్ పైనే దృష్టి ఎందుకు...

ఉత్తరప్రదేశ్‌లో గెలిచిన పార్టీ కేంద్రంలో అధికార పీఠాన్ని దక్కించుకుంటుందన్న నానుడి ఉంది. 1980వ దశాబ్ది వరకూ తిరుగులేని పార్టీగా ఉన్న కాంగ్రెస్ ఇటీవల కాలంలో దాదాపు కనుమరుగయింది. యూపీలో మొత్తం 80 పార్లమెంటు సీట్లు ఉంటే, 2014లో భారతీయ జనతాపార్టీ 71 స్థానాలను, సమాజ్ వాదీ పార్టీ 5 స్థానాలను, అప్నాదళ్(ఎన్డీఏ) 2 స్థానాలను గెలుచుకున్నాయి. కాంగ్రెస్ 2 స్థానాలకే అదీ అమేథీ, రాయ్ బరేలీకే పరిమితమయింది.

2009 పార్లమెంటు ఎన్నికలలో కూడా 21 స్థానాలకే పరిమితమయింది. ఇక 2017 యూపీ అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఏడంటే ఏడు అసెంబ్లీ స్థానాల్లోనే గెలుపొందింది. 125 ఏళ్ల రాజకీయ పార్టీ పరిస్థితి నానాటికీ దిగజారింది. ఓట్ల శాతం కూడా సింగిల్ డిజిట్ కే పడిపోయింది. ఒకప్పటి కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ కరిగి పోయింది. ఒకప్పుడు ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన ముస్లింలు, ఓబీసీలు ఇతర పార్టీలకు తరలిపోయారు. యాదవులు, బీసీలు, దళితులు ఎస్పీ, బీఎస్పీల వైపు మొగ్గుచూపారు. ఈ నేపథ్యంలో యూపీలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసే లక్ష్యంతోనే ప్రియాంక గాంధీ వద్రాకు 2019లో ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచార బాధ్యతలను అప్పగిస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ మహత్తర లక్ష్య సాధనలో ప్రియాంక ఏమేరకు సక్సెస్ సాధిస్తారో కాలమే నిర్ణయించాలి.

తూర్పు ఉత్తర ప్రదేశ్‌లో 30 ఎంపీ స్థానాలు

ప్రియాంక ప్రచార బాధ్యత వహించే తూర్పు ఉత్తరప్రదేశ్‌లో దాదాపు 30 లోక్‌సభ నియోజకవర్గాలు ఉంటాయి. వాటిలో వారణాశి, గోరఖ్ పూర్‌తో పాటు, తన ముత్తాత గారు జవహర్ లాల్ నెహ్రూ ప్రాతినిధ్యం వహించిన అలహాబాద్ నియోజకవర్గం కూడా ఉన్నాయి. తూర్పు ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచార బాధ్యతలను ప్రియాంక చేపడితే, పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో ఎన్నికల ప్రచార బాధ్యతలను మరో యువనేత జ్యోతిరాజిత్య సింధియా నిర్వహిస్తారు. ప్రియాంక, జ్యోతిరాదిత్య సింధియా ప్రచారం చేపడితే రాష్ట్రంలో యువతను ఆకట్టుకునే అవకాశం ఉంది. వీరు బీజేపీకి కీలక ఓట్ బ్యాంక్‌గా ఉన్న రాజ్‌పుట్‌లు, బ్రాహ్మణులు, ఇతర అగ్రవర్ణాలను,సాంప్రదాయ ఓటర్లను ఆకట్టుకుని కాంగ్రెస్‌ను తిరిగి కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం సోనియాగాంధీ అనారోగ్యం కారణంగా



రాజకీయాలకు దూరంగా ఉండాలని భావిస్తున్నారు. రాహుల్‌ను కాంగ్రెస్ అధ్యక్షుడిని చేసింది కూడా అందుకే. 2019లో సోనియా గాంధీ పార్లమెంటుకు పోటీ చేయరాదని భావిస్తున్న కారణంగా ప్రియాంక ఈ సారి రాయ్ బరేలీ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసే వీలున్నది.

కాంగ్రెస్ హర్షం...బీజేపీ విమర్శ

47 ఏళ్ల ప్రియాంక గాంధీ వద్రా రాజకీయ రంగ ప్రవేశంపట్ల కాంగ్రెస్ శ్రేణులలో నాయకుల్లో హర్షాతి రేకాలు వ్యక్తమవుతుంటే, భారతీయ జనతా పార్టీ సహజంగానే వ్యతిరేక వ్యాఖ్యలు చేసింది. ఎస్పీ, బీఎస్పీ కాస్త కంగు తిన్నా.. స్వాగతించాయనే చెప్పాలి. యూపీఏ కూటమి లోని ఇతర పార్టీలు, కాంగ్రెస్ అనుకూల పార్టీలు కూడా హర్షం ప్రకటిస్తున్నాయి.

మరో ఇందిరమ్మ కాగలదా!

భారత రాజకీయాల్లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చెరగని ముద్రవేశారు. ఆమె సమ్మోహనా శక్తి అపూర్వం. ఇందిరాగాంధీ పేదల పాలిట పెన్నిధిగా పేరు పొందారు. గరీబీ హటావో వంటి ఎన్నో కీలక పథకాలు చేపట్టి పేద,బడుగు, బలహీన వర్గాల్లో ప్రేమాదరణ పొందారు. అప్పటికీ, ఇప్పటికీ ఆ పేద వర్గాల్లో ఇందిరమ్మ మీద ప్రేమ తగ్గలేదు. ఇందిరాగాంధీ పోలికలు ఎక్కువగా ఉన్న ప్రియాంక కూడా అదే విధంగా ఓటర్లను ఆకట్టుకోవచ్చు. ప్రియాంక కు చక్కటి రూపు, సమ్మోహనా శక్తి, వ్యక్తిత్వం, వాక్చాతుర్యం ఉన్నాయి. చీరకట్టు, నడక, హెయిర్ కట్ కూడా నాన్నమ్మలాగే ఉంటాయి. అందువల్ల కాంగ్రెస్ ప్రచారంలో కీలక పాత్ర వహించవచ్చు. ఏది ఏమైనా త్వరలో పార్లమెంటు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రియాంకను రాజకీయ గోదాలోకి తీసుకువస్తూ కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం ప్రత్యర్థి పార్టీలకు అశని పాతమే. ఈ కొత్త బెడదను ఎదుర్కొనేందుకు భారతీయ జనతా పార్టీతో పాటు, అన్ని ప్రత్యర్థి పార్టీలు తమతమ వ్యూహాలను మార్చుకోక తప్పదు. మాయావతి వంటి వారు కూడా తమ ఓటు బ్యాంక్ కాపాడు కొనేందుకు తంటాలు పడాల్సిందే. ప్రియాంక మరో ఇందిరమ్మ కాగలదా.. కాంగ్రెస్‌కు పునర్వైభవం తెచ్చేనా.. కాలమే నిర్ణయించాలి.





సూర్య
హైదరాబాద్
శుక్రవారం
25 జనవరి 2019
12
సూర్య స్పోర్ట్స్

'అశ్విన్‌ను కూడా పట్టించుకోండి'

న్యూఢిల్లీ : వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌కు సమయం దగ్గర పడుతున్న తరుణంలో భారత జట్టులో స్థానాలపై ఇప్పటికే చర్చ మొదలైంది. కొంత కాలంగా ఆటగాళ్లను పరీక్షిస్తూ వస్తున్న టీమిండియా యాజమాన్యం దాదాపు ఒక స్పష్టతకు వచ్చినట్లే కనబడుతోంది. అయితే, టీమిండియా ప్రధాన ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ పరిస్థితి డైలమాలో ఉంది. ప్రస్తుతం భారత స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, చహల్ విశేషంగా రాణిస్తుండడంతో అశ్విన్‌కు చోటు కష్టంగానే కనబడుతోంది. కాగా, అశ్విన్‌కు మద్దతుగా నిలిచాడు టీమిండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్. వరల్డ్ కప్ టోర్నీలో భాగంగా ఇంగ్లండ్‌కు వెళ్లే భారత జట్టులో అశ్విన్‌కు కచ్చితంగా స్థానం కల్పించాలని గంభీర్ అభిప్రాయపడ్డాడు. అశ్విన్ బౌలింగ్‌కు ఇంగ్లండ్ పిచ్‌లు బాగా నప్పుతాయని అభిప్రాయపడిన గంభీర్ ప్రపంచ కప్‌లో అతనికి అవకాశం ఇవ్వాలని సూచించాడు. 'ప్రపంచ కప్ సమయంలో ఫ్లాట్ పిచ్‌లు ఎదురైతే? చేతి వేళ్లతో బంతిని తిప్పే అశ్విన్ బాగా ఉపయోగపడతాడు.

నిన్న కోహ్లీ సేన... నేడు మిథాలీ సేన

- కివీస్ జట్టుపై మహిళల జట్టు విజయం
- శతకంతో ఆకట్టుకున్న స్మృతి మంధాన
- 33 ఓవర్లలోనే ఇన్నింగ్స్‌ను ముగించిన టీమిండియా
- మ్యాచ్ ఆరంభం నుంచే కివీస్ జట్టుకు చుక్కలు చూపించిన టీమిండియా

నేపియర్ : అదే వేదిక... అదే దేశం... అదే పరిమిత ఓవర్ల మ్యాచ్... అదే గెలుపు... కానీ జట్లు వేరు. బుధవారం టీమిండియా పురుషుల జట్టు... గురువారం టీమిండియా మహిళల జట్టు కివీస్‌ను ఓడించి వన్డే సీరీస్‌లను లాంఛనంగా ప్రారంభించాయి. గురువారం నేపియర్ వేదికగా టీమిండియా, కివీస్ మహిళా జట్ల మధ్య జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లోలో మిథాలీ సేన బోణీ కొట్టింది. కివీస్ జట్టు నిర్దేశించిన 192 పరుగులు లక్ష్యాన్ని టీమిండియా అలవోకగా సాధించేసింది. స్మృతి మంధాన శతకంతో ఆకట్టుకోవడంతో భారత మహిళల జట్టుకు విజయం సులువైంది. దీంతో 33 ఓవర్లలోనే టీమిండియా ఇన్నింగ్స్‌ను ముగించింది. మ్యాచ్ ఆరంభం నుంచి టీమిండియా కివీస్ జట్టుకు చుక్కలు చూపించింది. 32 ఓవర్ల వరకూ వికెట్ కోల్పోకుండా లక్ష్య ఛేదనలో నిమగ్నమైంది. రోడ్రిగ్వెస్ నిలకడకు మంధాన దూకుడు తోడవ్వడంతో టీమిండియాకు విజయం నల్లేరుపై నడకలా సాగింది. ఈ క్రమంలో మంధాన శతకం పూర్తి చేసుకుంది. రోడ్రిగ్వెస్- మంధాన జోడీ 180 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మ్యాచ్‌ను ఓపెనర్లే ముగిస్తారని అందరూ భావించారు. అయితే, టీమిండియా విజయానికి మరి ఐదు పరుగులు కావల్సి ఉండగా మంధానను అమీలియా కెర్ పెవిలియన్‌కు చేర్చింది. తరువాత రోడ్రిగ్వెస్ మూడు పరుగులు చేసి కివీస్ లక్ష్యాన్ని సమం చేయగా చివరి బంతిని వైడ్‌గా ప్రకటించడంతో టీమిండియా ఖాతాలో ఒక పరుగు చేరింది. దీంతో వికెట్ నష్టానికి టీమిండియా 33 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించింది. తొమ్మిది వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టును మట్టి కరిపించింది. శతకంతో ఆకట్టుకున్న మంధానకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. దీంతో టీమిండియా మహిళల జట్టు 1-0 ఆధిక్యంలో నిలిచింది.



అతని వరల్డ్ కప్ బెర్త్ ఖాయం

న్యూఢిల్లీ : న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన పేసర్ మహ్మద్ షమీపై ప్రముఖ వ్యాఖ్యాత హర్షా భోగ్లే ప్రశంసలు కురిపించారు. భారత మోస్ సక్సెస్‌ఫుల్ బౌలర్లలో షమీ ఒకడని భోగ్లే కొనియాడారు. దీనిలో భాగంగా కివీస్‌తో మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన షమీ వరల్డ్ కప్ బెర్తును ఖాయం చేసుకున్నాడన్నారు. 'దాదాపు ఏడాదిన్నర కాలంగా భారత్ పలువురు పేసర్లను పరీక్షిస్తూ వస్తున్నది. ప్రధానంగా వరల్డ్ కప్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రయోగాలు చేసింది. భువనేశ్వర్, బూమ్రాలకు జతగా సరైన పేసర్ కోసం అన్వేషిస్తున్నది. ఈ తరుణంలో షమీ ఫామ్‌లోకి రావడం శుభ పరిణామం. వరల్డ్ కప్‌కు ఇంగ్లండ్‌కు వెళ్లే భారత జట్టులో షమీకి చోటు ఖాయం. కాకపోతే అతనిపై ఎక్కువ వర్క్ లోడ్ పడకుండా జాగ్రత్త పడడం మంచిది. ఈ విషయంలో మాత్రం టీమిండియా యాజమాన్యం తగిన వ్యూహంతో ముందుకు వెళ్లాలి' అని హర్షా భోగ్లే సూచించారు. న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో షమీ మూడు వికెట్లు సాధించి ఆ జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బ తీశాడు. మార్టిన్ గప్టిల్, కొలిన్ మున్రోలను బౌల్డ్ చేసిన షమీ.. మిచెల్ సాంత్నర్‌ను ఎల్బీగా పెవిలియన్‌కు పంపాడు. దాంతో న్యూజిలాండ్ భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 157 పరుగులకే కివీస్ ఆలౌట్ కాగా, ఆపై భారత్ 34.5 ఓవర్లలో(డక్‌వర్త్ లూయిస్ ప్రకారం) విజయం సాధించింది.

కొత్త చాంపియన్ ఎవరు?



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియా గ్రాండ్ స్లామ్ ఓపెన్ మహిళల సింగిల్స్ పోరులో తుది బెర్తులు ఖరారయ్యాయి. ఎనిమిదో సీడ్ పెట్రా క్విటోవా, నాలుగో సీడ్ నయోమి ఒసాకా టైటిల్ సమరంలో తలపడేందుకు సిద్ధమయ్యారు. గురు వారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో తొలుత క్విటోవా ఫైనల్ చేరగా, ఆపై మరో సెమీ ఫైనల్‌లో ఒసాకా విజయం సాధించి అమీ తుమీ పోరులో తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నది. క్విటోవా 7-6 (7/2), 6-0 తేడాతో అన్‌సీడెడ్ క్రీడాకారిణి డానియెల్లీ కొలిన్స్(అమెరికా)పై విజయం సాధించి తుది పోరుకు అర్హత సాధించారు. ఇరువురి మధ్య తొలి సెట్ హోరా హోరీగా సాగగా, రెండో సెట్ ఏకపక్షంగా సాగింది. టై బ్రేక్‌కు దారి తీసిన తొలి సెట్‌ను క్విటోవా గెలుపొందగా, రెండో సెట్‌లో కూడా అదే జోరు కొనసాగించి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నది. ఫలితంగా ఆస్ట్రేలియా ఓపెన్‌లో తొలిసారి ఫైనల్‌కు చేరారు. దాంతో 28 తరువాత ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఫైనల్‌కు చేరిన తొలి చెక్ రిపబ్లికన్ క్రీడాకారిణిగా క్విటోవా గుర్తింపు పొందింది. మరొక సెమీ ఫైనల్ మ్యాచ్‌లో జపాన్ క్రీడాకారిణి ఒసాకా 6-2, 4-6, 6-4 తేడాతో కరోలినా ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్)పై విజయ సాధించారు. ఫలితంగా శనివారం జరిగే అంతిమ సమరంలో ఒసాకా, క్విటోవా తలపడనున్నారు. గత ఏడాది జరిగిన యూఎస్ ఓపెన్‌లో ఒసాకా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. తుది పోరులో సెరెనా విలియమ్సన్‌ను ఓడించి యూఎస్ గ్రాండ్ స్లామ్‌ను గెలుచుకున్నది. ఇదే ఆమెకు తొలి సింగిల్స్ గ్రాండ్ స్లామ్ టైటిల్. కాగా, క్విటోవా రెండు సార్లు వింబుల్డన్ టైటిల్ గెలిచింది. 2011, 2014ల్లో క్విటోవా వింబుల్డన్ సింగిల్స్ విజేతగా నిలిచింది. దాంతో ఆస్ట్రేలియా ఓపెన్‌ను వీరిలో ఎవరు గెలిచినా తొలిసారి ఈ టైటిల్‌ను సాధించినట్లవుతుంది. ఆస్ట్రేలియా ఓపెన్‌లో కొత్త చాంపియన్ ఎవరు అనే దానిపై ఆసక్తి నెలకొంది.

పాండ్యా, రాహుల్‌కు ఊరట

సస్పెన్షన్ ఎత్తివేసిన పాలకుల కమిటీ



ముంబయి : టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, కేఎల్ రాహుల్‌కు ఊరట లభించింది. బాలీవుడ్ దర్శక నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న కార్యక్రమంలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ వీరిపై వేటు పడిన విషయం తెలిసిందే. దీనిపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తుండడంతో పాలకుల కమిటీ (సీఓఏ) ఈ ఇద్దరిపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేసినట్లు బీసీసీఐ వెల్లడించింది. ఈ వివాదంపై జరుగుతున్న విచారణను పెండింగ్‌లో పెట్టింది. ఆసీస్ పర్యటనలో ఉండగానే వీరిద్దరిపై వేటు వేస్తున్నట్లు పాలకుల కమిటీ ప్రకటించింది. దీంతో ఇద్దరూ పర్యటనలో మధ్యలోనే స్వదేశానికి తిరిగి వచ్చేయాల్సి వచ్చింది. అయితే, వీరిద్దరిపై సస్పెన్షన్ విధించడం సరి కాదని గతవారం బీసీసీఐ అధ్యక్షుడు సీకే ఖన్నా పాలకుల కమిటీకి లేఖ రాశారు. యువ క్రికెటర్లు చేసిన పొరపాటుకు ఇప్పటికే శిక్ష అనుభవిస్తున్నారని, ఇక వారికి ప్రత్యేకంగా శిక్షేమీ అవసరం లేదని ఆయన సీఓఏకు వివరించారు. ఈ దశలో వారిపై వేటు వేయడం వల్ల టీమిండియా ఖ్యాతికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఖన్నా అభిప్రాయపడ్డారు. ఈ వివాదం ఏర్పడిన తరువాత పాండ్య సామాజిక మాధ్యమాల వేదికగా క్షమాపణలు చెప్పాడు. రాహుల్ మాత్రం దీనిపై స్పందించకపోవడం గమనార్హం. సస్పెన్షన్ ఎత్తివేసిన నేపథ్యంలో పాండ్య న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. టీమిండియా, కివీస్ జట్ల మధ్య శనివారం రెండో వన్డే పోటీ ప్రారంభం కానున్నది.

క్వార్టర్స్‌కు సింధు, శ్రీకాంత్



జకార్తా : భారత స్టార్ షట్లర్స్ పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్ ఇండోనేసియా మాస్టర్స్ టోర్నీలో క్వార్టర్స్‌కు చేరారు. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో భాగంగా మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ సింధు 23-21, 21-7 తేడాతో గ్రెగోరియా మరిస్కా (ఇండోనేసియా)పై గెలిచి క్వార్టర్స్‌లోకి ప్రవేశించగా, పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ పోరులో ఎనిమిదో సీడ్ శ్రీకాంత్ 21-14, 21-9 తేడాతో కెంటో నిషిమోటో (జపాన్)పై విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌లో సింధు తొలి గేమ్‌ను పోరాడి గెలవగా, రెండో గేమ్‌లో అవలీలగా సొంతం చేసుకున్నది. కేవలం 37 నిమిషాల పాటు జరిగిన పోరులో సింధు తన అనుభవాన్ని ఉపయోగించి క్వార్టర్‌లోకి ప్రవేశించింది. క్వార్టర్స్‌లో కరోలినా మారిన్ (స్పెయిన్)తో సింధు తలపడే అవకాశం ఉంది. ఇక పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్ ఏకపక్ష విజయం సాధించాడు. తొలి గేమ్‌ను 21-14తో గెలిచిన శ్రీకాంత్ రెండో గేమ్‌లో పెద్దగా కష్టపడకుండానే సొంతం చేసుకున్నాడు.

ఇటలీకి వెళ్లిపోండి

- అమేథిలో రాహుల్‌కు రైతుల సెగ
- అమేథీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాహుల్
- తమ భూమిని రాహుల్ కబ్జా చేశారని రైతుల నిరసన
- రాహుల్‌కు ఇక్కడ ఉండే అర్హత లేదని మండిపాటు
- లోక్‌సభ ఎన్నికల్లో సంపూర్ణ బలంతో పోటీ



అమేథి: ఉత్తర ప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గం అమేథిలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి రైతుల నిరసన సెగ తగిలింది. అమేథి జిల్లాలోని గౌరీగంజ్‌లో బుధవారం రైతులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు తాము ఇచ్చిన భూమిని తిరిగి ఇవ్వాలని, లేని పక్షంలో తమకు ఉపాధినైనా కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. బుధవారం అమేథీలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నిరసన సెగ తగిలింది. నిరసనకారుడు సంజయ్ సింగ్ ఈ సందర్భంగా ఏఎన్ఐతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ తీరుతో తాము చాలా కలత చెందుతున్నామని చెప్పారు. అతను ఇటలీ వెళ్లిపోవడం మంచిదని చెప్పారు. ఇక్కడ ఉండే అర్హత రాహుల్‌కు లేదని అన్నారు. తమ భూములను రాహుల్ కబ్జా చేశారని ఆరోపించారు. వివాదం వివరాల్లోకి వెళితే, సామ్రాట్ సైకిల్ ఫ్యాక్టరీ సమీపంలో రైతులు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఫ్యాక్టరీకి అప్పటి ప్రధాని (అమేథి ఎంపీ) రాజీవ్ గాంధీ ప్రారంభోత్సవం చేశారు. కౌసర్ ఏరియాలో ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాలో 1980లో ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం జైన్ సోదరులు 65.57 ఎకరాల భూమిని తీసుకున్నారు. ఆ తరువాత ఫ్యాక్టరీ కార్యకలాపాలు ఆగిపోవడంతో 2014లో ఆ భూమిని వేలం వేశారు. రికార్డుల ప్రకారం 1986లో ఫ్యాక్టరీ మూతపడే సమయానికి యూపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (యూపీఎస్ఐడీసీ) ఈ భూమిని సదరు కంపెనీకి లీజుకు ఇచ్చినట్టు ఉంది. అప్పులను రికవర్ చేసుకునే క్రమంలో 2014లో రూ. 20.10 కోట్లకు డెట్ రికవరీ ట్రైబ్యునల్ ఆ భూమిని వేలం వేసింది. రూ. 1.50 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించి ఈ భూమిని రాజీవ్ గాంధీ చారిటబుల్ ట్రస్ట్ సొంతం చేసుకుంది. ఆ తరువాత ఈ వ్యవహారం కోర్టుకు చేరింది. ఈ నేపథ్యంలో భూమిని సామ్రాట్ సైకిల్ ఫ్యాక్టరీకే ఇవ్వాలని గౌరీగంజ్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెలువరించింది. దీంతో, వేలం పాట చెల్లదని యూపీఎస్ఐడీసీ ప్రకటించింది. ప్రస్తుత రికార్డుల ప్రకారం ఆ భూమి యూపీఎస్ఐడీసీ పేరు మీదే ఉన్నప్పటికీ రాజీవ్ గాంధీ చారిటబుల్ ట్రస్ట్ తన అధీనంలో ఉంచుకుంది. రైతుల భూమిని ఫౌండేషన్ పేరుతో రాహుల్ గాంధీ కబ్జా చేశారని ఇంతకు ముందు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కూడా విమర్శించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సంపూర్ణ బలంతో పోటీ చేస్తుందని పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గురువారం చెప్పారు. ఉత్తర ప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో కూడా గెలిచే సత్తా ఉందని చెప్పారు. రాహుల్ గాంధీ తాను లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న అమేథీలో రెండు రోజుల పాటు పర్యటించారు. గురువారం ఈ పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'మనం లోక్‌సభ ఎన్నికల్లో సంపూర్ణ బలంతో పోటీ చేస్తాం. అంతే కాదు. వచ్చే ఉత్తర ప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో మనం గెలుస్తాం' అని చెప్పారు. రైతుల రుణాలను రద్దు చేస్తామని తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ మరోసారి తీవ్రంగా విరుచుకుపడ్డారు. మోదీ ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల రుణాలు మాత్రమే రద్దయినట్టు చెప్పారు. కాపలాదారు దొంగ అని ప్రతి వీధిలోనూ వినిపిస్తోందని చెప్పారు. మోదీ చెప్పిన మంచి రోజులు ఎక్కడ ఉన్నాయని రాహుల్ ప్రశ్నించారు.

ప్రజలకు అసౌకర్యం కలుగుతుందనే ప్రధాని మోడీ రాలేదు



బెంగళూరు : అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిన నడిచే దేవుడు, శతాయుషి డాక్టర్ .శివకుమార స్వామిజీకి ప్రధాని నరేంద్ర మోడీ నివాళులు అర్పించేందుకు రాకపోవడాన్ని ఉప ముఖ్యమంత్రి పరమేశ్వర తప్పు పట్టారు. బుధవారం నగరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, చిన్న చిన్న సభలు సమావేశాలకు సైతం రెక్కలు కట్టుకుని వాలే ప్రధాని సిద్దగంగ మఠానికి రాకపోవడంపై భక్తులు ఆవేదనకు లోనయ్యారన్నారు. కాగా, ఉప ముఖ్యమంత్రి వాదనను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎస్. యడ్యూరప్ప తోసిపుచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నిజానికి మంగళవారం తుమకూరు సిద్దగంగకు రావాలని ఆకాంక్షించారని, అయితే, ఆయన రాకతో లక్షలాది మంది భక్తులకు అసౌకర్యం కలుగుతుందన్న ఉద్దేశంతో తామే వారించామని తెలిపారు. ప్రధాని రాకుండానే మంగళవారం సాయంత్రం 5 గంటలకు భక్తులకు స్వామిజీ దర్శన భాగ్యం కల్పించాల్సి వచ్చిందన్నారు. ఒకవేళ ప్రధాని వచ్చి ఉంటే క్రియా సమాధి ప్రక్రియకు ఆటంకం ఏర్పడి ఉండేదన్నారు. డాక్టర్ శివకుమార స్వామిజీకి భారతరత్న ప్రకటించడం ద్వారా ప్రధాని స్వామిజీపై ఉన్న భక్తిని చాటుకోవడం ఖాయమన్నారు.

నవాజ్ షరీఫ్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం



లాహోర్ : అవినీతి కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్న పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ ఆరోగ్య పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన వ్యక్తిగత వైద్యుడు వెల్లడించారు. గుండె సంబంధిత సమస్యలతో ఆయన బాధ పడుతున్నారని, తక్షణమే ఆయనను ఆసుపత్రికి తరలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం లాహోర్ పరిధిలోని కోట్ లఖ్‌పత్ జైలులో నవాజ్ తన శిక్ష అనుభవిస్తున్న సంగతి తెలిపిందే. మంగళవారం రాత్రి ఆయన తన ఛాతీలో అసౌకర్యంగా ఉందని చెప్పడంతో, ఆ వెంటనే పంజాబ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీకి తరలించి పరీక్షలు నిర్వహించారు. ఆపై ఆరోగ్యం బాగానే ఉందంటూ తిరిగి జైలుకు తీసుకువెళ్లారు. మందులు వాడుతూ, క్రమానుసారం పరీక్షలు చేయించుకుంటే సరిపోతుందని వైద్యులు సూచించారు. అయితే, ఆయనను జైలులో ఉంచితే చికిత్స సాధ్యం కాదని, ఆసుపత్రిలోనే ఉంచి చికిత్స చేయించాల్సి ఉందని నవాజ్ వ్యక్తిగత వైద్యుడు, హృద్రోగ నిపుణుడు అద్నాన్ ఖాన్ వ్యాఖ్యానించారు. నవాజ్ ఆరోగ్యాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. కాగా, తన తండ్రి గురించిన వార్తలు తమకు మీడియా ద్వారా మాత్రమే తెలుస్తున్నాయని, ఆయన ఆరోగ్యంపై ఆందోళనగా ఉందని నవాజ్ కుమార్తె మరియం చెప్పారు.

లోయలో పడ్డ బస్సు : ఇద్దరు మృతి

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లో గురువారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు లోయలో పడిపోయింది. కు నల్లా ప్రాంతంలోని రామ్‌నగర్- ఉధంపూర్ రోడ్డు మార్గంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా 28 మందికి గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న రెస్క్యూ సిబ్బంది మృతదేహాలను వెలికితీసి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

అఖిలేశ్ యాదవ్‌కు ఇబ్బందికర పరిస్థితి

లక్నో : గోమతి నది అభివృద్ధి పథకంలో అక్రమాలు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌ను వెంటాడుతున్నాయి. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కాలంలో చేపట్టిన ఈ పథకంలో అక్రమాలు జరిగినట్లు నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గురువారం నాలుగు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించింది. ఈడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నో, నోయిడా, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. స్థానిక పోలీసుల సహకారంతో ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. సాక్ష్యాధారాలు, దస్తావేజులను పరిశీలిస్తున్నారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం గోమతి నది సుందరీకరణ పనుల పథకంపై దర్యాప్తుకు ఆదేశించడంతో సీబీఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతోంది. ఈ నేపథ్యంలో ఈడీ గత మార్చిలో మనీ లాండరింగ్ కేసు నమోదు చేసింది. అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అలోక్ కుమార్ సింగ్ నేతృత్వంలోని విచారణ కమిటీ కూడా గోమతి నది అభివృద్ధి ప్రాజెక్టులో అక్రమాలు జరిగినట్లు ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. ఈ కమిటీ తన నివేదికను 2017 మే 16న ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా పోలీసులు అదే సంవత్సరం జూన్ 19న కేసు నమోదు చేశారు.



రుణాల రద్దు పేరుతో కాంగ్రెస్ మోసం

న్యూఢిల్లీ : రైతుల రుణాల రద్దు పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తోందని కేంద్ర మంత్రి, భారతీయ జనతా పార్టీ నేత మనోజ్ సిన్హా ఆరోపించారు. బీజేపీ ప్రధాన కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల ప్రచారంలో రైతుల రుణాలను రద్దు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఆ పార్టీ కేవలం రైతులను మోసమే చేసిందని అన్నారు. వోట్ల కోసమే ఆ పార్టీ ఈ నినాదాన్ని వినిపిస్తోందని చెప్పారు. తప్పుడు వాగ్దానాలు చేయడం కాంగ్రెస్ సహజ లక్షణమని మనోజ్ సిన్హా ఆరోపించారు. వోట్లు వేయించుకున్న తరువాత ఆ వాగ్దానాలు అన్నిటినీ ఆ పార్టీ మరచిపోతుందన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తాజాగా మాట్లాడుతూ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లో తమ పార్టీ ప్రభుత్వాలు రైతుల రుణాలను రద్దు చేశాయని చెప్పారని, తమ వాగ్దానాలను తాము నిలబెట్టుకున్నామని చెప్పారని, ఆయన దేశ ప్రజలు బుద్ధిహీనులని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతుల రుణాల రద్దు జాబితాలో కాంగ్రెస్ పార్టీ నేతలు, వారి కుటుంబ సభ్యులను చేర్చారని ఆరోపించారు. వ్యవసాయ రుణాల రద్దు అనేది కేవలం కంటి తుడుపు చర్య అని తెలిపారు. ఇది ఒక పరిహాసంగా మారిందన్నారు. రుణాలు తీసుకొనని వారి పేర్లను కూడా రద్దయిన రుణాల జాబితాలో చేర్చుతున్నారని ఆరోపించారు. ఎన్నికలు లేని సమయం అయి ఉంటే, కాంగ్రెస్ చాలా తేలికగా తాము అటువంటి వాగ్దానమేదీ చేయలేదని చెప్పి ఉండేదని అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·